
శ్రీనివాస శరణంబమాల





రచయిత్రి

శ్రీనివాస కదంబమాల

రచయిత్రి

ఆర్. సరోజిని రఘుపతి





ప్రథమముద్రణ 2002

కాపీలు 1000

రూపాయలు 77/-

సరోజిని రఘుపతి.
140, జలవాయు విహార్,
కమ్మన హళి
బెంగుళూరు 560084
ఫోన్ 5440967

**ఈ పుస్తకం తిరుమల తిరుపతి దేవస్థానము
వారి ఆర్థిక సహాయంతో ముద్రితము**

ముద్రణ
సాయి శ్రీ ఆఫ్‌సెట్
138, ప్రకాశం రోడ్,
తిరుపతి - 517 502
ఫోన్ 25841

విన్నపము

భక్తులకై వినయపూర్వక పరోక్షవి విన్నపము

నా జన్మ స్థలము దిగువ తిరుపతి వివాహానంతరము వారి ఉద్యోగరీత్యా రాజస్థాన్‌లో ౨౦ సంవత్సరాలు గడిపి ప్రస్తుతము బెంగుళూరులో నివసించుచున్నాము నా ఆరాధ్య దైవము ఆ తిరుమలవాసుడు నాకీ **''శ్రీనివాస కదంబగానమాల''** శ్రీమద్ వేంకటేశ్వరుని ప్రేరితము, శ్రీనివాస నామ ముద్రలో ౩౫౦ భక్తి కీర్తనలు వ్రాశాను

అంతరంగము నుండి వెలువడిన ఈ భావవీచికల, భక్తి సంపుటలు భక్తులు, సంగీత ప్రియులు, తప్పులెన్నక పాటల అంతర్భావమును, అనురాగముతో ఆదరింతురని వేడుతున్నాను మీకు నచ్చిన, రాగములతో ఈ భక్తి సుధాలహరిని రసరాగలహరిగా పాడి భక్తులు శ్రీ శ్రీనివాసుని కృపనుబడయుదురని అంకితభావముతో తిరుమలేశునికి సమర్పించు చున్నాను

ఈ నా ప్రయత్నాన్ని హృదయ పూర్వకంగా అభినందించిన ప్రొ॥ వెన్నెలకంటి ప్రకాశం గారికి, 'పీఠిక' ద్వారా తమ అభిప్రాయములను వ్యక్తం చేసిన పత్తిపాటి రామయ్య గారికి, కీర్తనలను అక్షరం అక్షరం చదివి భాషా పరంగా సవరించి, సరిదిద్దిన డా॥ ఎలవర్తి చంద్రమౌళి గారికి నా కృతజ్ఞతా పూర్వక నమస్సులు

''శ్రీనివాస కదంబగానమాల'' ప్రచురణకు ఆర్థికసహాయం అందించిన తిరుమల తిరుపతి దేవస్థానం వారికి భక్తి పూర్వక నమస్సులు

పుస్తకం ఈ రూపం దరించి మీ చేతిలో ఉండటానికి కారకులు ఆర్ వెంకటేశరెడ్డి, సాయిశ్రీ ఆఫ్‌సెట్ ప్రింటర్స్ సిబ్బందికి నా కృతజ్ఞతలు

పుస్తక ముద్రణను పర్యవేక్షించి పుస్తకరూపంలో రావడానికి మనస్పూర్తిగా సహకరించిన చి దిలీప్ కుమార్‌కి కృతజ్ఞతా పూర్వక ఆశీసులు

ఈ నాసాహిత్యరచనకు ప్రోత్సాహమిచ్చి కొన్ని పాటలకు స్వరకల్పన జేసిన సంగీత ప్రియురాలు శ్రీమతి వెన్నలకంటి మాణిక్యం ప్రసాదు గారికి, స్నేహితులకు, నాహృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియ జేయుచున్నాను

విధేయతతో

ఇట్లు

సరోజిని రఘుపతి.

140, జలవాయు విహార్,

కమ్మన హళి

బెంగుళూరు 560084

ఫోన్ 5440967

ఈ

శ్రీనివాస కదంబమాల

తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వరుని

పాద పద్మములకు

అంకితం

సరోజిని రఘుపతి

అభినందన

'యోగం' లక్ష్య సాధనకు దారి తీస్తుంది 'మార్గం' ఆదారిని సుగమం చేస్తుంది జ్ఞానయోగం, భక్తియోగం మోక్షసాధనకు దారి చూపుతాయన్నది మనకందరికి తెలిసిందే

జ్ఞానయోగంతో మోక్షసాధనకావాలంటే మనం పట్టాల్సిన మార్గం, ముఖ్యంగా సాత్విక కర్మమార్గం

భక్తియోగంతో మోక్షసాధన కావాలంటే అవలంబించాల్సిన మార్గం. ధ్యానమార్గం అంతేగాక స్మరణ మార్గం, కీర్తనమార్గం గూడ భక్తి యోగానికి దోహదకారులే

ధ్యానమార్గం కలియుగంలో అందరూ అవలంబించ కలిగేది కాదు స్మరణ మార్గం అత్యంతసులభం దేవుడి పేరు స్మరిస్తూ ఎవరిపనులు వాళ్ళు చేసుకుంటూ ఉండవచ్చు అనవసరపు ఆలోచనలను దూరంగా ఉంచవచ్చుగూడ

కీర్తనమార్గం సులభం అంతేగాకుండ వ్యక్తి తనకోసం, తోడి వ్యక్తుల కోసం ఈ మార్గాన్ని వాడవచ్చు పదిమంది కీర్తనలను కలిసి పాడుకోవచ్చు సోదరభావాన్ని పెంచకోవచ్చు భగవత్సేవ కలిసి చేసుకోవడంతో భక్తి భావం దృఢ పడుతుంది అందుకే భజన చేసుకునే వాళ్ళలో సోదర భావం, ఉత్సాహం, భక్తి అధికంగా కనిపిస్తాయి

శ్రీమతి సరోజిని గారి '**శ్రీనివాస కదంబమాల**' కీర్తన రత్నావళి ఈ కీర్తనల్లో తొణికిసలాడే భక్తి, భావసంపద మనకు భక్తియోగంలో నడవడానికి ఎంతగానో తోడ్పడతాయి శ్రీనివాసుని ఆశీస్సులు ఈభక్తురాలికి, పాటలు వినిపాడుకునే మనకు సర్వదా లభిస్తాయి అనేది నిజం

హైదరాబాదు
15-4-2000

వెన్నెలకంటి.ప్రకాశం

పీఠిక

జన్మములందు కారణజన్మములు వేరు కారణజన్ములు సహజముగా నిస్వార్థజీవులు మొగలిపూవు తన సుగంధయుక్త పరిమళమును పరిసరములందు వ్యాపింపజేసి సమస్త జీవులకు ఆహ్లాదము కలిగించునటుల వీరును ప్రతిఫలాపేక్ష ఇసుమంతయులేని వారైన సంఘశ్రేయాభిలాషులు

పూర్వోత్పన్నము మరియు సంస్కరణశీలమైన సూక్ష్మశరీరము నానావిధ జన్మలకు కారణభూతమైనది సాత్త్వికగుణ సంపన్న శరీరధారులు పూర్వజన్మలందు అనన్యభక్తులై, లలితకళలందు సామర్థ్యులైయున్న, వారు సాధించిన ప్రగతి అంతయు సూక్ష్మ శరీరమున ఎల్లపుడూ విద్యమానమై యుండును అలాంటి ఉత్తమ సంస్కారములు గలవారు జన్మతః పూవు పుట్టగనే పరిమళము వెదజల్లు నటుల తమ ప్రజ్ఞా పాటవమును తమ నిజజీవితమందు అతి సహజముగా ప్రకటించుచుందురు

అలాంటి అదృష్ట జీవితమే శ్రీమతి సరోజిని గారు వీరు సంఘ శ్రేయస్సే పరమావధిగా భావించి తమ సృజనాత్మక శక్తి - అంతః ప్రజ్ఞ మరియు బాహ్య ప్రజ్ఞల మేళనమున ఉభయ ప్రజ్ఞల ద్వారా సహజ కవిత్వ ధారలతో రూపొందిన భక్తి ప్రధాన గ్రంథము

" ***శ్రీనివాస కదంబమాల*** "

అందరు మాటిమాటికి చదువదగిన శ్రీగోవిందుని స్తుతిమాల

వారు మరెన్నో కృతులు ప్రజలకు అందివ్వాలని, అందులకై వారికి ఆయురారోగ్యములు ప్రసాదించాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను

- ఓం సస్ -

ప్రత్తిపాటి. రామయ్య

ఆకాంక్ష

శ్రీమతి సరోజిని రఘుపతి గారి ' శ్రీనివాస కదంబమాల ' ప్రతి అక్షరం చూశాను భాషకి సంబందించిన కొంత ఇబ్బంది మాత్రం స్పష్టంగా కనిపించింది తెలుగు భాష వ్యవహారంలో లేని ప్రాంతాల్లో చాలా సంవత్సరాలు ఉండటం వల్ల ఆ సమస్య వచ్చి ఉంటుంది దాదాపుగా ౩౦, ౪౦ సంవత్సరాలు మన రాష్ట్ర వదలి బయట ఉండి కూడా తెలుగులో ఇన్ని కీర్తనలు రాయడం నిజంగా గొప్ప విషయం భాషకు సంబంధించిన కొన్ని సమస్యలు తప్ప భావానికి సంబంధించి గాని, భక్తి భావానికి సంబంధించి గాని ఎలాంటిలోటు లేని కీర్తనల మాల ' శ్రీనివాస కదంబమాల '

ఈ కీర్తనలలోని భాషను సరిచూడడమనే నెపం ద్వారా కొన్ని రోజులపాటు శ్రీనివాసుని నామస్మరణ భాగ్యం కలిగింది అందుకు సరోజిని గారికి కృతజ్ఞతలు చెప్పక తప్పదు

భావ వ్యక్తీకరణలో స్పష్టత, స్వచ్ఛత, నిజాయితీ సరోజిని గారి సంపద అవే ' శ్రీనివాస కదంబమాల 'కి ఆభరణాలు సుదీర్ఘకాలం బయట ఉండి కూడా మాతృభాష మీది మమకారం, అధికారం కలిగి ఇష్టదైవమైన శ్రీనివాసుని మీద ౩౫౦ కీర్తనలు రచించడం చిన్న విషయం కాదు వారు ఇంకా ఎన్నో కీర్తనలు రచించి, తమ భక్తి భావాన్ని పవిత్రమైన హృదయంతో వ్యక్తీకరించాలన్నది నా ఆకాంక్ష

ఇట్లు

డా॥ ఎలవర్తి చంద్రమౌళి

రాగం - హిందోళం

॥ ప ॥
ప్రణమామి, ప్రణమామి గణేశం
కార్యారంభ, శుభదాయకం, సిద్ధి వినాయకం ॥ ప్ర ॥

॥ అను ॥
గౌరినందన గజాననం, గంగాధర తనయం
అఖిలానంధ రూపం, అమిత ప్రతాపం
అక్షరవరదాయకం, లక్ష్మీస్వరూపం ॥ ప్ర ॥

॥ చ ॥
వక్రతుండం విఘ్నవినాశకం లంభోదర ఘన రూపం
మూషిక వాహన ముగ్ధ మనోహరం గౌరీ ప్రియం
వాంఛిత వరదాయక శ్రిత జనపోషక తేజ విలాసం
అష్టగణ నాయకం వినాయకం వినాయకం ॥ ప్ర ॥

2 ॥ ప ॥
నమామి, నమామి జ్ఞానప్రగతి, చదువులదేవి సరస్వతీ!
సర్వలోక పూజిత! భగవతీ! బ్రహ్మజగతి
వీణాపాణీ! విద్యలరాణీ! విశ్వకళ్యాణీ
నీలవేణీ! సుందర పూబోణీ! కళావాణీ! ॥ న ॥

॥ చ ॥
శరణు, శరణు జ్ఞాన ప్రదాయినీ! వేద గ్రంథకర భూషణీ!
సంగీత స్వరూపిణీ, సాహిత్య వరదాయినీ
నమామి, నమామి, సుస్వర రాగిణీ! శుభాంగినీ! ॥ న ॥

3 ॥ ప ॥
నమో, నమో విద్యా ప్రదాయినీ! విధాత భామినీ!
విమల స్వరూపిణీ! వితరణ భూషణీ! నమో నమో ॥ నమో ॥

॥ అను ॥
నమో, నమో సాహిత్య సామ్రాజ్ఞీనీ! సరసిజ వదనీ!
సకల జ్ఞాన ప్రభోధినీ! సకల సాస్త్ర ప్రవీణ సంభూతినీ!
ప్రఫుల్ల హృదయేశ్వరీ! అమ్మా సరస్వతీ! నమో ॥ నమో - నమో ॥

॥ చ ॥
నమో, నమో సకల కళాధాత్రీ, సరస్వతీ! నమో భగవతీ! నమో
అంధకారధ్వంశినీ! అతులిత గుణభూషణీ! ॥ నమో, నమో॥

4 ॥ ప ॥
ఇలలోన వెలసిన అలనాటి మహాలక్ష్మి అలివేలు మంగమ్మా
శ్రీనివాసుని దోచిన సిరి కులుకుల కలికివి నీవమ్మా శ్రీదేవీ ॥ ఇ ॥

॥ అను ॥
అవతారము లెన్నో అవనిజ రూపిణీ! అనంత మోహినీ!
సాకారముతో శ్రీహరి హృదయము దోచిన మృగనయనీ!
(హరిణాక్షివి) నీవెనమ్మా! ॥ ఇ ॥

॥ చ ॥
జనులకు, నీవు శ్రితజననిపై, జన్మరక్తికి, జీవనముక్తికి,
జీవాదారమై జ్వలించే, జగన్మాతా నీవెనమ్మా శ్రీదేవి!
భూదేవి! మహాదేవ దేవి! పద్మజరూప లక్ష్మీదేవి! ॥ ఇ ॥

5 ॥ ప॥
ఏడుకొండల ఎత్తైన కోవెల్లో వెలసిన వేంకన్నా!
దివి నుండి భువికి దిగి వచ్చిన వైకుంఠ శ్రీనివాసుడవు నీవేనన్నా! ॥ ఇ ॥

॥ అను ॥
ఆలిని గుండెల్లో నిలిపిన ధర్మమూర్తివి నీవన్నా!
మామేలు కోరే మాపాలి దేవర నిక్కముగ నీవేనన్నా ॥ ఆ ॥

॥ చ ॥
అండగా, దండిగా నీతోడు మాకు రక్షగా యివ్వన్నా
నీ తలపు మాలో నిత్యారాధనగా నిలుపుమన్నా
బ్రహ్మ జనకుడే నీవన్నా, జన్మజన్మలకు నిన్ను తలచే
జన్మనివ్వన్నా! ॥ ఏ ॥

6 ॥ ప ॥
శ్రీనివాస! వేంకటేశ! నీదు ప్రేమమాకు నివ్వు, నిర్మలేశా!
నేర్మి రూప! తిరుమలేశా, ఓ తిరుమలేశా! ॥ శ్రీ ॥

॥ చ ॥
ఈశ! ఈశ ఈర్ష్య నాశ! యిహ పరముక్తిదాత!
శాంతియుత! కాంతిదాత! కావుమయ్యా కూర్మరూప!
కూర్మి నేత్ర! తిరుమలేశా! ఓ తిరుమలేశా! ॥ శ్రీ ॥

॥ చ ॥
పద్మనాభ! పాపనాశ, పన్న గేశ పాహిమాం, పాహిమాం
పరమ పురుష, పాథారక్షకా, విజయరూప విమల మోహనా!
గీతనాథ, జ్ఞాన బోధ కామనాశ! తిరుమలేశా ఓ తిరుమలేశ ॥ శ్రీ ॥

7 ॥ ప ॥
నగుమోము గలవాడే నా నారాయణుడు వరశ్రీనివాసుడూ
ఖగరాజుని, వాహనముగ బ్రోచిన తిరుమల రాయుడు ॥ న ॥

॥ అను ॥
నఖ, శిఖ పర్యంతము నగలుగల, నాణ్యమైనవాడు
నామాలు, తోమాలతో నవనవలాడు శ్రీనాధుడు ॥ న ॥

॥ చ ॥
రాతిని నాతిగా జేసిన రఘువంశోద్ధాముడూ
వసుధను వెతికితెచ్చిన వరాహమూర్తి, వామన
రూపమున విష్ణువు వాడే ॥ నగు ॥

నాగరాజుపై నాట్యమాడిన నందగోపాలుడు వాడే
నళినాక్షి ద్రౌపదికి చీరలిచ్చిన నందబాలుడు,
ఆనంద మురళీ మోహనుడు వాడే గోవిందుడు ॥ నగు ॥

8 ॥ ప ॥
సప్తగిరి వాసా ! నీలమేని శ్రీనివాసా !
లోక సంరక్షకావతార ! పరమేశా !
వందే, వందే పరమ పురుషా ! వేంకటేశా ! ॥ సప్త ॥

॥ చ ॥
త్రి నామ సుందర, పలు రూపావతార
దేవ, దేవ భువన సుందరా ! తిరుమల దేవరా !
వందే, వందే పరమ పురుషా, వేంకటేశా ॥ సం ॥

॥ చ ॥
వైకుంఠ నిలయా, వైదేహి రక్షకా !
వినత సుత వాహనా ! భుజంగ శయనా !
పాప విమోచనా ! భక్త పాలనా !
వందే, వందే, పరమ పురుషా వేంకటేశా ! ॥ స ॥

9 ॥ ప ॥
సుప్రభాతము వేంకటేశా ! శుభోదయం సర్వేశా !
నమామి, నమామి మహా విష్ణుం శుభ శ్రీనివాసా !
నమామి, నమామి వివిధరూపాకారం, జగద్రక్షకం ॥ సు ॥

॥ చ ॥
రత్న ఖచిత కిరీట ధారం, లలాటం తిరునామం
శోభిత మకర కుండలం, మందస్మిత వదనం
సర్వాంగే సుగంధ లేపనం, భుజాంగే శంకు, చక్రం
పార్శ్వే అభయహస్తం, వక్షస్థలే శ్రీదేవి, భూదేవి నివాసం ॥ సు ॥

॥ చ ॥
పీతాం భరధరం, కనకాభరణ మణిమయం
సుందర సుగంధ పుష్పమాలంకృత శోభితం
కరుణ రసభర విశాల నేత్రం వేంకటేశం
శ్రిత కామిత పరిపూర్ణ వర ప్రసాదిత పునీత రూపం ॥ సు ॥

॥ చ ॥
గరుడ వాహనం, గజరాజ రక్షకం, తిరుమల వాసం
కలియుగావతారం, ఆనందరూపం, ఆశ్రిత రక్షకం,
వందే వాసుదేవం, సప్తగిరి గోవిందం, గోవిందం ॥ సు ॥

। ౦ ॥ ప ॥
వేంకటేశ్వరా। జగదీశ్వరా।
భక్తి, ముక్తి నాయకా। విశ్వలోక నాయకా।
కరుణించరా, కమలేశ్వరా ॥ వేం ॥

॥ అను ॥
దయాసాగరా। పరమేశ్వరా।
పంకజాక్ష, మందహాస, సుందరేశ్వరా
కరుణించరా। కమలేశ్వరా। ॥ వేం ॥

॥ చ ॥
శేషశయనా క్షీర సాగరా।
శంకుచక్ర వజ్ర కవచ, అభయ హస్త తిరుమలేశ్వరా।
కరుణించరా। కమలేశ్వరా। ॥ వేం ॥

। । ॥ ప ॥
వేడుకొందాము రారండీ శ్రీవేంకటేశునీ
సంకటములు దీర్చే శేషాద్రి నిలయునీ, లక్ష్మీ సమేతునీ ॥ వేం ॥

॥ అను ॥
అదిగో అల్లదిగో, అల్లంత దూరాన గాలిగోపురమూ
ఆవలివైపు తిరుమల వాసము, ఆనంద నిలయమూ
భక్త కోటి కోరుకునే పావన స్థలమూ ॥ వే ॥

॥ చ ॥
ఎన్ని హంగులు శ్రీ వేంకటేశుని ఆలయాన
చూడ రెండు కన్నులు చాలవాయే
సిరి సింగారాల శ్రీనివాసుని దర్శనం, పరమపావనం
। 7 ॥ ప ॥
నీ నామమెంత రుచిరా శ్రీహరీ !
ఎంతరుచి ఎంత రుచి అంతులేని వింత రుచిరా !
ఎంత తలచిన అంత రుచిరా శ్రీవరా ! ॥ నీ॥

॥ అను ॥
శేష శయనా ! శ్రీనివాసా ! శ్రితజన పోషా !
లక్ష్మీ సమేతా ! ఆనందవాస ! అఖిలగుణేశా !
వైకుంఠ నాయక ! ఆనంద వర దాయకా ! అనంత వాసా ! ॥ నీ ॥

॥ చ ॥
నీ పూజ నీ నామ భజనా, భక్తరంజనా !
తొలగించు క్లేశాలు, తరిగించు పాపాలు నంద నందనా !
దుఃఖ భంజనా ! వామనా ! శ్రీమన్నారాయణా ! ॥ నీ ॥

। 8 ॥ ప ॥
శ్రీగిరి దేవా ! శ్రీవేంకటేశ ! వనరుహేశా !
వైకుంఠవాసా ! కరుణించరా కారుణ్య పురుషా ! ॥ శ్రీ ॥

వేద శబ్దాలే మూలమూల తిరుమలేశా !
పచ్చతోరణాలు, మంగళ వాద్యాలు వైకుంఠవాసా !
పావనమ్మైనది ఈజన్మ పావన రూపా పన్నగేశా ! ॥ ప ॥

। 3 ॥ ప ॥
నీవే దిక్కని మరిమరి జెప్పవలెనా !
వెంకట రమణా ! సుందరవదనా ! ॥ నీ ॥

॥ అను ॥
తల్లీ, తండ్రీ, గురువు, దైవమూ
బంధు, భాగ్యమూ యిహ పర సర్వమూ ॥ నీ ॥

॥ చ ॥
సర్వేశ్వరా! సర్వము నీవైన సద్గుణ సంపన్నా
సంకటహరణా! సాగర శయనా ! గరుడ గమనా !
తోడు నీవై దురితములను దూరము జేయరా శ్రీమన్నారాయణా! ॥నీ ॥

। 4 ॥ ప ॥
మధురం, మధురం నీ నామస్మరణం శ్రీ వేంకటేశా !
భవ భయ హరణం, ఓ శ్రీనివాసా !
శ్రితజన పోషా ! శ్రీలక్ష్మీనివాసా ! ॥ మ ॥

॥ అను ॥
నీ నామాలెన్నో, నీరూపులెన్నో
ఏ పేరు పిలిచినా, ఏ రూపు తలచినా
ఆనందమూ, ఆనందమూ, పరమానందమూ ॥ మ ॥

॥ చ ॥
తత్కాల భ్రాంతి తొలగించు మాలో
నీ దివ్య రూపం, మా భవ్య భాగ్యం, నీనామ ధ్యానం
జన్మ, జన్మల పుణ్య సుకృతం తిరుమలేశా ॥ మ ॥

॥ ౫ ॥ ప ॥
చింత వలదు చింతావలదు శ్రీహరి నీ
చెంతనుండగ, చిక్కులెన్ని వచ్చినా
చిటికెలో తీర్చేను ॥ చిం ॥

॥ అను ॥
చిత్త మందు శ్రీనివాసుని నిలుపు
మంచి పనులలో మనసుకీ శాంతి
చిత్త శుద్ధి చింతలకు దూరము ॥ చిం ॥

॥ చ ॥
కాని పనులు జేయకు కార్యసాధన విడువకు
వచ్చిన నాడు తేలేదు ఏమి, వెళ్ళేనాడు వెంటరాదు కానీ
సత్యమింతేనని శ్రీహరిని నమ్ముకో ॥ చిం ॥

॥ ౬ ॥ ప ॥
శ్రీహరినివాసం క్షీర సంద్రాన
శ్రీనివాస నిలయం, సప్తగిరి శిఖరానా
ఎలా, ఎలా పూజింతు అంతదూరాన- ॥ శ్రీ ॥

॥ అను ॥
సాగర సందడిలో తుంబుర నారద గాన మధురిమలో
శేషశయ్యపై లక్ష్మీ సమేతుడై నీ వుంటే
అలల ఘోషలో నా విన్నపాలు వినబడేనా స్వామీ ॥ శ్రీ ॥

॥ చ ॥
ఆ కొండ శిఖరాన, ఆనంద నిలయాన శ్రీ శ్రీనివాసా !
మూల విగ్రహమ్మై నీ వుంటే ఓ పరమేశా !
భక్త కోటి గోవింద శబ్దాలలో ఆనందవాసా !
హృదిలోని చింతలు బాసిపోయే మదినిండిపోయే నీ దర్శనం ॥ శ్రీ ॥

। 7 ॥ ప ॥
నీ నామమెంత రుచిరా శ్రీహరీ !
ఎంతరుచి ఎంత రుచి అంతులేని వింత రుచిరా !
ఎంత తలచిన అంత రుచిరా శ్రీవరా ! ॥ నీ॥

॥ అను ॥
శేష శయనా ! శ్రీనివాసా ! శ్రితజన పోషా !
లక్ష్మీ సమేతా ! ఆనందవాస ! అఖిలగుణేశా !
వైకుంఠ నాయక ! ఆనంద వర దాయకా ! అనంత వాసా ! ॥ నీ ॥

॥ చ ॥
నీ పూజ నీ నామ భజనా, భక్తరంజనా !
తొలగించు క్లేశాలు, తరిగించు పాపాలు నంద నందనా !
దుఃఖ భంజనా ! వామనా ! శ్రీమన్నారాయణా ! ॥ నీ ॥

। 8 ॥ ప ॥
శ్రీగిరి దేవా ! శ్రీవేంకటేశ ! వనరుహేశా !
వైకుంఠవాసా ! కరుణించరా కారుణ్య పురుషా ! ॥ శ్రీ ॥

॥ అను ॥
శివశంకర నీవే శ్రీనివాసా ! పరాశక్తి నీవే పరమేశా !
శ్రీహరి నీవే ! శ్రితజన పోషా ! త్రైలోక జగన్నివాసా !
భక్తి భుక్తి అపర ముక్తి నీవే అమరేశా ! ॥ శ్రీ ॥

॥ చ ॥
పేరు, పేరు నా పెన్నిధి నీవేనయా తిరుమలవాసా !
ఏ పేరు పిలిచినా, ఏ రూపు తలచినా సర్వము నీవే సర్వేశా!
దయ జూపు దరి చేర్చు ఓ దయార్ద్ర హృదయా కమలేశా ! ॥ శ్రీ ॥

। 9 ॥ ప ॥
నిను పొగడగ నావశమా, శ్రీరమణా ! ఆనంద వదనా !
నీ లీల కొక అంతమా, అరవింద లోచనా ! అమర పావనా! ॥ ని ॥

॥ అను ॥
పాద సేవతో భృగు పాదము తాకి గర్వ మడిచినావు
వడుగై మూడడుగుల దానమడిగి బలిని పాతాళానికదిమి నావు
బాల ప్రహ్లాదుని రక్షింప నరసింహుడైనావు ॥ ని ॥

॥ చ ॥
వడ్డీ కాసులు గుంజేటి భక్తుల వెంకన్నా! ఆపద మ్రొక్కుల శ్రీనివాసా!
అంతరంగముగ భక్తి మార్గము జూపే పరమేశా! గోవిందా!
పాహిమాం, పాహిమాం తిరుమలేశా! తిరుమలేశా! ॥ ని ॥

20 ॥ ప ॥
కోటి, కోటి దండాలు వెంకన్నా!
కోర్కెలు కోరి వచ్చాము తీర్చన్నా! ॥ కో ॥

॥ చ ॥
కొండలలోన కోనేటి రాయుడవు నీవన్నా!
నీ వున్న వాసం ఆనంద కోశం, నిను కొలిచే భాగ్యం మాదన్నా ॥ కో ॥

॥ చ ॥
బంగారు నగలు, సింగార రూపం నీదన్నా, ఓ గోవిందా!
అందాల రూపు, కళ్యాణ తిలకం అది జూచే పుణ్యం మాదన్నా ॥ కో॥

॥ చ ॥
అలిమేలు మంగమ్మ అందాల గుమ్మా! నీదన్నా! నారాయణా!
అందరికి పెండ్లింండ్ల పెద్దమ్మ ఆయమ్మా అమ్మలకు అమ్మ ఆదిలక్ష్మమ్మ
॥ కో ॥

॥ చ ॥
గోవింద నామం నీదన్నా, నీ నామస్మరణ మాదన్నా మధుసూదనా!
పాపాలు తొలిచేది నీవన్నా, నీ చరణాలే మాకు దిక్కన్నా ॥ కో ॥

౨౹ ॥ప॥
నందకుమారా! నవనీత చోరా!
బృందావన గోవిందా! గోపాలా! ॥ నం ॥

॥ చ ॥
రాధా రమణా! వందిత చరణా!
మురళి మోహన! మోహిత శరణా!
గోవిందా, గోపాలా ॥ నం ॥

॥ చ ॥
కనకాంబర ధర! కామిత ఫలదాయకా!
కమల లోచనా! కారుణ్యమూర్తి!
గోవిందా! గోపాలా! ॥ నం ॥

॥ చ ॥
వికసిత వదనా! బహు విధ నామా!
భక్త సుధామా! పవిత్ర నామ పరంధామా!
గోవిందా! గోపాలా! ॥ నం ॥

౨౨ ॥ ప ॥
పాడెదను నీ పాట పరవశమ్మై ఓ పార్థ సారథీ!
గీత గోవింద! పాహి ముకుందా! పరమానంద!
నారాయణా! నమో నారాయణా! ॥ పా ॥

॥ చ ॥
విజయునికి విజయ మిచ్చిన విశ్వనాయకా!
కరుణామయా, కర్మ ఫలదాయకా! ఆశ్రిత రక్షకా!
నారాయణా! నమో నారాయణా! ॥ పా ॥

॥ చ ॥
శ్రీహరీ! నీ నామస్మరణతో తొలిగేను భయభ్రాంతులూ

శ్రీకాంతా ! నీ పేరు పలుమారు దలచిన కలిగేను సిరులూ
శ్రీనివాసా నీ నామ భజనలో పావన మవును మా జన్మలూ
నారాయణా ! నమో నారాయణా ! ॥ పా ॥

23 ॥ ప ॥
ఏడు కొండల వెంకట రమణా ! గోవిందా ! గోవిందా !
శ్రీనివాసా ! శ్రితజన పోషా ! గోవిందా ! గోవిందా ! ॥ ఏ ॥

॥ అను ॥
ఏడు కొండలు ఎక్కాలి, కోరింది కొండయ్య నడగాలి
తీర్థాల దర్శనం స్నానాలు, మనలోని దోషాలు పోవాలి ॥ ఏ ॥

॥ చ ॥
ఆనందవాసం చూడాలి, అజ్ఞాన నాశం కావాలి
శ్రీహరి దర్శనం చేయాలి, ఈ జన్మ పావనం కావాలి ॥ ఏ ॥

॥ చ ॥
మదిలోన దేవుని తలవాలి, మంచి పనులే చేయాలి
మనసులో మంచిని పెంచాలి, మాధవ సేవ చేయాలి
కలిగేను నీకు ఆనందం, అందులోనే వున్నాడు గోవిందం ॥ ఏ ॥

24 ॥ ప ॥
నీ నామస్మరణా లక్ష్మీ నివాసా !
మనసార నాకివ్వు తిరువేంకటేశా !
॥ నీ ॥

॥ చ ॥
నీ నామధ్యానం, పరమానందం
మధురాతి, మధురం గోవింద నామం
పాపాల హరణం, నీ నామస్మరణం ॥ నీ ॥

॥ చ ॥
వేంకట స్మరణం సంకట హరణం
శ్రీరామ ధ్యానం, భక్తి ప్రదానం
శ్రీ కృష్ణ భజనం, జ్ఞాన ప్రభోదం ॥ నీ ॥

॥ చ ॥
కేశవ స్తోత్రం, క్లేశాలు నాశం
ముకుంద నామం, ముక్తికి మూలం
శ్రీనివాస ధ్యానం సదానంద భరితం

25 ॥ ప ॥
పాహి ముకుందా పరమేశా, పంకజ నాభా జగదీశా
పాపనాశకా, పవిత్ర రూపా, పన్నగ శయనా, నారాయణా, ॥ పా ॥

॥ చ ॥
త్రేతాయుగమున శ్రీరామా ! రఘుకులనందన సీతారామా !
జయ జయ రామా ! జానకి రామా !
జగదభి రామా ! కోదండరామా !
భక్త వత్సలా ! ప్రేమసాగరా ! పితృవాక్యపాలకా దశరథ రామా!
దశముఖ మర్ధన ! సాధురక్షక ! హనుమంత రామా ! ॥ పా ॥

॥ చ ॥
ద్వాపర యుగమున మురళీమోహనా ! గోపీ రమణా !
గోవర్ధనగిధర బృందావన భక్త నందనా ! కరుణా భరణా !
దుష్ట శిక్షణా! శిష్ట రక్షణా! గీత గోవింద! గోకులనందనా ॥ పా ॥

॥ చ ॥
కలియుగమున కరుణామూర్తీ, తిరుమల వాసా !
ముక్తిప్రదాతా, లక్ష్మీ సమేతా, ఓ శ్రీనివాసా !
గోవిందా ! గోవిందా ! అనాధ రక్షక గోవిందా !
వేంకట రమణా గోవిందా, సంకటహరణా గోవిందా ! ॥ పా ॥

౨౬ ॥ ప ॥
వేంకటాచలమున వెలసిన లక్ష్మీధరా! హరే! హరే!
ఆనంద-నిలయా! అక్షయ రూపా! హరే! హరే! ॥ కో ॥

॥ అను ॥
పన్నగ శయనా ! పరమ పావనా హరే, హరే
పరమానందా, పాహి ముకుందా ! హరే ! హరే ! ॥ వేం ॥

॥ చ ॥
వేంకట రమణా ! వజ్రభూషణా ! హరే ! హరే !
పంకజనయనా ! పన్నగ శయనా ! హరే ! హరే !

౨౭ ॥ ప ॥
తిరుమల వాసా ! తిరువేంకటేశా ! గోవిందా ! హరే గోవిందా !
శ్రీనివాసా! శ్రిత జనపోషా! గోవిందా ! హరే ! గోవిందా ! ॥ తి ॥

॥ అను ॥
ఆనంద నిలయా అక్షయ రూపా గోవిందా హరే గోవిందా !
ఆశ్రితవత్సల, అభయానందా గోవిందా హరే గోవిందా ! ॥ తి ॥

॥ చ ॥
పద్మనాభా, పన్నగ శయనా గోవిందా హరే గోవిందా!
వేంకట రమణా, సద్గుణ శరణా గోవిందా, హరే గోవిందా!
పంకజ నయనా, పండిత పావనా, గోవిందా హరే గోవిందా! ॥ తి ॥

౨౮ ॥ ప ॥
హరినామ భజనా ఆనంద మయమూ
ఆశలకుదూరము, అనంతుని సమీపమూ ॥ హ ॥

॥ చ ॥
హరి నామ భజనా అహంకార క్షీణమూ

జ్ఞాన వికాసమునకు సోపానమూ
కలిమి లేముల సమపానమూ, సత్సంఘ సమ్మేళనమూ ॥ హ ॥

॥ చ ॥
హరి నామ భజనా భవ భయ హరణమూ
మధురాతి మధురమూ, భగవన్నామ స్మరణము
మనసున గలుగునూ శాంతి సౌభాగ్యమూ ॥ హ ॥

౨౯ ॥ ప ॥
తనువెల్ల పులకించె నా స్వామి నీ దర్శనం
మనసార నిను కొలుతు, నీ దివ్య మంగళ రూపం ॥ త ॥

॥ చ ॥
నీ సుందర వదనారవిందం, మందస్మిత వదనం
ఆనంద భర నయనం, ఆశ్రితులకు అభయ హస్తం
మానవాళికి మనోబలం, గరుడ వాహనా! లక్ష్మీ రమణా! ॥ త ॥

॥ చ ॥
అంతులేని భక్తకోటి, మంత్ర, మంగళ వాద్యాలు
విధ, విధ నైవేద్యాలు, అన్నదానము అహర్నిషములై
వెలుగొందు వైకుంఠ నిలయా, నీకిదే నా వందనాలు ॥ త ॥

॥ చ ॥
తొలిజాము నుండి నడి జాము వరకు ఓ శ్రీనివాసా!
అందాలు చిందిస్తూ అలివేలుమంగతో తిరుమలేశా!
అభయ దర్శనమిచ్చేటి భక్త వత్సలా! ఆనందవాసా! ॥ త ॥

౩౦ ॥ ప ॥
మాతా పితా నీవే వర తిరుమల మాధవా
గురువు, దైవము, ప్రేమ, పెన్నిధి, నీవే మాధవా ॥ మా ॥

|| [illegible] ||
[illegible], [illegible] సకలము నీవే, పరమేశ !
[illegible] నా [illegible] నాకు వేంకటేశా ! || మా ||

|| చ ||
సుఖ, దుఃఖముల సమ్మేళనము నీవే శ్రీనివాసా !
సర్వ జీవితాలంభనము, నీవే సర్వేశా !
జ్ఞాన పరంజ్యోతి, లక్ష్మిపతి నారాయణాద్రీశా ! || మా ||

3౧ || ప ||
హరి గోవిందం, భజగోవిందం
భజన జేసిన గలుగును భగవదానందం
హరి ఓం, హరి ఓం || హ ||

|| చ ||
హరి భజనలో తరగని ఆనందం, ఆనందమే జీవిత పరమార్ధం
హరి ఓం, హరి ఓం || హ ||

|| చ ||
క్షణ క్షణమున కణకణమున నిండిన నిరాకారం
అడుగడుగున ఆదరించే తోడూ నీడా హరి గోవిందం
హరి ఓం హరి ఓం || హ ||

|| చ ||
నీ వాడు, నా వాడు అందరి వాడూ హరి గోవిందం
సేవించుము శ్రీనివాస నామాంమృతం
ఆలసించినా అందనివాడు, అందుకొంటే అందరివాడు
హరి ఓం, హరి ఓం || హ ||

32 || ప ||
నను బ్రోవ రావమ్మా! అలివేలు మంగమ్మా !
కలిమి కులుకుల హరి వలపుల బంగారు బొమ్మా ! || నను ||

॥ అను ॥
కరుణా సాగరీ కనికరము జూపవే పరమేశ్వరీ।
నీ పదాంబుజములే శరణము హరి హృదయేశ్వరి।
సాగరీ! చంద్ర సహోదరీ, త్రిభువన సుందరీ। ॥ నను ॥

॥ చ ॥
పరాకేల జేసేవూ, పంకజనయనీ।
పరి, పరి విధముల వేడుచుంటి పావన రూపిణీ।
మణిమకుట దారణీ మంగళాకారిణీ।
అభయ రూపిణీ! అంబుజవాసినీ! శ్రీనివాస కామినీ! ॥ నను ॥

33 ॥ ప ॥
అలిమేలు మంగమ్మా, అందాలు చిందేటి మాయమ్మా!
శ్రీనివాసునికి అలివేణివి, సుందర రాణివి నీవమ్మా!
మంగాపుర వాసినీ, మంగళాకారిణీ! ॥ అ ॥

॥ చ ॥
ఆకాశరాజుకు మురిపాల ముద్దులగుమ్మా!
శుభములకు పుట్టిల్లు నీ మంగాపురమేనమ్మా!
ఎనలేని పెంళ్ళిళ్ళకు, పుట్టినిల్లు నీదమ్మా! ॥ అ ॥

॥ చ ॥
ఓం నారాయణీ, బ్రహ్మ పారాయణీ!
శ్రీదేవి, భూదేవి, మహాదేవి జగత్ జననీ!
వందే పద్మజా, పద్మలోచనీ, పద్మచరణీ! **॥ అ ॥**

34 ॥ ప ॥
నాల్గు చేతుల వాడూ నారాయుడూ
శంఖు, చక్రధారీ నామాల వాడు, శ్రీనివాసుడూ

॥ చ ॥
[illegible]

అభయ హస్తుడని పేరొందిన వాడూ
మహిలో వెలసిన మాధవుడు ॥ నా ॥

॥ చ ॥
నాల్గు వేదాలు వెదికి తెచ్చిన చేతుల వాడూ
గోవర్ధన గిరిని గొడుగుగా చేబట్టిన వాడూ
కోదండమును బట్టిన చేతులతో
మురళి వాయించిన మోహనాంగుడుం ॥ నాల్గు ॥

॥ చ ॥
రామేశ్వరమున శివ లింగస్థాపన జేసిన చేతుల వాడు
పద్మావతీ దేవికి చేయూత నిచ్చిన వాడూ
భక్తుల కానుకలు ఆర్తితో అందుకునే చేతుల వాడూ
ఆపద్బాంధవుడూ అవనిలో వెలసిన నారాయణుడూ. ॥ నా ॥

35 ॥ ప ॥
జయ, జయ తిరుమలవాసా! జయము నీకు వేంకటేశా!
జయ, జయ శ్రీనివాసా ! జయము నీకు పరమేశా!

॥ అను ॥
వకుళానందన సుందర వదనా, కలియుగ భువనా, జగధీశా
పన్నగ శయనా, పాపహరణా, లక్ష్మీరమణా, కమలేశా ॥ జ ॥

॥ చ ॥
పూజలందుకో స్వామి నిత్య వందనా, పద్మమోహనా
మోహిత శరణా, కరుణా సదనా, పాహి పరమానంద
గోవింద, గోవింద, గోవిందా ॥ జ ॥

36 ॥ ప ॥
నిను పొగడగ నా వశమా, గోవిందా
నీ మహిమలు వర్ణింప నా తరమా పాహి ముకుందా ॥ ని ॥

॥ అను ॥
మత్స్యావతారమునుండి, మానవ రూపము వరకు నీవే
ఎందు దలచిన, అందున్నావని వివరించిన జ్ఞానజ్యోతి నీవే
నీలమేఘశ్యామా, ఓ పరంధామా ॥ ని ॥

॥ చ ॥
ఆదియు నీవే, అంతము నీవే అమృత చరితా
అండ, పిండ బ్రహ్మాండ నాయకా త్రైలోక రక్షకా,
ఆదిపురుషా, శ్రీనివాసా, శ్రితజన పోషకా, ॥ ని ॥

37 ॥ ప ॥
ఓ వెంకటగిరి వల్లభా శరణు, శరణు వేడుకొంటిరా
కమనీయ రూపా, కరుణాంతరంగా, వేగ బ్రోవ రారా ॥ ని ॥

॥ అను ॥
శేషాద్రివాస, శ్రీ శ్రీనివాస, అందించు నీ ప్రేమ కమలేశా
కోటి, కోటి వందనం, బందనాలముక్త తిరుమలేశా ॥ ఓ ॥

॥ చ ॥
ఎల్లవేళలా కల్ప తరువులా నీడనిచ్చేటి వేంకటేశ్వరా
నీ తోడు మాదై, మా భక్తి నీదై, వర్ధిల్ల నివ్వరా వేంకటేశ్వరా ॥ ఓ ॥

38 ॥ ప ॥
తిరుమల తిరుపతి అందరు కొలిచేటి, పుణ్యక్షేత్రమదీ
వేంకట రమణుని పదముల సన్నిధీ, మహిమలు నిండిన పెన్నిధీ ॥ తి ॥

॥ చ ॥
గోవిందా యని పిలిచిన వస్తున్నానని పలికే దేవుడు
అంతరములు లేని సొంతము వాడు, ఆ శ్రీహరి మన వాడూ
కోరిన కోర్కెలు దీర్చుటకై కోవెలలో వెలసిన వాడూ ॥ తి ॥

॥ చ ॥
దివి నుండి భువికి దిగి వచ్చిన శ్రిత హిత శ్రీనివాసుడు
భక్తుల బ్రోచే కోనేటి రాయుడు
అలివేలు మంగ విభుడు, అభయము జూపే ఆనంద వాసుడూ ॥ తి ॥

౩౯ ॥ ప ॥
మనసా నీ కిది తెలుసా ఎక్కడో వెదికే
గోవిందుడు నీ గుండె గుడిలో నున్నాడు
పరుగులెందుకు పుణ్య క్షేత్రములకు పరమార్థము తెలుసుకో ॥ మ ॥

॥ చ ॥
పాపకర్మలు జేయక, పరనింద వేయక
పర ధనము కోరక హరిని మదిలో మరువక
తలచిన చాలు, కలుగు నీకు పుణ్య ఫలములు ॥ మ ॥

॥ చ ॥
యజ్ఞ యాగములు జేయుటకన్నా యదార్థ సేవయే మిన్నా
పరోపకారమే పరమాత్మ సేవయని మదిలో శ్రీనివాసుని
దలచుము ఆడంబరములో లేదు ఆనందము, నిర్మల మనస్సే
నిశ్చితానందము ॥ మ ॥

॥ చ ॥
మదిలో కల్మషముండిన, మనస్సుకు దొరకదు కోరిన శాంతి
ఆత్మ శుద్ధియే, ఆనందమునకు దారి, వేయి వెలుగుల కాంతి
అందులో దాగివున్న వాడే ఆ శ్రీహరీ, శ్రీహరీ ॥ మ ॥

౪౦ ॥ ప ॥
నల్ల, నల్లని వాడు చారడేసి కన్నుల వాడు ముసి ముసి నవ్వుల
నామాల వాడు వాడే నారాయణుడు ॥ నల్ల ॥

॥ చ ॥
పిల్లన గ్రోవితో మురిపించు వాడు గోవులు కాసే గోపాలుడూ
శిరమున కేకి పింఛము వాడు పట్టుపీతాంబరముల వాడు
పగడాలు, ముత్యాలు, ముద్దు ముద్దుల మాధవుడూ ॥ న ॥

॥ చ ॥
భక్త దాసుడు, శరణన్న వారిని కరుణించు వాడు
కలియుగవాసుడై కొలిచిన వారికి తోడైనవాడు
శ్రీనివాసుడై వర్ధిల్లుచున్న గోవిందుడు ॥ న ॥

41 ॥ ప ॥
తిరుమల తిరుపతి వేంకటేశుని సేవింతము రండీ
భక్తదాసుని వృషబాద్రి వాసుని తలచి తరింతము రండీ ॥ తి ॥

॥ చ ॥
ఆదినారాయణుడట అలిమేల్మంగ విభుడట
అంతరములు లేని వాడట అంతర్యామి వాడేనట
అంబుజనాభుడట, అవతార రూపుడట వేగ రండీ ॥ తి ॥

॥ చ ॥
సుదర్శనుడట, సుందర రూప సులోచనుడట
పురుషోత్తముడైన పుణ్య ధాముడట
పాప విమోచన పరమేశుడట వేగ రండి ॥ తి ॥

॥ చ ॥
ఒక సరి జూచిన మరి, మరి జూడాలనే స్వామి యట
మణిమయ రూపుడట అవనిలో వెలసిన వైకుంఠవాసుడట
మించిన దొరకని శ్రీనివాసుడు వాడేనట వేగ రండీ ॥ తి ॥

42 ॥ ప ॥
నా మాట నీ పాటగా పాడెద పరమేశ్వరా !

॥ అను ॥

పలికించు వాడవు నీవు పలికే వారము మేమురా
పవిత్ర నామముడపైన శ్రీమన్నారాయణా। నమో నారాయణా! ॥ నా ॥

॥ చ ॥

ఈ శైలి నీదే నా ఊహ నీ ప్రేరణే వేంకట రమణా
నా రాగమే నీ అనురాగమూ అది నీ కంకితము శ్రితచరణా
శ్రీమన్నారాయణా నమో నారాయణా ॥ నా ॥

43 ॥ ప ॥

ఎందరో మహానుభావులు సేవించి తరించిన సన్నిధీ
తిరుమల తిరుపతి ధన్యమైన అందరి పెన్నిధీ ॥ ఎం ॥

॥ చ ॥

సుందర సరోవరముల వనరుహ వైకుంఠమూ
పాతకముల బోగొట్టు పావన స్థలము
మహిమలు గొలిపే ఆనంద నిలయము ॥ ఎం ॥

॥ చ ॥

నలు మూలల గొంతెత్తి పలికే గోవింద నామము
సప్త స్వరముల సంగీత మయమూ, ఓంకార శబ్దము
సప్త గిరుల సమూహము, సర్వ సంపన్న క్షేత్రము ॥ ఎం ॥

॥ చ ॥

భవ బంధములు మరిపించు వేంకటేశుని రూపము
శేషాచలము సదానంద శ్రీనివాస మయమూ
అవనిలో వెలసిన కలియుగ వైకుంఠమూ ॥ ఎం ॥

44 ॥ ప ॥

।
ేశేవు ఓ జనార్ధనా, పరమ పావనా
ానికి నను కరుణించరా పన్నగ శయనా
్మితినను విడువగ వలదు పద్మ భూషణా ॥ ద ॥

ుగున వేడెద నీ దయ గరుడ వాహనా
ము నివ్వరా, అతులిత రాగ అమృత చరణా
ారాయణా శ్రీమన్నారాయణా ॥ ద ॥

ు ॥
ంటి వేడుచుంటి వేగ నన్ను బ్రోవమంటి నారాయణా మనసు
ోరుకొంటి, కరుణ నిండా జూపమంటి నారాయణా
వే ॥

॥
స్మరణం భవబంధ హరణం నారాయణా !
త్ర పారాయణ ఆజన్మాంతర పుణ్యము నారాయణా ॥ వే ॥

ఖమించిన నీ వైభవం, ఊహించలేని ఆనందం నారాయణా
ందు జేసే నీ రూపం, కలతల్ని మరిపించు నారాయణా
న జూపుమా నీ ప్రేమ, కరుణా నారాయణా ॥ వే ॥

ప ॥
ొండల పై వెలిగేటి వేంకటేశా
ేడుకొందు మనసారా తిరుమలేశా! ప్రభో! వేంకటేశా! ॥ ఏ ॥

ు ॥
్కటి దేవతలు మ్రొక్కేటి గోవిందా !
్రో వెలసిన, మురళీ ముకుందా !

॥ చ ॥
బ్రహ్మ విష్ణు పరమేశా, పాప హరా లోకేశా!
పుణ్య పురుషా, పునీత రుపా, పద్మ హృదయేశా
శరణు, శరణు శ్రీనివాసా కరుణ జూపు కమలేశా ॥ ఏ ॥

47 ॥ ప ॥
శంఖ చక్రధారీ మురారీ! బృందావన సంచారీ!
శరణు వేడుతున్నా కరుణించు శ్రీహరీ

॥ అను ॥
నీ మహిమ నా కెరుక నిర్మలేశా, ఓ భక్తవత్సలా
అందరిని పొందుగా ఆదరించవా ఆదికేవా
చింతలను తొలగించే శ్రీనివాసా, ఓ శ్రీనివాసా ॥ శం ॥

॥ చ ॥
శరణు శరణు వేడితి మదిలో నిన్నే నమ్మితి
సర్వ లోకపాలా సదా నిన్నే కోరితి
కరుణ జూపు శ్రీపతీ ప్రేమ రూప వెంకటా చలపతీ ॥ శం ॥

48 ॥ ప ॥
జయ, జయ పద్మావతి మమదేహీ
సుఖ ప్రధాయిని కరుణా సాగరి, చంద్ర సహోదరీ ॥ జ ॥

॥ అను ॥
జయ జయ శ్రీహరి చరణాంబుజ సేవిత హస్తే
సకల లోక పూజిత సంపన్న రూపవతీ నమస్తే
సరసిజ వాసినీ, సర్వ మంగళాకారిణీ నమస్తే

॥ చ ॥
జయ జయ పంకజ నిలయే, సాగర సుందర తనయే
[illegible]

4౯ ॥ ప ॥
పావన రూపా శ్రీరమణా పరమ దయాకర పన్నగ శయనా
మము గనుమా శుభ చరితా సద్గుణ చరణా ॥ పా ॥

నిధులకు నిధి నీవే తిరుమల సన్నిధి ఓ శ్రీపతీ
సకల చరా చరములకు పెన్నిధీ నీవే వేంకటాచలపతీ
నీ చల్లని కన్నుల వెలుగే మా జీవన జ్యోతీ కమలాపతీ ॥ పా ॥

విశ్వరంజనా, సుగుణ శీలా వైకుంఠవాసా
సర్వము నీవే పరమ పురుషా, శ్రిత జనపోషా
నీ దయ నిరంతరం, నిరామయం జగదీశా
నీ నామం రూపం మధురం మధురం శ్రీనివాసా ॥ పా ॥

౫౦ ॥ ప ॥
జయ, జయ ప్రియ నాయక లక్ష్మీరమణా
జయ, జయ శరణాగత వత్సల కరుణా భర నయనా ॥ జ ॥

॥ అను ॥
అమృత హృదయా, ఆదినారాయణా
పరమ ప్రియ బంధో పతిత పావనా
పరమ పురుషా, పంకజ నయనా ॥ జ ॥

॥ చ ॥
సర్వము నీవే సంకట హరణా, సద్గుణ చరణా
నా హృదయ సీమలో ఆనంద భావన, నీ నామస్మరణే
శ్రీనివాసా, జగన్నివాసా నారాయణా, నారాయణా ॥ జ ॥

౫౧ ॥ ప ॥
ఓ శ్రీహరీ అడవిని గుడిగా జేసిన నీ పాదములు
శ్రితులకు, ఆశ్రయము లొసగే నీ పాదములకు నా వందనములు
[illegible]

ము వదలి వృషభాద్రి జేరిన పాదములు
రణం జేసే, పరమ పాదములకు నా వందనములు

ములు తమకముతో పూజించెడి పాదములు
నాతిగా జేసిన రమణీయ పాదములు
ని శిరము పై నాట్యమాడిన పాదములు
ుగులలో ముల్లోకములా క్రమించిన పాదములు
వారికి కరుణ జూపే శ్రీనివాసా నీ పాదములకు నా
ములు

॥

ని నమ్మిన వారము నిజముగ వేంకట రమణా
నీపై, సన్నుతించుమా సంకటహరణా ॥ నీ ॥

హృదయా, దీన జననాధా దయ జూపుమా
ృన మాపై నీ కరుణ కాంతులు సదా నిలుపుమా
నెలపైన కలి మోహనా! కారుణ్యధామా ॥ నీ ॥

కలిరాజును బ్రోచిన శ్రీహరి నీవు
హ్లాదుని కాపాడిన నరసింహుడవు
ృవతారగ నిలిపిన దయామయుడవు
వందిత, పరమ పావనుడవు నీవూ ॥ నీ ॥

॥

లిగెను మధురానుభావం
డలేక పాడాను ఈ రాగం శ్రీనివాసా ॥ మ ॥

॥ అను ॥

మధుర ఊహల నీ రూపం, చంద్రబింబం ముఖారవిందం
చల్లని వెన్నెల చూపుల వెలుగు,తొలగించే అంధకారం
మరిపించె మదిలోని భారం, కలిగించె పరమానందం ॥ మ ॥

॥ చ ॥

మందార మకరందం, నీ చిరునవ్వుల అధరం
కమనీయ సుందరం గంభీర రూపం కమల మనోహరం
పట్టు పీతాంబరం కస్తూరి లేపనం ధనకనకాభరణం ॥ మ ॥

॥ చ ॥

ఏమి నీ వైభవం, వక్షస్థలాన శ్రీదేవి, భూదేవి నివాసం
భుజాంగాన రత్న ఖచిత శంఖ చక్రం
పరమ పావనం పరాత్పరం, నీ అభయ హస్తం ॥ మ ॥

॥ చ ॥

గులాబి, చేమంతుల కదంబ మాలల సౌందర్యం
వెలుగెత్తి కొలిచే గోవింద నామాల స్మరణం
యిలా వినిపించాను నా హృదయ స్పందన రాగం ॥ మ ॥

54 ॥ ప ॥

కదలి వదలి సప్తగిరి ఎక్కావా ఓ స్వామీ
ఈ లోకం పోకడ యిట్లున్నదేమని శిలగా మారావా
తెలియరాదు నీ మర్మం శ్రీగిరి వాసా శ్రీ శ్రీనివాసా ॥ క ॥

॥ చ ॥

పరుగులెత్తే ఈ విశ్వం, పెరుగుతున్న విద్యా విధానం
తరుగుతున్న విశ్వాసం, కానరాదు కనుల ముందు కనికరం
శాంతి లేక ఏమి సుఖం ఎదుట మనిషిని నమ్మలేము
ఎంత వున్నా తృప్తి సున్నా, లేని తపన ఎంత వరకు, ఎంత వరకు

॥ చ ॥
కలిగించు దేవ మూలో చలనం కలిగినంతలో తృప్తి ఉన్నదని
కాని దానికి చింత వలదని, సాటి వారితో చెలిమి జూపమని
హద్దులో బ్రతికిన ప్రమాదముండదని ॥ క ॥

౨౦ ॥ ప ॥
నమో నారాయణా నమో నారాయణా
యుగావతారా వైకుంఠ రమణా ॥ న ॥

చ ॥
రఘుకుల నందనా ! పితృ పాలకా ! సీతా రమణా !
భృత్య పరిపాలకా! పావన చరణా ! గురు గుహ వందనా
రావణ ధ్వంసక, పూజిత వర విభూషణా ! రామ! రామా! ॥ న ॥

చ ॥
యదుకుల నందనా మురళీనాథ గోపీ రమణా
కాళింగ మర్ధనా కంస హరణా, గోవింద రమణా
పాండవ వందిత గీతాంమృత కారణా కృష్ణా ॥ న ॥

చ ॥
కుళానందనా వృషబాద్రి రమణా
ద్మావతి సేవిత చరణా భక్తా శ్రిత మోహనా
లియుగ రక్షకా పరమ పావనా శ్రీనివాస సదనా ॥ న ॥

౨౧ ॥ ప ॥
ండదేవుని లీలలు కోకొల్లలూ
నా, ఎలా వివరింతు ఎన్నరాని మహిమలు
ందవుని వింత, వింత కథలు ఎంతనీ వివరింతు ॥ కొం ॥

చ ॥

ాదవ కుల మాదవుడై కిష్టలీలలే జూపెనూ
ియుగ రక్షణకై శ్రీనివాసుడాయెను ॥ కొం ॥

వ ॥
్ని హంగులు మారినా మన కోసమే
ష్ట శిక్షణ, శ్రిత రక్షణ జేసే వైకుంఠవాసుడూ
ారాయణుడూ, రాముడూ ధాముడూ వరసోముడూ
ల్మింప నలవికాని దేవ దేవుడూ ॥ కొం ॥

7 ॥ ప ॥
స్తెటుల పొగడెద వేంకటరమణా
వ తరగని చవులూరించు నీ నామమే నా సర్వము
ణు శరణు సర్వాంతర్యామి ॥ ని ॥

ప గ్రంథాలు చదువలేదు, వ్యాకరణ చందస్సులు నాకు రావు
ంటాడు నారాయణ శబ్దమే నా తోడు
్వ దోషములున్న మన్నించు దేవా ॥ ని ॥

తిభ కోసము గాదు ప్రభువు నామస్మరణమే నా ధ్యేయము
ఋమారు పలికెదా నీ నామము నారాయణా నమో నారాయణా
వనా, పరమ పురుషా, శ్రీ వేంకటేశా శ్రీనివాసా ॥ ని ॥

3 ॥ ప ॥
డు కొండల స్వామికి ఎన్నెన్ని వేడుకలూ
ంటి నిండుగా వీనుల విందుగా ప్రతిరోజు పండుగలు ॥ ఏ ॥

వ ॥
ుమల వాసము, మహిలో వెలసిన వైకుంఠము
ాటలకందని వైభవమూ మహిమల క్షేత్రము
ందర వనముల నిలయము ఆనంద ఆలయము ॥ ఏ ॥

॥ చ ॥
ర ంగ, రంగ వైభోగముల శ్రీనివాసుని పూజలు
రథ గజ ఖగ శేష వాహనముల ఊరేగింపులు
కలియుగ దేవుని లక్ష్మీనాథుని త్రిశితజన సేవలు ॥ ఏ ॥

౨౨ ॥ ప ॥
సప్త స్వరముల కూడలి స రి గ, మ ప ద, ని స లూ
అవి సంగీతానికి మూలాదారములూ ॥ స ॥

అను ॥
దినకర తేజుని ఉదయారంభము సప్త తురగముల సహకారము
ఏడు వర్ణముల ఇంద్ర ధనస్సు అంబరమున ఎంతో సుందరము॥స॥

చ ॥
సప్త ఋషుల మండలమూ నీల గగనమున స్థిర నిలయమూ
సప్త సంద్రములలో క్షీర సాగరము శ్రీపతి శయనా గారము
సప్త ద్వారముల వైకుంఠము శ్రీహరి నివాసము ॥ సప్త ॥

చ ॥
సప్త గిరుల పైన శ్రీ వేంకటేశుని నిలయము
భక్త జనుల పవిత్రాలయమూ పరమ పావనము
సప్తాక్షరముల వేంకటాచలపతి సర్వ లోకాధిపతీ
సప్త దినములలో శనివారము శ్రీనివాసునికి ప్రధానమూ ॥ సప్త ॥

౦ ॥ ప ॥
య జయ పద్మ నిలయే జలనిధి తనయే
ూహిత శ్రీహరి హృదయే, శాంతిమయే ॥ జ ॥

చ ॥
య, జయ శుభ వరదాయినీ, తాళ గాన వినోదినీ
మర పూజిత అనంత రూపిణీ అమృత వాసినీ

॥ చ ॥
జయ, జయ శ్రితజననీ దు ఖహారిణీ మంగళా కారిణీ
త్రిలోకపావనీ, జగన్మోహినీ సుందర శుభచరణీ
జయ, జయ జయ వరధాయినీ ముకుంద మోహనీ ॥ జ ॥

॥ చ ॥
జయ జయ శ్రీరమణీ, రంజిత భూషణీ
అగణిత గుణ రూపిణీ అజగ జగరక్షక అనంత వాహినీ
జయ, జయ సుగుణ సుభాషిణీ శ్రీనివాస కామినీ ॥ జ ॥

౮౧ ॥ ప॥
సంగీతమూ సకల చరాచర కర్ణాంమృతమూ

భూవలయమే సంగీత లయ మయమూ
శ్రీనివాసుని వరముల జగమూ ॥ సం ॥

॥ చ ॥
సృష్టిలో గనుమూ సంగీత రాగ రసములు పరమాద్భుతమూ
గలగలపారే జల ప్రవాహమూ విస విసలాడును పవన తరంగమూ
హృదయ స్పందనము శిశురోదనము లయబద్ధములే ॥ సం ॥

॥ చ ॥
లయ తప్పిన ప్రకృతి, అలజడుల పాలగును
లయబద్ధ జీవనము మధుర రాగ సమానము
సంగీత హృదయాలకు సర్వము రాగ మయమూ
వితరణ తెలిసిన వారలకిది విదితము ॥ సం॥

౮౨ ॥ ప ॥
గణ గణ మని మ్రోగే గుడి గంటల శబ్దం, గోవిందా
ఝుల్లు ఝుల్లు మని పొంగే నా హృదయం, గోవిందా
కలిగే దేవ దగ న ాగ ం గోవిందా గోవిందా

॥ చ ॥
ఎంతటి ఆనందమానందమా క్షణం గోవిందా !
వదిలేను హృదయం సర్వ కల్మషం, గోవిందా !
తండోప తండాల భక్త బృందాలు గోవిందా గోవిందా ! ॥ ఎం॥

॥ చ ॥
వర్ణించ తరము కాని సుందర భావం గోవిందా !
కాలాలి శాశ్వతం, ఈ క్షణం గోవిందా !
దేవాథిదేవా కరుణించు నన్ను గోవిందా !
కమనీయ రూపా శ్రీ శ్రీనివాసా గోవిందా, గోవిందా ! ॥ గం॥

63 ॥ ప॥
మధురం, మధురం యమునా తీరం, రాధ సమేతం
హరే కృష్ణా హరే కృష్ణా, హరే హరే ॥ మ॥

॥ అను ॥
మధురం మధురం బృందావన మురళీనాదం నందగోపాలం
సుందర రూపం గోపికాప్రియం, మీరా మనోహరం
హరే కృష్ణా హరే కృష్ణా హరే, హరే ॥ మ॥

॥ చ ॥
మధురం, మధురం మధుసూదన రూపం
దేవదేవ పూజితం భజగోవిందం భజగోవిందం రుక్మిణీ ప్రియం
హరే కృష్ణా, హరే కృష్ణా హరే హరే ॥ మ॥

॥ చ ॥
మధురం మదురం విశ్వనాయకం లోకోద్ధారం
పాపనాశకం పాహిముకుందం పరమానందం
హరే కృష్ణా, హరే కృష్ణా హరే, హరే ॥ మ॥

౭4 ॥ ప॥
జయ, జయ శ్రీలక్ష్మీదేవీ భగవతీ
జయ, జయ వందిత చరణీ పద్మావతీ ॥ జ ॥

॥ చ ॥
మాయా రూపిణీ మంగళ కారిణీ
సంపద, వరదాయినీ దేవీ శ్రితజన పోషణీ
చిదానంద రూపిణీ, శ్రీనివాస తరుణీ ॥ జ ॥

॥ చ॥
శుభములకు నీవే దేవీ త్రైలోక జననీ
స్థిరముగ కరుణించుమా శుభ చరణీ
కామిత వరప్రధాయినీ సుగుణాల కల్యాణీ ॥ జ॥

౭౫ ॥ ప॥
అందరికి అమ్మ అలివేలు మంగమ్మా
అవనిలో వెలసిన అరుదైన బంగారు బొమ్మా
అంద చందాలతో మెరిసేటి శృంగార దేవివి నీవేనమ్మా

॥ చ ॥
అమ్మా కరుణా సాగరీ కనికరము జూపవే పరమేశ్వరీ
నీ పదాంబుజములే శరణము, శ్రీహరి హృదయేశ్వరీ
కమల దళాక్షిణీ,కారుణ్య రూపిణీ, కమలేశ మోహినీ ॥ అ॥

॥ చ॥
పరాకు జూపకు, పంకజనయనీ పద్మాసినీ
పలిపరి విధముల వేడుచుంటినీ పావన రూపిణీ
మంగళ ప్రధాయినీ, శుభమయ సువాసినీ
త్రిభువన పూజిత, ప్రియ శ్రీనివాస రమణీ ॥ అం॥

౭౬ ॥ ప॥

హరి హృదయ నిలయే కుంకుమ శోభితాలంకృతే
మంగళ రూపిణీ మందహాసినీ నమోస్తుతే

॥ అను ॥
సకల చరాచర వందిత చరణీ వైకుంఠ రమణీ
అభయానంద అమృతవర్షిణీ అంబుజ వాసినీ
మదుసూధన కామినీ శ్రీనివాస భామినీ
పద్మాసినీ సరబ్రహ్మరూపిణీ నమోస్తుతే ॥ సా॥

॥ చ॥
సర్వలోక పూజిత రమణీయ రూపిణీ
రత్నాలంకారిణి సకల సంపన్న వరదాయినీ
మాధవి మనోహరి శ్రీహరి సుందరీ సదా
నీ పద కమలములకు నమామి నమోనమామి
॥ సర్వ॥

87 ॥ప॥
తనుమనునాయక పరమేశా సర్వలోక జగదీశా
శ్రీగిరివాసా తిరువేంకట కమలేశా శ్రీనివాసా
నమస్తే నమస్తే నమో నారాయణాయణ ॥ మా॥

॥ చ॥
కరుణ నేత్రా కామిత ఫలదాతా కారుణ్య వరదా
అమృత చరితా, అరుణ ప్రకాశ గోవిందా
నమస్తే నమస్తే నమో నారాయణా ॥ మా॥

॥ చ॥
కర్మఫలదా అదర్మ ఖండిత రూపా కలియుగ వరదా
అవతార పురుషా ఆనంద నిలయా అవనిజనాధా
నమస్తే నమస్తే నమో నారాయణాయా ॥ త॥

॥ ప॥
ర్వ చరాచర రక్షకా నమో నమో
కల సద్గుణాభరణా నమో, నమో ॥ సర్వ॥

॥

రుహవాసా వరాహసమీపా శ్రీ వరదాయకా
ర్ణమందిరా ప్రేమ ప్రదాతా శ్రితజన పోషకా
ంర రూపా ఆనంద నిలయా అనంత లోక నాయకా

॥

ావతారా దశముఖ మర్ధనా ధర్మస్థాపకా
హిమాం, పాహిమాం పరమ పావనా
ప రహిత పవిత్ర రూపా పంకజ రమణా ॥ స ॥

॥ ప॥
దే వందే వకుళానందనా కమలవదనా
నామ సజనా, తిరుమల వందన। ధరణీ రమణా

॥

దే వందే వనజాక్షీ సుందరం వసుంధరాదరం
ధ నామ రూపం విశ్వలోకేశ్వరం
ాహ రూపం వరద వేంకటేశ్వరం ॥ వందే॥

॥

దే వందే శ్రీహరి చరణం పాపహరణం
త్రనామ మననం తిరువేంకటేశ దర్శనం
వాహనం కలిరక్షకం కరుణాకర సభరితం
వాసం శ్రితపోషకం పరమేశం ॥ వందే॥

॥ ప॥
రా వేంకట రమణా నీ దయ జూపర కరుణా భరణా

॥చ॥
వేగరారా క్రోవ సమయమిదే దేవా
సిరి వసుధల రాసకేళిలో మము మరిచేవా
కరుణజూప వేడు చుంటిరా తిరుమల దేవా ॥వి॥

॥చ॥
నిత్య కళ్యాణ వైభవా, వేంకట రమణా విమల చరణా
నీరజ మోహనా నిను నమ్మిన వారము కరుణజూపుమా
నిఖిల లోకేశా శ్రితజనపోషా, శ్రీనివాసా ॥వి॥

71 ॥ప॥
హరి నామ మహిమ అనంతమూ
అతీతానందా భరితమూ అందరికి దొరికే ఎనలేని సుఖమూ
శరణం ,శరణం హరి చరణం ॥హ॥

॥చ॥
హరి సన్నిధి ఆనంద నిలయమూ
అభయము లొసగెడి అమృత భాండమూ
హరి నామ మంత్రము నివశమునకు వజ్రకవచము
శరణం, శరణం హరి చరణం ॥హ॥

॥చ॥
హరీ! వేంకటగిరీ! ధరణీ ధరం శ్రితవరదం
వికసిత కమలం, విశ్వనాథం సదానందం!
కోటి సూర్య ప్రకాశం! శుభవరదాయకం!
శరణం శరణం హరిచరణం ॥హ॥

72 ॥ప॥
నా మది నీకంకితము పరమ పురుషా, పరమేశా!
నీ నామామృతమే నా జీవనాధారము సర్వేశా! ॥నా॥

॥ అను॥
నా మదిలోని నీ రూపము మధుర లావణ్య చిత్రము
నీ నామధ్యానమే పరమానంద భరితమూ ॥ నా॥

॥ చ॥
అవతార పురుషా ! ఆది మధ్యాంత రహిత ! శ్రీనివాసా !
ఆనందమే, ఆనందమూ నీ నామధ్యానము తిరుమలేశా
అది మాకే సొంతమూ ఆనంద రూప ! అఖిల లోకేశా ! ॥ నా॥

73 ॥ ప॥
తిరువేంకటాధీశ ! పరమ పురుషా ! తిరుమలేశా !
కరుణించ రావయ్య శ్రీనివాసా ! శ్రితజనపోషా ! ॥ తి॥

॥ చ॥
కోరి వచ్చిన వారికి, కొండంత దయ జూపే పరమానందా
కామితంబు లిచ్చి కాపాడే పాహి ముకుందా !
ఏడుకొండల పై వెలసిన గోవిందా! వెంకటరమణా! గోవిందా! ॥ తి॥

॥ చ॥
ఆనంద నిలయా! ఆదుకోవయ్యా శ్రీ వేంకటేశ్వరా!
అవనిలో వెలసినా ధరణిజ రమణా! శేషాచలేశ్వరా !
అలజడి మనసుకు, అభయము నిచ్చే అంజనాద్రీశ్వరా ॥ తి॥

74 ॥ ప॥
మురళీ మోహన గానం కర్ణామృతమూ
పావన చరితం భజగోవిందం, భజగోవిందం

॥ చ॥
కృష్ణ జననము చెఱలోనా దేవకిదేవుల ఒడిలోనా
పెరిగెను నంద కిషోరుడై వెలెసెను గోకులానా
భజ గోవిందం భజగోవిందం ॥ ము॥

॥ చ ॥
ఆనంద గోపాల గోవిందా । అల్లరి ముద్దుల బాల గోవిందా !
పడతి పూతనను పరిమార్చిన ముకుందా
కాళియ మర్ధనా ! కంసహననా యదువంశానందా
భజగోవిందం ! భజగోవిందం । ॥ ము॥

॥ చ॥
కొంటె, తుంటరి గోపీజన పూజిత ప్రియ ముద్దుల బాలా !
వెన్నదొంగని పేరుగాంచిన వేణు గోపాలా !
జలకమాడే గోపికలకు జ్ఞానమొసగిన చిలిపి మురళీలోలా
భజగోవిందం ! భజగోవిందం ! ॥ ము॥

॥ చ॥
శరణన్న ద్రౌపదికి కరుణతో వలువ లొసగిన భక్తవత్సలా
కొండను గొడుగుగా పట్టిన గోవర్ధనగిరిదారీ
కంస మర్ధనా కరుణా భరణా గోపీరమణ । మురారీ !
భజగోవిందం । భజగోవిందం ! ॥ ము॥

॥ చ॥
పాండవ వందనా! విజయసారథీ ! గీతానాథా । భువన పాలా !
భక్తలోలా ! బృందావన పరిపాలా । జయజయ గోపాలా ।
విశ్వనందనా, మధుసూదనా సుగుణ శీలా
భజగోవిందం భజగోవిందం

75 ॥ ప॥
దేవకీ నందనా రాధికా రమణా
ముగ్ద మోహనా మోహిత చరణా
హరే కృష్ణా । హరే కృష్ణా హరే । హరే ॥ దే ॥

॥ చ॥

మోహన ! రమణీయ భూషణా ! పరమ పావనా !
కృష్ణా ! హరేకృష్ణా ! హరే ! హరే ॥దే॥

ప్రియా ! గిరిధర గోపాలా ! బృందావనలోలా !
ురిపాలా ! గోపీ జన మోహన బాలా
కృష్ణా హరే కృష్ణా హరే హరే

ప॥
జయ వేంకటరమణా ! జయ జయ శ్రిత జన పావనా
ుణా ! శుభ కమల చరణా ! కరుణా భరణా ! ॥జ॥

జయ సర్వ స్వరూపా సర్వేశా
ునేత్రా, విమల సమేతా శ్రీ వేంకటేశా !
ాధా ! విజయరూపా, పాప వినాశా ॥జయ॥

జయ లక్ష్మీరమణా సర్వదు ఖ హరణా
ధామా ! పరమపావనా పరమానంద వదనా
్దనా, ఆర్తత్రాణపరాయణా, శ్రీనివాసా నారాయణా

ప॥
మమే నా తోడు శ్రీ వేంకటేశా !
ఇన చేశాను మనసార శ్రీనివాసా !

ార సాగర భవ బంధ విమోచనా ! భక్త పరంధామా
ేఘశ్యామా ! కారుణ్యధామా ! సన్నుతనామా

॥చ॥
మధురమైన నీ నామ స్మరణం మది పులకించే మలయానిలము
మధుసూధనా । నీ నామ భజన కడలితరంగ పవనమూ
మాదవా నీ నామస్మరణమే ఆనందమూ, పరమానందమూ
గోవిందా గోపాలా గోవిందా, గోపాలా ॥నీ॥

78 ॥ప॥
నమో, నమో ప్రియ వేంకటరమణా
నమో, నమో అంబుజ నేత్ర ఆనంద భూషణా ॥నమో॥

॥చ॥
నమో నమో శ్రీవర । శ్రిత చరణా । ఆనంద వదనా ।
నా మనోనేత్రమున నీ రూపం సదా నిలుపుమా శ్రీరమణా ।
నీరజ నేత్రా। నిరంతర రూపా। దయగనుమా నారాయణా। ॥ న॥

॥చ॥
నమో, నమో శేషశయనా । గరుడ గమనా ।
నా మదిలో నీ నామ జ్యోతి సదా నిలుపుమా
ప్రేమకు నెలవూ నీ సన్నిధి వరముల పెన్నిధి నీవే సుమా
దయ జూపుమా శుభ చరణా శ్రీశ్రీనివాసా । ॥నమో॥

79 ॥ప॥
వందే హరిప్రియే, లక్ష్మీ, పద్మ నివాసినీ ।
ప్రసన్న రూపిణీ । సిరిప్రధాయినీ । పద్మాసినీ ।
వందే జగన్మాతా । సర్వ మంగళా నమో। నమామి। నమామి।

॥చ॥
వందే సర్వలోక శుభదాయినీ । సర్వాలంకారిణీ ।
వరధాయినీ । వసుధ రూపిణీ వరాహ కామినీ ।
వందే అష్టలక్ష్మీ దేవీ కష్ట వినాశినీ నమో, నమామి నమామి

॥చ॥
వందే బ్రహ్మ విష్ణు పరమేశ్వర పూజిత ప్రదాయినీ!
హరి ప్రియ దర్శనీ, ప్రేమ స్వరూపిణీ!
వందే శుభాంశినీ, రత్నాలంకార శ్రీనివాస భామినీ
నమో నమామి నమామీ ॥వం॥

౮౦ ॥ప॥
పాడుతా శ్రీహరీ! నీ పాట నా నోట సూటిగా
వేణు గానమ్మై, రవళి నాదమ్మై రస రాగముగా
కృష్ణా! కృష్ణా! ॥పా॥

॥చ॥
నాట్యమాడుతా రాధనై మయూరినై శ్రీనివాసా!
నీ ఊహలో తేలిపోయెదా తొలి మబ్బు వెలుగులా
పరమానంద నంద ముకుందా, కృష్ణా! కృష్ణా! ॥పా॥

॥చ॥
గీతాలాపన జేసెదా యమున విహారా! మురళీలోలా!
ఆనంద! భక్తపాలా! సుగుణాలవాల నందగోపాలా!
కరుణించరా, దయాసాగరా! త్రిభువనపాలా
కృష్ణా! కృష్ణా! ॥పా॥

౮౧ ॥ప॥
మొఱ వినరా తిరుమల రాయా వేంకట రమణా!
మరి లేరు నీ సరి నీకు నీవే సాటి సంకటహరణా! ॥మొ॥

॥అను॥
మది నిండుగ నీ నామం, మఱులు గొలిపే నీ రూపం
మరి, మరి వేడు చుంటి నీవే నా సర్వం ॥మొ॥

॥చ॥
[illegible]

కలతలు తొలచి కరుణను బ్రోచి కాపాడరారా
అనురాగ రూపా ! అమర చరితా రారా శ్రీవేంకటేశ్వరా ! ॥ మొ॥

8 2 ॥ ప॥
కోలిచేసెద నీ నామస్మరణా శ్రీ లక్ష్మీ రమణా
శ్రితజన శరణా, అంబుజవదనా, అరవింద నయనా ॥ కో॥

॥ చ॥
నా హృదయ జలధిలోన నీ వదన కుసుమం వేంకటేశా!
కమలమ్మై వికసించేనా, నీ నామ సుధారసం, తిరుమలేశా!
మదుర మధుర భావ మనో రంజితం, శ్రీనివాసా ! ॥ కో॥

॥ చ॥
అంతరంగమున అచంచల రూపము నీవే కరుణాభరణా !
నా జన్మకారణా ! నారాయణా ! నమో నారాయణా !
భవబంధ కర్మ విమోచనా నారాయణా నమో నారాయణా! ॥ కో॥

8 3 ॥ ప॥
నీ సమాన మెవరురా దేవాది దేవ శ్రీనివాస వరదా
సదా నందావర భూషణా, రాగ సమ్మోహనా ! ॥ నీ ॥

॥ అను॥
అణువణువున నీవే అవతార పురుషా, అమర పరమేశా !
శరణు శరణు నీ చరణములే గతి శ్రీ వేంకటేశా ! ॥ నీ ॥

॥ చ॥
సకల చరాచర వందిత చరణా, విశ్వనాథా, విమల మోహనా !
సద్గుణ పూజిత కరుణా సాగరా, సుందర వదనా
శరణాగత వత్సల కలియుగదేవా వేంకట రమణా ! ॥ నీ ॥

८४ ॥ ప॥
నీ నామస్మరణం, బహు కమనీయము వేంకటరమణా ।
నా మనమున స్థిరముగ నిలుమా, లక్ష్మీమోహనా । ॥ నీ॥

॥ అను॥
పుడమిలో వెలసిన పుణ్యమూర్తీ ధరణీ నాథా!
నీ కీర్తికొనియాడ నా తరమా తిరుమల రమణా ॥ నీ॥

॥ చ॥
రత్న విభూషణ రమాకాంత మోహనా రవికుల భూషణా ।
నా మదినిండి నీవై రాజిల్లు మధుసూదనా మంగళకర పావనా ।
శరణము శరణము నీ పాద కమలము శ్రీనివాసా తిరుమలేశా॥ నీ॥

८५ ॥ ప॥
నీ నగు మోము దినదినమూ నవ లావణ్యము శ్రీపతీ
నిను గాంచిన గలుగును, సద్భాగ్యము వైకుంఠపతీ
వందనము తిరుమల నిలయా వేంకటాచలపతీ ॥ నీ॥

॥ చ॥
నీ కనులలోని జ్యోతి, మాకందించు నవజీవన స్ఫూర్తి
కటాక్షించు కమలాకరా శ్రీపతీ కారుణ్యమూర్తీ
నీ పదములనే నెఱ నమ్మితి నారాయణ సత్యకీర్తీ ॥ న॥

॥ చ॥
నీ దివ్య దర్శనము అందించు పరమానంద పరమేశా
చింతలను బాపవయ్యా చిద్విలాస, శ్రీనివాసా
శరణు, శరణు నీ సుగుణములను సదా పొగడెద వేంకటేశా ॥ నీ॥

८६ ॥ ప॥
వేడుకొందాము రండి వేంకటేశుని పాదములు
పరమ పావనమైనది తిరుమలవాసుని పాదములు ॥ వే॥

॥ చ॥
ఏడు కొండల పైన, ఎత్తైన మందిరాన, సుందర రూపాన
అందాల వనిలోన, ఆనంద నిలయాన ఆదినారాయణుడై
వరములిచ్చేటి వాసుదేవుని శ్రీ శ్రీనివాసునీ ॥ వే॥

॥ చ॥
నిలువెల్ల సొమ్ములు, నిత్య నూతన కల్యాణ స్వామిని
శంకు, చక్ర, కనక భూషణ, శ్రితవర నాధుని
మందహాసము, మధుర రూపము అట్టహాసముల వేంకటేశుని ॥ వే॥

87 ॥ ప॥
నీ దయ జూపవే, నిరుపమ దయా హృదయే
అమృత నిలయే, సాగర తనయే, ఆది మాహాలక్ష్మీ నీవే ॥ నీ॥

॥ అను॥
శరణంటి నమ్మా శ్రితరంజనీ, నీ చరణాంబుజములనే నమ్మితిని
మధుసూదన మోహినీ, మధుర లావణ్య రూపిణీ
ఆనంద దాయినీ, అమిత వరప్రధాయినీ, కమలవాసినీ ॥ నీ॥

॥ చ॥
చంద్ర సహోదరీ, సుందర రూపిణీ, చక్రధర మోహినీ
కామితంబుల కల్ప వల్లీ కళ్యాణీ, కరుణామయీ
నిన్నే వేడదమమ్మా, మమ్ము కావుమని శ్రీనివాస కామినీ ॥ నీ॥

88 ॥ ప॥
నగు మోముగలవాడా నాగరాజ శయనా, నారాయణా !
సాకేత పురధామ, భక్త పరంధామ, శ్రీ రమణా ! ॥ న॥

॥ చ॥
సర్వలోక సేవిత సప్తాద్రి సుగుణ ధామా !
సమయాన రక్షించు, శ్రీనివాస సార్వభౌమా !

సుందర నామా, శ్రితరాగ సుధామా ॥ న॥

॥చ॥
సామగాన లోలా సద్గుణవర గుణశీలా
సామరస పరిపాలా, వనరుహ మోహనలోలా
సన్నుతించర శ్రితజన సంకట హరణాశ్రీపాలా ॥ న॥

౬౨ ॥ ప॥
శేషాద్రి వైకుంఠ మందిరా, వృషభాద్రి వేంకటేశ్వరా
రాగ రంజిత క్షీరసాగరా, కమలనేత్ర సుందరాంగ ॥ శే॥

॥ అను॥
ఆనందవాసా, అఖిలలోకేశా, భక్త పరమేశా
శ్రితజనపోషా, చిద్విలాసా, ఆదరించు, ఆనందరూపా

॥చ॥
దేహి, దేహి తిరుమలేశ, ప్రసాదించు నీదు ప్రేమ శ్రీనివాసా
పాహి, పాహి కలియుగేశ, కురిపించు నీ దయ కమల ప్రకాశా ॥ శే ॥

౭౦ ॥ ప॥
నా హృదయ సదసులో నీ మధురనామం, వేంకటరమణా
పద్మమై వికశించేనా, సదా పరిమళించేనా, శుభ నామస్మరణం ॥ నా॥

॥ చ ॥
ఏ నాటి పుణ్యఫలమో నా మది నిలిచిన నీ రూపం
జన్మ, జన్మల నా వరం, నిలుపుమా నిరంతరం
నిఖిల లోకేశ, నిత్యానంద, శ్రీనివాసా ॥ నా॥

॥ చ ॥
నీ నామస్మరణం అఖిలం, నిఖిలం, నిర్మలానందం
అందరి సొంతం, అనంతా అమృత భాండం
అందించు నీ ప్రేమ సుధారసం, గోవిందా! గోవిందా ! ॥ నా॥

౨౧ ॥ప॥
ఊగరా ఉయ్యాల నా స్వామీ, సంధ్య వేళా,
మేళ తాళాలతో, లక్ష్మీ లోలా, లోక పరిపాలా ॥ఊ॥

॥చ॥
పిల్లగాలి చల్లగా, నీ మనస్సు తీయగా, వేణుగానలోలా
చిరు ముద్దు మోముతో, చిలకా, గోరింకలా
చిరు నగవు లొలకిస్తూ, తన్మయానంద శీలా శ్రితజనపాలా ॥ ఊ॥

నీ వైభవం మా వేడుక, మధుసూదనా, పరమపావనా
నీ ఆడంబరాలు మాకు సంబరాలు సర్పవాహనా
శ్రీనివాస, చిద్విలాస, దాసదాస వేంకటేశా ! ॥ఊ॥

౨౨ ॥ ప॥
కోరి భజింతును గోవిందా నీ నామము
నిన్నే నమ్మినాను చేయవే నా జన్మ పావనము ॥ కో॥

॥చ॥
హనుమంతుని చిరంజీవిని జేసిన నీ నామము
ధృవుని దృఢముగ నిలిపిన నీ నామము
ద్రౌపదిని కాపాడినట్టి దివ్య నామము
ప్రహ్లాదుని రక్షించిన నీ పవిత్ర నామము ॥ కో॥

॥చ॥
సురముని, నర దేవాది దేవులు ధ్యానించు నీ నామము
శరణన్న వారిని, కరుణించే నీ నామము
ఆనందమయము నీ నామస్మరణము
భక్తుల పాలి, పరమానందము ॥ కో॥

౨౩ ॥ప॥
నిను గన ఎవరి తరము, ఎందు జూచిన అందు నీ రూపము
నీవు లేని దెక్కడ సర్వాంతర్యామీ, శ్రీ వేంకటేశా ॥ ని॥

తలమున నీవే, తటమున నీవే శిఖరాగ్రేశ్వర శ్రీనివాసా
అంబరమున, సాగరమున సకల చరా చరమున నీవే తిరుమలేశా
|| ని||

సుఖ దుఃఖముల వలయము, నీవే, భయ, అభయముల ఆత్మబంధు నీవే
సర్వాంతర స్వరూపుడైన, సర్వేశా, జగన్నివాసా
అందుకో నా వందనాలు, నమ్ముకొన్నాను నీ చరణాలు పరమేశా
|| ని||

౨౪ || ప||
వందనం, వనమున వెలసిన వేంకటేశ్వరా
దశవిధ రూపా పద్మ నాభ, తిరుమలేశ్వరా

||చ||
నాల్గు వేదంబులు వెదకి తెచ్చిన, మత్స్యరూపా !
మందర గిరిని ముదముతో మోసిన కూర్మావతారా !
వసుదని వెదికి తెచ్చిన, వరాహమూర్తి !
ప్రహ్లాదుని రక్షించి, నరసింహుడైన నారాయణా ! ||వం||

||చ||
మూడడుగులలో ముల్లోకాలాక్రమించిన వామనా !
రాచ గర్వమడచిన పరుశురామా !
దశ కంఠుని దునుమాడిన శ్రీ రామా !
గీతా నాథా! గోవర్ధన గోపాలా ! || వం||

|| చ||
భూతదయ వివరించిన బుద్ధ మహాశయా
కలియుగ రక్షక, కల్కిరూప శ్రీనివాసా
శ్రితజన రక్షక, భక్త పోషకా తిరుమలేశా
దండాలు, దండాలు, నీకు శతకోటి దండాలు

౨౫ || ప ||

నా తోడు నీడగా, నిన్ను నేను జేర కోరుతా, శ్రీనివాసా ॥వే॥

॥అను॥
సంకటాలు, ప్రతిఘటించే వేంకటాచలపతీ
జంటగా దీవించు, సర్వదా అల్మేలు మంగపతీ ॥వే॥

॥చ॥
దండాలు అందుకో దండిగా ఆదుకో, ధరణీనాధా
పండు వెన్నలై, పూల జల్లులా పద్మనాభా
పునీత రూప, పుష్కరాగ! ప్రేమజూపు అనంత యోగా ॥దే॥

౨౬ ॥ ప ॥
వెడలెను తిరుమలేశుడు, పురమున తిరుగగ
వేగరండి, కమల కాంతుని కనులార జూడగ ॥వే॥

॥అను॥
శ్రీదేవి, భూదేవి వెంట, భూరి భూషణములతో
నగర మార్గమున ధీర గంభీరుడైన చిరునవ్వుతో ॥వె॥

॥చ॥
మత్త గజములు, మేళ తాళములు ముందు వెడలె
బాజా భజంత్రీలు, భజన బృందాలు వెంట కదిలె
మంత్రస్తోత్రాలు, వేద పారాయణం వీనుల విందుగా ॥వె॥

॥చ॥
భక్త జనుల ముగ్ధహస్తములు, హారతి కర్పూరములు
నీరాజనములు, కదలీ ఫల పుష్పాదులు నీరజాక్షునికి అర్పణములు
స్వీకారములతో భక్త వరదుడై, వైకుంఠ వైభోగములతో ॥వె॥

౨7 ॥ప॥
నీ దయ ఎన్నడు గలుగునో, నాపై శ్రీహరీ!

నే నెరుగజాల నిరుపమ సుగుణాల వాలా! ॥ నీ॥

॥ చ॥
దన కనక కానుకలు నేనివ్వగ లేను ముడుపులు దప్పా
గుడులు గోపురాలు నే కట్టించలేను నీ నామస్మరణ దప్పా
కరుణా నిధీ శరణు వేడుతున్నాను కరుణ జూపమని ॥ నీ॥

॥ చ॥
ఊహాతీతా, హృదయ నివాసా, స్వర్వేశా!
దయ జూపుమా నాపై, శ్రీ వేంకటేశా !
నివే నాకు శరుణు, శరణు శ్రీనివాసా ! ॥ నీ॥

౨౮ ॥ ప॥
నామది నీ సన్నిధిలా మారాలి శ్రీనివాసా
నా చెవిలో నీ నామము మధుర సన్నాయిలా సదా వినబడాలి ॥ నా॥

॥ అను॥
నా కన్నుల వెలుగు నీపై వెలగాలి వేంకటేశా
నా మనసున నీ రూపం, సజీవమై నిలవాలి పరమేశా ॥ నా॥

॥ చ॥
నా తలపులు సద్భావాల సంపుటిగా నిర్మలాకారమై నిలవాలి, నీరజేశా
నా హస్తద్వయము సత్కర్మల అలంభనము కావాలి సర్వేశ. ॥ నా॥

॥ చ॥
నా నుండి స్వాతి ముత్యాలుగా నీ నామ సరళి వెలువడి
పలువురకు వెలుగై, నీ దరిచేరాలి తిరుమల వాసా ॥ నాది॥

౨౯ ॥ ప॥
శ్రీదేవి, నీ కెంతటి పతి దొరికేనమ్మా
హృదయాన పదిలంగ దాచుకొన్న విష్ణు పడతివి నీవమ్మా

॥ అను॥
పదునాల్గు భువనాలేలేటి వైకుంఠ నాథుని శ్రీమతీ
శ్రీహరి హృదయాన జంటగా వెంటనున్న
ఎన్ని నోముల పంట నీది వలపుల రమణీ ॥ శ్రీ ॥

॥ చ॥
వేడుతున్నాము నిన్ను మమ్ము బ్రోవుమని శుభాంగీ
శ్రీనివాసుని సేవ జేసిన చల్లని చేతులతో దీవించమనీ
సకల శుభముల కల్పవల్లీ శరణు వేడితి నిన్నే తల్లీ

1 00 ॥ ప॥
తిరువేంకటాద్రి తిరునామ సుందరా
వర వేంకటగిరి, భూరి భూషణ శ్రీధరా
పరమ రూప దేవదేవా ఆనంద మందిరా। ॥ తి ॥

॥ చ॥
లోక కళ్యాణ! కల్కి రూప। గోవింద నామా
కామితంబులొసగు కారుణ్య మూర్తి!
కరుణించు నా స్వామి కమలాభిరామా। ॥ తి ॥

॥ చ॥
జలధి గంభీర నవనీత రూపా। జలజనాధా!
నీ సన్నిధి సకల వరముల పెన్నిధి కమల నాభా!
కరుణకు నెలవై, కామితములు కరుణించు కరుణానిధీ! ॥ తి ॥

1 01 ॥ ప॥
నమో, నమో ప్రియ తిరుమల గిరి నాయకా
నమో, నమో హరి ముకుంద, భక్తజనపరిపాలకా ॥ నమో॥

॥ చ॥
నమో, నమో, గోవింద, ఆనంద ముకుందా

నమో, నమో ఆబాల గోపాల హృదయారవిందా। ॥ నమో॥

నమో, నమో వైకుంఠ వాసా భక్త హృదయనివాసా, శ్రీనివాసా !
నమో, నమో శ్రితజన పోషా, శుభచరితా శ్రీ వేంకటేశా ॥ నమో॥

102 ॥ ప ॥
విశ్రాంతికి వేళాయెరా స్వామి నిదురపో రావయ్యా
అలసిపోయావు నిలువు కాళ్లపై నిలుచుండి నీవు ॥ వి॥

వేగు జామాయే, వెసులు బాటు లేదాయే, నీకు వేంకటేశా ।
అలసిన నీ కనులు అరుణ వర్ణము దాల్చే అరవింద లోచనా! ॥ వ॥

నా తల్లి శ్రీదేవి తపనతో ఎదురు జూచుచున్నదాయే శ్రీనివాసా ।
అలుక రాకముందే నీ చెలిచెంత జేరుమా జగన్నివాసా ।

॥ చ॥
తొలి కోడి కూయక ముందే కొలువులో జేరాలి
భక్త జనులు వేచియుందురు బారులైతీరి,
భక్తవత్సల । భానుతేజా । భువనపాలా । దయజేయరా ॥ శ్రి॥

103 ॥ ప॥
ఏడుకొండల స్వామి ఎందున్నా నన్నాదు కోరా
ఆదికేశవా, క్షణక్షణం నిన్నే నమ్మితిరా
మది నిండా నిన్నే నిలిపితిరా। గోవింద । గోవిందా ॥ ఏ॥

॥ చ॥
గోవిందా। గోవిందాయని గొంతెత్తి వేడుదు
కరుణాల వాలా! భక్త పరిపాలా। శ్రితజనలోలా !
పాలించరారా, పరమానందలోలా। గోవింద ! గోవిందా ! ॥ ఏ॥

॥చ॥
పరి పరి విధముల తలచెద నీ నామం, నారాయణా।
పలికించు నా స్వామి నీ నామమంత్రం గోవిందా! గోవిందా!
పలుమారు ధ్యానింతు నీ నామం గోవిందా! గోవిందా! ॥ప॥

। 04 ॥ ప॥
నీ దివ్య రూపమునకు నిత్యారాదన జేసెద, శ్రీకారా!
నిత్య మంగళా కారా! నీరజాక్ష! శ్రీవేంకటేశ్వరా! నీకు నిత్య మంగళం!!

॥చ॥
పరమ పురుషా! పద్మనాభా! పుణ్యరూపా । పరమ పావనా!
నీ పాదారవిందములకు, పరమ మంగళం ॥నీ॥

॥చ॥
ఆదికేశవా! అమర రూపా! శ్రీనివాసా! ఈశ్వరేశా!
శేషశైలా। సుందరేశా। నీకు అశేషమంగళం!! ॥నీ॥

॥చ॥
విశ్వరూప! విశ్వదాత। విమల నేత్రా! విజయ వీరా।
సత్యపాల! శాంతిదాతా। నీకు సదా మంగళం!! ॥నీ॥

॥చ॥
మంగళములకు మంగళం, నీ పాదయుగళం
లక్ష్మినివాస। ఆనంద వాస! నీకు అమరమంగళం ॥నీ॥

। 05 ॥ ప॥
హరి ముకుందం, హరి విష్ణుం, హరి ఈశ్వరం
హరి వేంకటేశం, సర్వం హరి మయం విశ్వం ॥హ॥

హరి, హరం భిన్న ఏకత్వం, హరి వినా శంకరం శూన్యం
శివంవినా, విశ్వం శూన్యం, యిదం జగత్ సత్యం ॥హ॥

హరి, హర యోగం సర్వలోకాలంభన మూలం
శివం జీవనాధారం, విష్ణుం ముక్తి దాయకం
శ్రీనివాసం, భుక్తి, ముక్తి, శక్తి ప్రదాయకం ॥హ॥

। ౦౬ ॥ప॥
లాలి గోవిందా ! వైకుంఠ ముకుందా ।
లాలి అచ్యుతా, అరవింద ప్రియ పరమానందా ॥లా॥

లాలి వరాహవరదా వామనా త్రైలోక పావనా
లాలి వృషభాద్రి వందనా । అంజనాగిరి నిలయానంద
లాలి నారాయణా । సకల లోక పారాయణా ॥లా॥

॥చ॥
లాలి శేషాద్రివాసా । పద్మావతీశా, పరమేశా!
లాలి ఆనంద నిలయా । అవతారరూప । అమర పవిత్రా !
లాలి ఆదికేశవా । మాధవా । దేవాదిదేవా ! ॥లా॥

॥చ॥
భక్తాగ్రేసరులు భక్తితో కొలవంగా, ఓ అల్మేలు మంగప్రియా !
భాగవతులు యిరుగడల వింజామరలు వీయంగా శ్రీనివాసా !
భక్తుల కలతలు మరచి చల్లగా నిదురపో రంగరంగా ॥లా॥

। ౦౭ ॥ప॥
మేలు కోవయ్యా శ్రీపతీ, సూర్యోదయ వేళాయే
మేలుకోవయ్యా మంగళాకారా, మేలుకో మమ్మేలుకో ॥మే॥

॥చ॥
దేవాధి దేవులు, సుర మునీంద్రులు, గంధర్వ కిన్నెరలు కోరి
దేవ సన్నిధిలో, సుప్రభాతము పలికేరు, భక్తులు బారులు దీరి
దయానంద నేత్రా, సుందర రూపా కోటి సూర్య ప్రకాశా ॥మే॥

॥చ॥
దేవ నీసన్నిథి కోరి సుప్రభాత మంత్రము శ్రద్ధతో శ్లాఘించేరు
అందుకోవయ్యా, అమరిన అర్ఘ్యపూజాదులు అమర భక్తపాలా!
అలిమేలు మంగ విభుడైన అవతార పురుషా శ్రీనివాసా! ॥మే॥

౹ ౦౮ ॥ప॥
సర్వ మంగళ వేంకటరమణా। సర్వలోక కళ్యాణా।
శుభనామ చరణా। కౌస్తుభా భరణా। కస్తూరి తిలకాలంకృతా
నమో। నమో! ॥స॥

॥చ॥
భూరి భూషణ ధారీ। మురారీ। శంఖచక్రధారీ
భువన మోహనా। భుజంగశయన। గోవర్ధన గిరిధారీ।
నమో। నమో। ॥స॥

సాధు రక్షకా! సద్గుణాకారా। సర్వేశ్వరా। శ్రీనివాసా!
సంకట ఘటిత। సచ్చిదానందా। దశావతారా! కల్కిరూపా।
నమో! నమో। ॥స॥

౹ ౦౨ ॥ ప॥
ముద్దులొలికే కన్నయ్యా। మురళిమోహన గోపయ్య।
చిలిపీ, తుంటరి కృష్ణయ్యా! నీవు నా పాట వినవయ్యా
నా వందనాలు నీకయ్యా!! ॥ము॥

॥చ॥
బాపురే బాలకృష్ణయ్యా। నీ నోట పదునాల్గు భువనాలున్నవయ్యా
ఎంతటి నంగనాచి బాలుడవయ్యా నీవు నంద, నందనా!
జగము నుదరాన దాచి, మూపున మందరగిరి మోసిన ఉద్దండుడు
నీవయ్యా
నా వందనాలు నీకయ్యా! ॥ము॥

॥ చ॥
నవనీత చోరా । భక్త పరిపాలా । దుష్ట విముక్త ! దురితదూరా ।
దుఃఖ నాశకా ! గీత గోవిందా! పాహిముకుందా ! పరమానంద ।
మురళీగాన లోలా । యమునా తీరపాల । గోపబాలా ।
నా వందనాలు నీకయ్యా । ॥ ము॥

। । ౦ ॥ ప॥
జగదోద్ధారా । శ్యామ సుందరా । మురళీ మోహనా !
మమతల రూపా ! లక్ష్మీ మనోహరా ! మదుసూదనా ।
మంగళం ! నీకు సర్వ మంగళం । ॥ జ॥

॥ చ॥
నిత్య కళ్యాణ రూపా । నీరజాక్ష । నిర్మలానంద దాయకా ।
నిఖిల లోకేశ । లోక నాయక ! సర్వ పరిపాలకా !
మంగళం !నీకు సర్వ మంగళం ! ॥ జ॥

॥ చ॥
కల్కి రూపా ! కమల నేత్రా, కార్య విజయా, విఘ్ననాశకా ।
విమల మోహనా । వినత జవాహన ! శ్రీనివాస ! శ్రిత జనరక్షకా !
మంగళం । నీకు సర్వ మంగళం । ॥ జ॥

। । । ॥ ప॥
శ్రీగిరివాసా । తిరువేంకటేశా । తిరుమల వాసా !
శ్రీ దివ్య రూపా ! ఓ పుణ్య పురుషా ! నీకు దివ్య మంగళం ! ॥ శ్రీ॥

॥ అను॥
అలిమేలు మంగా మోహన । ఆదికేశవా, అనాధ రక్షకా
శేషవాహనా, క్లేషనాశకా, నీకు అశేష మంగళం ॥ శ్రీ॥

॥ చ॥
ఓ ముల్లోక నాయకా ! మంగళం నీకు

నీ మందిరం మహిలోన వెలసిన అతి సుందర, ఆనంద నిలయం
వసుధైక సుందరా । శ్రీశ్రీనివాసా నీకు । మంగళం ॥శ్రీ॥

।।2 ॥ప॥
హారతి పట్టండీ శ్రీహరికీ, మంగళ హారతి శ్రీపతికీ
త్రిభువన పాలుడు త్రిలోక సుందరుడు శృంగార పురుషుడు
దృష్టి తగిలేనమ్మా దివ్య మూర్తికీ ॥హా॥

॥చ॥
నుదుట కళ్యాణ తిలకం, కనులు చెదరేటియందం
నిలువెల్ల బంగారం, చిరుహాసవదనం, నిత్య నూతన యవ్వనం
భక్త జనుల దృష్టి, భక్తితో తగిలేను స్వామికి ॥హా॥

॥చ॥
ఉరమున శ్రీదేవి, భూదేవి, ఎంతటి అందగాడమ్మా శ్రీనివాసుడని
అడుగడుగున ప్రతి ఘడియ ఉప్పొంగి పోయేరూ
జగమేలే సుందరుడు మా అయ్యకూ, దృష్టి తగిలేనూ ॥హా॥

।।3 ॥ప॥
హారతి గైకొనవే, అలిమేలు మంగమ్మా! శ్రీనివాసుని అర్ధాంగినీవమ్మా
సర్వాంగ సుందరీ, సకల శుభము లొసగే, రత్న భూషణాలంకారీ
॥హా॥

॥చ॥
కుంకుమార్చనలతో, ఫల, చందన కుసుమాలతో
నారికేళ, నీరాజన సమర్పణములతో
బంగారు వన్నే, సింగార బొమ్మా అందచందాలతో ॥హా॥

॥చ॥
అడిగిన వరము లివ్వమ్మా, నళినాక్షి వరలక్ష్మి నీవమ్మా
తరగని సుఖముల తరుణీ, శ్రీనివాసుని శృంగార రమణీ
నిను కొలిచినవారికి, కొంగు బంగారమేనమ్మా ! ॥హా॥

114 ॥ప॥
వైకుంఠ వాస ! ఓ దివ్య పురుషా ! వేంకటేశ ! నీకు వేద మంగళం
వివిధ రూప! విఘ్నవినాశ! విశ్వనాధ! నీకు సర్వ మంగళం ॥ వై॥

॥ అను॥
కస్తూరి తిలకా, కౌస్తుభ మణిమయ నీకు అమర మంగళం
అరవింద లోచనా, ఆర్తజన భూషణా ! నీకు అనంత మంగళం ॥ వై॥

॥ చ॥
తుంభుర, నారద మునీంద్రుల వేద స్తోత్ర, మంత్ర మంగళం
శ్రీనివాస, శ్రితజనపోషా పాప నాశకా! నీకు పరమ మంగళం ॥ వై॥

115 ॥ ప॥
వనసుందరీ పుష్పమా, నీకు నా నీరాంజలి గైకొనుమా
పునితమైన నీ జీవితం సేవకే అర్పితం తెలుసు కొనుమా
అల్పాయువున, నీవన్నీ త్యాగాలే, ధన్య వాదాలు ప్రియతమా ॥ వ॥

॥ చ॥
కుసుమ సుందరీ, వెదజల్లు నీ సువాసన, మనోరంజకం
మరి, మరి నయనానందకరం, సార్థకం నీ పవిత్ర జీవితం
మనస్సు రంజించు మాదవి, మందార, గులాబీల, అందం
యింతుల మనసుదోచే బంతి, చేమంతి, యితరులకే నీవంకితం ॥వ॥

॥ చ॥
పుష్పరాజమా నీవు లేని పూజ యిలలో లేదు సుమా
రత్న భూషణములెన్ని యున్నా, రామునికి నీయలంకారమే మిన్న కొమ్మా
మల్లెలు, మొల్లలు మాధవుని తోమాల తొంగుల సరములమ్మా
నీవు జేసిన పుణ్యము నీ కంతటి భాగ్యము కలిగేనమ్మా ॥ వ ॥

॥ చ ॥
పంకమున బుట్టిన పద్మమా, నీది లక్ష్మీ నిలయమమ్మా
శ్రీనివాసుని కర కమలమ్మై కులుకులు విరాజిల్లుతున్నావు గదమ్మా
అణువణువు పుణ్య కార్యాలకే మీ జీవితం అంకితం
అందరికి దొరకని తరుణం అందుకో నా వందనం ॥ వ ॥

116 ॥ ప॥
నీల మేఘశ్యామా! రఘు రామా! రవికుల సోమా!
సుందర నామా! సీతా రామ! రామా! ॥ నీ॥

॥ అను॥
కౌసల్య రామా! కౌస్తుభసోమ! కోదండ రామా!
కామితంబులు తీర్చేటి కారుణ్య కైవల్య ధామా!
సుందరనామా! సీతారామ! రామా! ॥ నీ॥

॥ చ॥
పితృ పాలక రామా! వరభక్త హనుమంత ప్రేమాభిరామా!
సత్యవాక్య పరిపాలా! సకల సద్గుణాభిరామా!
సుందర నామా! సీతారామ! రామా! ॥ నీ॥

117 ॥ ప॥
జోలపాట పాడేదా, జోజో ముకుందా! భక్త గోవిందా!
జాగు జేయకా నిదుర పో నిర్మలానందా! పాహిముకుందా! ॥ జో॥

పాలించే దేవదేవ నీకు లాలి పాట పాడెదా
త్రిభువనేశా! వేంకటేశ! శేషశైలవాసా! శ్రీనివాసా!
జోజో! నా స్వామి జగమేలే చిద్విలాసా! ॥ జో॥

వరాహదేవా! వసుధజ సుందరా! వృషభాద్రి వనరుహేశా!
అవనిలో వెలసిన ఆదినారాయణా! ఆదమరచి నిదురపో!
తిరుమలేశా
కలియుగాన, కనికరించిన కమల హృదయేశా! ॥ జో॥

| | ౮ ||ప||

కమల వాసినీ, కమల నయనీ ! నీ వాలు కనులతో
వైకుంఠవాసుని, మరిపించి, మురిపించి ప్రేమతో
హృదయాన నిలిచిన శ్రీదేవీ నీకు నా జేజేలూ ! ||క||

||చ||

శ్రీనివాస కామినీ! సమస్త కార్య ప్రదాయినీ! పరమ పావనీ !
శుభ చింతామణీ ! మణిమయ శుభ చరణీ !
మదుసూదన భామినీ! రక్షించుమా భవ భయ
హారిణీ ! నీకు నా జే జేలు ! ||క||

||చ||

జగమేలు జననీ ! జయకల్పవల్లీ ! మధుర మంజులభాషిణీ
నివేదించుమా, మాధవునికి, మమ్ము గావుమని
కలిమి తరుణీ ! సిరి సింగారీ ! హరి మోహినీ !
ఆదిలక్ష్మి వయిన ! అమర రూపిణీ నీకు నా జేజేలు ! ||క||

| | ౯ ||ప||

తిరుమల కొండపై నెలకొన్న, తిరుమలేశ్వరా !
నీ తిరునామం పలు మారు జపింతురా వేంకటేశ్వరా ! ||తి||

||చ||

కొండపై నీవున్నావు సప్తగిరి శ్రీనివాసా !
కొండ దిగువ నేనున్నా కోరికోరి మనసార నిన్నేకొలుతు వేంకటేశా!
కరుణతో నీ దయ జూపు నాపై జగదీశా ! ||తి||

జన్మ, జన్మలకు నిన్నే కొలుతు, ఆ జన్మపావనా !
నిన్ను కొలిచే పుణ్యమే ఆనంద జీవనం, అవనిజ మోహనా !
సన్నుతా ! సత్వరము సన్నుతించి వేడుతా సర్వవాహనా ! ||తి||

| ౨౦ ||ప||

ఎందులకు నీకీ తామసమూ వెంకటరమణా !

ఏవశము గాదా మది, విషయము దెలియక ॥ఎం॥

॥అను॥
సరసిజ నయనా ! సరసిజ సరసన! సరస సల్లాపములలో
సంకటములు విన సమ్మతి లేదా, సరస వినోదా! శ్రీనివాసా!॥ఎం॥

॥చ॥
సంకట హరుడవని పేరుగాంచిన వేంకటరమణా !
సకలము నీవని సతతము నమ్మితి సద్గుణ చరణా
సకల చరాచర, చక్ర భ్రమణము నీవేగదా చక్రధారణా ॥ఎం॥

। ౨౧ । ॥ప॥
వేడుకొంటి వేగ నన్ను బ్రోవ కోరుకొంటి వేంకటేశా !
సాగి రావా కోర్కె దీర్చ కలిలో కొలువైన కోనేటి రాయా ! ॥వే॥

॥చ॥
మధువు వంటి నీ నామం, మది నిండా నింపుకొంటిరా !
మాదవా! మధుసూదనా! మమతతో మన్నించరారా ! ॥వే॥

॥చ॥
మాటిమాటికీ నన్ను బ్రోవమంటిరా కోటి దండాలు నీకే నంటిరా
జాగు చేయకా, బాట నీపై ధాటిగా దారి జూపరా ! ॥వే॥

। ౨౨ ॥ప॥
శరణు శరణంటి కలువ రేకుల వంటి విశాల నయనా!
నీ పాద పద్మములనే నమ్మి వుంటి పద్మజ రమణా ! ॥శ॥

కరుణకు నెలవైన కారుణ్య ధామా ! నీల మేఘశ్యామా !
నీ ప్రేమ మాపై సదా ప్రసాదించుమా పరంధామా ! ॥శ॥

దేహి, దేహి పరమ పావనా ! దయ జూపు చంద్ర వదనా!
నీ నామ స్మరణం నా జీవము రాజీవలోచనా !

నిన్ను కోరిన నన్ను బ్రోవుమా! సదానంద జీవనా! ॥శ॥

। 23 ॥ ప ॥
కొండపైన దేవుడా! గోవిందా!
నీ కొలువు జూడవచ్చాము గోవిందా!
మాకు కొదువ జేయకు గోవిందా!
మమ్మాదుకొనే దేవరా, గోవిందా! ॥ కొ॥

॥చ॥
మెట్టు, మెట్టుకు గోవిందా
మ్రొక్కుకొంటూ వచ్చాము గోవిందా
మ్రొక్కులన్ని దీర్చరా, గోవిందా
మది నిండా నమ్మాము గోవిందా ॥ కొ॥

॥చ॥
నీ హంగులన్నీ జూచాము గోవిందా,
మాగుండెలన్ని పొంగాయి గోవిందా,
కష్టాలు మరిచాము గోవిందా
మా కనువిందు, జరిగింది గోవిందా ॥ కొ॥

॥చ॥
శ్రీనివాసుడవు నీవు గోవిందా,
మాకు సిరులిచ్చి పంపు గోవిందా,
యిలలోన వెలసిన కలికాల స్వామి గోవిందా,
మమ్ము కలకాల మాదుకో గోవిందా ॥ కొ॥

। 24 ॥ ప॥
ఆనందవాస! అమర రూపా! అరవింద లోచన గోవిందా!
అండదండ కోదండ, ఏడుకొండల గోవిందా! ॥ ఆ॥

॥చ॥
ముక్కోటి దేవతలు మ్రొక్కులందు కొనే ముకుందా!
నామొక్కులుముదముతో దీర్చుమా పరమానందా! ॥ ఆ॥

||చ||
భక్తితో కొలిచిన భరణాలొసగేటి భవ్య రూపా
భవపెన్నిధి కోరుతున్నా కరుణించు మా భాగ్యనాదా ||అ||

| ౨౫ || ప||
చిరునగవు చిందించే శ్రీనివాసా |
చిత్తమున సిరిని నిలిపిన తిరుమలేశా |
చిత్తమున నిన్నే నమ్మితి, చిత్తగించరా చిద్విలాసా | ||చి||

రమ్యహేమాంబర ధారీ
వజ్ర, వైఢూర్యాల, రమణీయ సుందరా,
కాంచనాభరణా, తోమాల, పూమాల స్వామి నీవురా
నా మనసార పూజింతు నిన్ను రా ||చి||

||చ||
కామితంబులు దీర్చేటి కారుణ్య ధామా |
కరి రాజ వరదా ! కమల నాభాశ్యామా |
కొసరి, కొసరి వేడుతున్నా, నాకోర్కె దీర్చుమా |
కోనేటి దరిలోన కొలువైన కోదండ రామా | ||చి||

| ౨౬ || ప||
శ్రీనివాస కోవెలలో నిత్య కళ్యాణ వైభోగమూ !
చింతలకు దూరమూ తిరుమల పుణ్య స్థానమూ !
వనరూహ వైభవమూ కలియుగ వైకుంఠమూ ||శ్రీ||

శ్రీ విష్ణువు, వేంకటేశుడు శ్రితులకు స్వామి అల్మేలు మంగ విభుడూ
వసుదలో వర్ధిల్లు విశ్వమూర్తి, పావన రూపుడు పరమేశ్వరడు
తిరుమల, తిరుపతి క్షేత్రమును పాలించు దేవ, దేవుడూ ||శ్రీ||

||చ||
కోరుకొన్న వారికీ, కోరిన రూపముల వాడు, కల్కి దేవుడూ
తలచిన వరము లొసగే తిరుమల సుందరుడు పద్మనేత్రుడూ

ఆనంద రూపుడూ, అమిత గుణధాముడూ ఆపద్బాంధవుడూ ॥ శ్రీ॥

। 27 ॥ ప॥
కొండలపై కొలువైన కొండదేవరా నిన్ను
కోరి వచ్చాము కరుణ జూపరా । ఓ వేంకటేశ్వరా । ॥ కొం॥

॥ అను॥
కలిమి నాధుడైన కమల నాభా ! ఓ కమలనాభా !
కరుణతో మమ్మేలు దివ్య తేజా । తిరుమల నాధా ! ॥ కొం॥

॥ చ॥
మిట్ట పల్లాలు దాటు కొంటూ నీయండ జేరాముురా
కష్టాలు తొలగించి ఖుష్టాలు కరుణించరా
కామితంబులకు నీ సన్నిధి కల్పవృక్షమై నిలిచెరా
కలికాలస్వామీ కలకాలం కాపాడరా ॥ కొం॥

। 28 ॥ ప ॥
వందే జగన్మాతా । ప్రసన్న లక్ష్మీ భక్త వరప్రధాయినీ ।
దేవీ నమో, నమో నారాయణీ ! ॥ వం॥

॥ చ॥
వందే పద్మాసినీ, జగన్మోహినీ
విష్ణు వక్షస్థల వాసినీ, సర్వ మంగళాకారిణీ
దేవి నమో, నమో నారాయణీ । ॥ వం॥

॥ చ॥
॥ వందే సర్వ దోష హరిణీ । శ్రీనివాసకామినీ ।
సర్వ సుఖ ప్రధాయినీ । దుఃఖనాశినీ ।
విమల రూపిణీ । విశ్వ పూజిత విష్ణు తేజస్వినీ ।
దేవీ ! నమో । నమో నారాయణీ । ॥ వం॥

॥ చ॥
వందే ముకుంద మనోహరి ! సహస్ర నామ సుందరీ
అష్టలక్ష్మీ రూపిణీ, సర్వజ్ఞే, సర్వంతర్యామినీ
సర్వ లోకపూజిత సుకుమారీ శుభాంగినీ !
దేవీ నమో ! నమో నారాయణీ ! ॥ వం॥

। ౨౯ ॥ ప॥
తామసము జేయకు తిరుమలేశా
తపన పడువారలకు తత్వస్వరూపా ।
తరలి వచ్చి తరింప జేయరా శ్రీమద్వేంకటేశా । ॥ తా॥

॥ చ॥
పావన రూపా పలువిధముల పలికెద నీ నామమూ
పలుమార్లు తలచెద నీ సుందర రూపమూ
పొందుగా నన్నందుకొనుమా, పన్నగ శయనా ॥ తా ॥

॥ చ॥
మదిలో నిన్నే తలచి, మరిమరి వేడుతున్నాను
మరిజేయకు జాలము, మధుసూదనా ।
దయ జూపుమా, కనక భూషణా ! శ్రీనివాసా ! ॥ తా॥

। ౩౦ ॥ ప॥
జయ, జయ రామా ! జయ రఘు రామా ।
జయ రఘు వంశోద్ధామా ! శ్రీరామా !
జయ రవికుల ప్రకాశా ! కౌసల్య రామా ! ॥ జ॥

॥ చ॥
జయ, జయ సర్వ సంరక్షక ధర్మ స్థాపన దశరద రామా ।
జయ కోదండ రామ ! జానకీ కళ్యాణ శ్యామా !
జయ పితృపాలక ! వినమ్రత విజయ శ్రీరామా ॥ జ॥

॥ ॥

జయ, జయ పవన కుమార భక్త హనుమంత ప్రియరామా

జయ సేతు బంధన రామా । అసుర కులనాశక రామా ।

జయ రావణమర్దన । భక్త విభూషణ పూజిత రామా !

॥ చ॥

జయ, జయ పట్టాభి రామా । పతిత పావన సుగుణాభిరాం

జయ సత్య పరిపాల, దర్మ భూషణ, దయానంద రామా ।

జయ మంగళ సీతా రామా । శ్రితజన పోషక శ్రీరామా !

। 3 । ॥ ప॥

నమో శ్రీధరా। శుభకరా। కరకమల శంఖ, చక్రధరా ।

వసుధ మోహిత వరాహ సుందరా। వన రాజ వేంకటేశ్వరా

॥ అను॥

నమో వకుళా నందనా, భ్రష్టఖండనా, భక్తజననందనా

భవ భయ హరణా, భక్త పరిపాలక, ముక్తి కారణా

॥ చ॥

నమో దేవ ముకుందా మురళిమోహనా

మోహిత శరణా శ్రితజన వందితరూపా

కరుణాకరా, శ్రీనివాస కృపాకరా జలధి గంభీరాకారా !

। 32 ॥ ప ॥

దయగనుమా దయా సాగర ! దాశరథీ ! కృపానిదీ ।

దయతో దరిజేర్చుమా వేంకటగిరి ! దయానిధీ !

॥ అను॥

పరమేశా । నిన్నే నమ్మితి పరమ పురుషా !

పరాకు చేయక, చిరాకు చెందక నీ చెంత జేర్చరా శ్రీనివాసా

॥ చ॥
ఆలకించరా అవనిజపాలా, అశేష సుగుణాశీలా
శ్రితజనలోలా, భక్త పరిపాల, వినోదలోలా ॥ ద॥

। 33 ॥ ప॥
పంతమేల దేవా నన్ను బ్రోవా, ప్రేమతోడ అడుగుతున్నాను
జాలమేల జేసేవని, ఓ సనాతనా, శ్రీనివాస సుందరా ॥ ప॥

॥ అను॥
వరముల వరదా, వసుధా రమణా । రాదా మోహనా ।
శ్రితజన పాలక ఓ వేంకట రమణా ।
జన రంజింత, జనార్ధనా, భక్తజన పోషణా ॥ పం॥

॥ చ॥
హరిహరీ ! శ్రీహరి । మురహరి । గోవిందా ।
సురుచిర, సుస్థిర సిరి । కలివరద గోవిందా ।
సుర, ముని, నర గణ పూజిత గోవిందా ! ॥ పం॥

। 34 ॥ ప॥
హే కృష్ణా । కృపాగిటీ యాదవ కుల బాలా ।
మాదవా! మదు సూదనా । మదురా నగర పరిపాలా ।
పాహిమాం, పాహిమాం రాదా రమణ గోపాలా ! ॥ హే॥

॥ చ॥
హే వేణుగాన లోలా । యమునా వీరవిహారా ।
యదునందనా ! గోపీ ప్రియ హృదయ చోరా !
పాహిమాం, పాహిమాం రాధా రమణగోపాలా ! ॥ హే॥

॥ చ॥
హే మురళిమోహనా ! గీత గోవింద పావనా !
పార్ధ వందితా, పాండవ ప్రియ పరమానందా ।

పద్మ భూషిత పంకజ రమణా భక్త రంజనా ।
పాహిమాం, పాహిమాం రాధా రమణ గోపాలా ॥ హే॥

। 35 ॥ ప॥
మకరంద మందస్మిత పారిజాత వదనా ।
కోటి, కోటి సూర్య ప్రకాశ తేజ పుంజమా ।
బ్రోవుమా శ్రీహరీ । మమ్ము బ్రోవుమా । ॥ మ॥

॥ చ॥
మానినీ హృదయచోర ! మధుర మనోహరా ।
తిరు నామాంకిత, తిరుమలేశ్వరా, సొగసుల సుందరా ।
వలపుల రాగ వేంకటేశ్వరా, ఓ వేంకటేశ్వరా ! ॥ మ॥

॥ చ॥
సకలలోక సర్వేశ్వరా । సరళ హృదయ దయాసాగరా ।
సర్వము నీవేనని నమ్మిన మమ్ము వమ్ము జేయకురా ।
మమ్ము బ్రోవ సరగున రారా శ్రీనివాస! సద్గుణాకారా । ॥ మ॥

। 36 ॥ ప॥
అలిమేలు మంగకు, అవనిలో వెలసిన ఆదిలక్ష్మికి
ఆరని హారతి కర్పూర మంగళం, మంగళం

॥ చ॥
కమలాన బుట్టిన కమలాక్షికి కర కమల దేవికీ
కమల నాభుని దేవేరికీ దివ్య మంగళం
కరుణ జూపె కన్నతల్లికి, సకలశుభ మంగళం ॥ అ॥

॥ చ॥
శ్రీనివాసుని ఎదన అందాలు చిందించే లక్ష్మీదేవికి
నిత్య నూతన వదువు సిరి విరిబోణికి, విమల మంగళం
వందనాలందుకొని, వరములొసెగె వరలక్ష్మికి, విజయ మంగళం
॥ అ॥

॥ చి॥

చిన్ని, చిన్ని కిష్టయ్య ! చిన్నారి కిష్టయ్య !
ముద్దు మురిపాల చిలిపి చేష్టల చిన్నయ్య !
కనులవిందు కన్నయ్య, కల్ల కపటము లేని నంద కిశోరుడవు
నీవయ్యా ! ॥ చి॥

॥ చ ॥
అల్లరి, చిల్లర బాలుడు నీవయ్యా మురళీమోహనా !
పాలు, పెరుగు, వెన్నదొంగా, పట్టు దొరకని కొంటెక్రిష్ణా !
అత్త కోడండ్ల నడుమ ఆరడి లేపే తుంటరి కృష్ణా ! ॥ చి॥

॥ చ॥
పాహి, పాహి యని వేడితే పదిలంగా కాపాడే పార్థవందనా !
దివ్య గీతను బోధించిన, భక్త దాసాను దాసా ద్వారకావాసా !
మురళి గాన ప్రేమ మందిరా, అవతార శ్రీనివాసా ! ॥ చి॥

। 38 ॥ ప॥
వసుధా మోహన, వరమివ్వరా వరభూషణా !
శ్రితజన కరుణా భరణా ! వేంకటరమణా ! ॥ వ॥

॥ చ॥
వనమును వైకుంఠము జేసిన వరాహ వరదానందా
జనమునకు జనార్ధనుడైన, త్రిజగన్నాథ గోవిందా !
వనరుహముల నడుమ వెలిగే పరమానందా ! ॥ వ॥

॥ చ॥
కొండల నడుమ కోనల దరిలోన, శ్రీరమణా !
సుందర వనమాలీ, నారాయణా శ్రిత పారాయణా !
ఎల్లవేళల నవవసంతమై రాజిల్లు శ్రిత చరణా !
రమణీయ సుందర, వర శ్రీనివాస రమణా ! పద్మ
భూషిత పంకజ రమణా భక్త రంజనా !
పాహిమాం, పాహిమాం రాదా రమణ గోపాలా ॥ హే॥

| ౩౯ || ప||

ప్రభాత సమయాన ప్రభో వేంకటేశా, శ్రీ శీనివాసా,
సుప్రభాత మంత్రాలతో వనము వైకుంఠమాయే,
ఆనందమానందమాయే పాపవినాశా గోవిందా || ప్ర||

| ||

[illegible],
మంత్ర మహోత్సవములు, వాహనజ్ఞ వైభోగముల ఆనందవాసా,
ఆనంద మానందమాయే అవినాశా గోవిందా || ప్ర||

||చ||

భోగ భాగ్యములకు నీ స్థలము సుస్థిరము శ్రీరమణా,
నిత్య నైవేద్యముల, తండోప తండాల భక్త బృందాలు,
నిత్యకళ్యాణేశ్వరా, వైకుంఠ సుందరా శ్రీమన్నారాయణా,
ఆనంద మానందమాయే పాపవినాశా గోవిందా || ప్ర||

| ౪౦ || న||

నల్ల నల్లనివాడు మూడు రేఖల నామాలవాడు,
చిరుముద్దు మోముగల వర గోవిందుడు || నల్ల||

||చ||

నాల్గు చేతుల నారాయణుడు, శంఖ, చక్రముల వాడు
ఆర్తులకు, అభయమిచ్చేటి ఆప్తనాదుడూ
వాడే తిరుమలవాసుడు, వర గోవిందుడూ || నల్ల||

||చ||

పట్టు పీతాంబరములు, రత్న భూషణముల అలంకారములవాడు
పూలమాలలు, కస్తూరి చందనము ప్రియాతి ప్రియమైనవాడు
లక్ష్మీ హృదయ వాసుడు, ప్రేమ స్వరూపుడు వర గోవిందుడు || న||

||చ||

తిరుమల జేరిన వైకుంఠ నాధుడు, వైభవములవాడు

గరుడ వాహనుడు, పాముచుట్ట పై పవ్వళించిన వాడు
పాహి, పాహియని వేడితే పరుగెట్టి కాపాడుతాడు వర గోవిందుడు
॥ న॥

। 4 । ॥ ప॥
అందరికి తోడు హరి ధ్యానమూ, పరమోత్తమమూ,
జీవిత గమనానికీ, సాదర సోపానమూ ॥ అం॥

॥ చ॥
హరియను రెండుక్షరముల నామ స్మరణము
మనలను జేయును పరమ పావనము, నిజమూ
ప్రగతికి, మానవ జగతికి కలుగును సాదర జీవనమూ ॥ అం॥

॥ చ॥
ఎన్నో జన్మల పుణ్య ఫలము, ఈ మానవ జన్మమూ
హరి నామస్మరణచే తరింప జేయుము జన్మసఫలమూ
ఆలసించిన దొరకని అవకాశము శ్రీహరి స్మరణము ॥ అం॥

। 42 ॥ ప॥
వేద వేదాంత సంభూత వేంకటేశా వైకుంఠ వాసా।
భక్త జన సంరక్షణ చతుర అవతార పురుషా।
తిరుమలేశా, వందే తిరుమలేశా వందే తిరుమలేశా। ॥ వే॥

॥ చ॥
జగదోద్ధారా, త్రిజగద్రక్షకా। కీర్తి కిరీటా పరమేశా।
కోటి సూర్యకిరణ తేజ వికాసా। శ్రీనివాసా।
దుఃఖ హర ఆనంద ప్రదాతా, పాప వినాశా,
తిరుమలేశా వందే తిరుమలేశా ॥ వే॥

॥ చ॥
శాంతి సంకేత। ప్రసన్న రూప। జగదీశా।
ప్రజ్వలిత, లలిత తేజస్వి లక్ష్మీ సమేతా
సుదర్శన। సువర్ణ భూషణ సుందరేశా।

భవధాత, విదాత, భయభంజన, భక్తరంజన శ్రీనివాసా ! ॥ వే॥

। 43 ॥ ప॥
వేణుగానలోలం ! వినోదం ! కృష్ణ ! మోహనం !
పరాత్పరం । పరమ పురుషం । పరమేశ్వరం ।
పతిత పావనం, పన్నగ శయనం భజరే భగవన్నామస్మరణం ॥ వే॥

॥ చ॥
పాప నాశనం, పంకజ నాభం భక్త రక్షకం
విమల స్వరూపం, కామ హరణం । కార్యసాధకం,
కమలభవ పూజితం, సర్వ సుఖప్రదం-భజరే భగవన్నామ స్మరణం ॥ వే॥

॥ చ॥
శ్రీనివాస శరణం, సర్వ దుఃఖహరణం,
సదా సర్వేశ చింతనం, సర్వజన శుభ వాంఛితం
సచ్చిదానందం, సత్సాంగత్యం యిదం సత్యం ,
భజరే భగవన్నామ స్మరణం ॥ వే॥

। 44 ॥ ప॥
వందనాలు, వందనాలు వేంకన్నా వకుళ నందనా ।
(నీవు) చందనాలు పూసుకొనే నల్ల నారాయణా, నల్లనారాయణా
॥ వం॥

॥ చ॥
తాళాలు, తందనాలు, పెండ్లిండ్ల వైభవాలు నిత్యనూతనాలు
మాపాలి ఆనంద దృశ్యాలూ, సాకార రూపా శ్రీనివాసా ।
అడవిలో వెలసిన ఆనంద నిలయాన లక్ష్మీరమణా । ॥ వం॥

॥ చ॥
కలిమి నీ తోడున్నది, మాయమ్మా అలిమేలుమంగా !
నీ చెలిమి, నీ ప్రేమా మాకివ్వు మమ్మేలే రంగరంగా ।
నమ్మినోళ్ల । దిక్కు నీవే నిర్మలాంగా । నిర్మలాంగా । ॥ వం॥

145 ॥ప॥
లక్ష్మీవల్లభా, ఆదరించి వేగరారా తిరుమలేశా ।
ఆనంద రూపా ! అతిశయ కలియుగ దేవా । వేంకటేశా ।   ॥అ॥

॥చ॥
[illegible]
పాపులను [illegible] దొరా, [illegible]
శరణు, శరణు శ్రీమద్వెంకట శ్రీనివాస రమణా   ॥అ॥

॥చ॥
అతులిత సద్గుణా, అనిమేషనేత్రా ఆనంద దాతా
అహర్నిశము నిన్నే నమ్మితి సమ్మతితో దరిజేర్చరా
శ్రీవరా । కరుణాకారా । శ్రిత రక్షక సుగుణాకరా ।   ॥అ॥

146 ॥ప॥
శ్రీ రమణా శ్రిత [illegible] కరుణా
పర [illegible] నను బ్రోవ [illegible] ఆనంద సదనా! ॥శ్రీ॥

॥అను॥
సప్త స్వరంబుల పదములు పాడెదను గ్రహించుమయా
స్వామి సన్నిధిలో సమిధనై వెలుగ నీ దయ జూపుమా   ॥శ్రీ॥

॥చ॥
మురళీ మోహనా । మోహిత శరణా । గోపీ రమణా । నీ
మురళి నాదములో రాగమై పలుక సమ్మతించుమా మధుసూదనా
శ్రీహరి నీ దయను బొంద జూపవా దారి ఓ మురారీ   ॥శ్రీ॥

147 ॥ప॥
వినరా వేంకటరమణా, సద్గుణ శరణా, నను బ్రోవ నిను వేడుతున్నా
వినతజ వాహనా, ప్రసన్న వదనా, విమల మోహనా   ॥వి॥

॥చ॥
కరుణామయ హృదయా । కమలా భరణా శ్రీ రమణా
కరుణ జూపవేడెద కారుణ్య సదనా సప్తగిరి మోహనా
కరుణాలయ నిలయా, కమనీయ హృదయా ॥ పి॥

॥చ॥
నిర్మల వదనా ! నీరజనయనా । నిజముగ నిన్నే వేడుతున్నా
నిత్యారాదనతో । నిరతము నమ్మిన, నను బ్రోవుమా
నిత్య మంగళాకార । శ్రీనివాసా । తిరుమలేశా । శ్రీ వేంకటేశా ॥ పి॥

। 48 ॥ ప॥
చిరుచిరు నవ్వుల వైకుంఠవాసా, కలియుగదేవా
శ్రీపతివైన, శ్రితజనప్రియా, శ్రీశ్రీనివాసా
చిత్తము నీ కర్పితము, నిరంతరము నీస్మరణేరా ॥ చి॥

॥చ॥
మిల, మిల మెరిసె నీ కన్నులు మాకు వెన్నెలై కురవాలి,
కళ, కళ లాడే నీ రూపము కలకాలం మదిలో వర్ధిల్లాలి,
నవ, నవలాడే వదనారవిందం, నాజీవితాన్ని నందన వనముచేయాలి

॥చ॥
తీయ తీయని నీ పేరులో తరగని ప్రేముంది తిరుమలేశా,
పేరు పేరునా ఆనంద ముంది, ఓ దివ్యరూపా ! శ్రీవేంకటేశా !
మంగళ వరదా నీకు మంగళం, శుభ మంగళం ॥ చి॥

। 49 ॥ ప॥
ఏడు కొండల పైన ఎగువ తిరుపతి శ్రీనివాసా !
సింగారమొలికె వెలుగొన్న లక్ష్మీనివాసా ! శ్రీ వేంకటేశా !
చల్లని వెన్నెల తరగని వెలుగు, మాకు ఒసగించుమా తిరుమలేశా
॥ ప॥

॥చ॥
బంగరు గుడిలో రంగు రంగుల రత్నాల శృంగార రూపా !

భక్త జనుల ఆనంద వాస, సుందర కృపాకర శ్రేష్ఠా !
వైకుంఠ వైభోగ భృంగా। భూరమణీ సుందరాంగా ! ॥ప॥

॥చ॥
ముసి, ముసి నవ్వుల సవ్వడి, మువ్వల రవళీ,
మధువులొలికే నీ మనసూ మదురసభర రవళి
మాధవా। నీ నిలయం, అనురాగ నిధీ
మదుసూదనా ! నీ సన్నిధి భక్తుల పాలిట పెన్నిధీ ॥ప॥

। ౫౦ ॥ప॥
వినరే వేంకటేశుని నామము వీనుల విందైన గానమూ
అమృత పానము, శృతిలయల మమతాను రాగమూ
శృంగార రూపమూ , వర్ణనాతీతమూ ॥వి॥

॥చ॥
కనరే విమల కాంతుని రూపమూ, పాప రహితమూ
కరుణ జూపేటి విశ్వనాదుని పాదారవిందమూ
కనక భూషణముల కమలేశుని అందమూ ॥వి॥

॥చ॥
వేడరే శ్రీనివాసుని, శ్రితజన పాలుని కృప జూపమనీ
ఈ జగతిలోన నిలకడ, శాంతి నిమ్మనీ,
భ్రమల భ్రాంతి తొలగించి, కాంతి ప్రసాదించమనీ ॥వి॥

। ౫౧ । ॥ప॥
ముకుంద మోహన రాగం మాగి మారిపించె ముదు జల్లు తరంగం
మురళీ వేణు గానం, హృదయా[illegible] [illegible] [illegible]
భజన చేయరే హరి నామం [illegible] ॥మ॥

॥చ॥
[illegible]
[illegible]

అందరిని అలరించి, పులకించు ప్రేమ సుధామృతం
భజన జేయరే హరి నామం, హరి ఓం, హరి ఓం ॥ ము॥

॥చ॥
కరివరదా, భువనాధారా। లక్ష్మి రమణా। శ్రిత చరణా।
కమల నయనా। కారుణ్య రూపా, శరణం, శరణం
శరణాగత వత్సల। నీ సాన్నిధ్యం, సకల పాప హరణం
భజన జేయరే హరి నామం హరి ఓం! హరి ఓం। ॥ ము॥

। 52 ॥ఏ॥
ఏడు కొండ లేలేటి వెంకన్నా।
దండాలు, దండాలుఅందుకోరన్నా ! ॥ఏ॥

॥చ॥
చూడ చక్కని దేవుడు నీవన్నా।
ఎనలేని సిరులు నీకున్నవన్నా।
ఎందు జూచిన నీవేనన్నా। అందరి దిక్కూ నివన్నా!
నీ కోవెల మాకు వైకుంఠమన్నా! ॥ఏ॥

॥చ॥
చిత్రము, చిత్రము తళ తళ లాడేటి నీ ముఖము
ఎంత జూచిన చాలదు ఆ రూపమూ
దుఃఖము దూరము అందరి సొంతము నీవేనన్నా!
అడిగిన చాలు ఆదుకొనే దేవర నీవన్నా! ॥ ఏ॥

॥చ॥
[illegible]లు తీర్చేటి అలిమేలు మంగ। మాయమ్మా
మా తల్లి, తండ్రి [illegible]రన్నా, [illegible] పిల్లని చూపు[illegible] నీడన్నా
[illegible] లేరన్నా
[illegible] ॥ఏ॥

| ౨౮ || ప||
జీవితం క్షణికమని తెలుసుకోరన్నా
జన్మ సాఫల్యము జెంద వలెనంటే
శ్రీహరి చరణములే, శరణమని వేడవలెనన్నా || జీ||

|| చ||
నీది నాదని ఏది లేదని సర్వము సర్వేశ్వరుడని
నీ మది తలచిన సంకటములు సగము తీరునన్నా!
తాపత్రయములు విడచి తటస్థముగ నుండుమన్నా! || జీ||

|| చ||
జీవితమొక సజీవ నాటకమని తెలుసుకోరన్నా!
సర్వేశ్వరుడు మనకు సర్వ సొంతమని నమ్ముకోరన్నా!
అనువుగాని సమయాన ఎదురీత వలదు, వలదు రోరన్నా || జీ||

| 54 || ప||
కోటి వన్నెల వెంకన్నా ఒరి నిలిచావు కొండలోనా
పాపాలు తీర్చేటి తీర్థాల నడుమా, వెలిశావు పుట్టలోనా
గోవిందు[illegible] గోపురాన నాసికెక్కిన గోవిందా! గోవిందా! || కో||

|| చ||
కట్టు కొనా[illegible] తోడుగా, సముద్రాన బుట్టిన పద్మావతినీ!
యిం[illegible]ంచు జేసిన తిరుమల రమణా!
నిత్య[illegible]భోగ భూదేవి రమణా గోవిందా, గోవిందా! || కో ||

|| చ||
నిన్ను నమ్మి[illegible] వారికి చేదోడు గుంటావు
ఎదలోన సుగుణ నిలిపిన శ్రీనివాసా!

మా మదిలో నిలచిన శ్రీ వేంకటేశా!
కలియుగ వాసా, కాపాడుమమ్ము, గోవింద! గోవిందా! ॥ క ॥

। 55 ॥ ప॥
కొండలో వెలసినా కోటి కిరణ తేజస్వీ విష్ణుమూర్తీ!
అణువణువు నిండిన అనంత నామ విశ్వకీర్తీ!
నారాయణా! నమో నారాయణా! ॥ కొం॥

॥ చ॥
శ్రితజన మోహనా! భక్తవరద పావనా!
శ్రీనివాస సదనా, భవముక్తి వర కారణా!
నంద నందనా, ఆనంద వందనా, అవతార పావనా
నారాయణా! నమో నారాయణా!

॥ చ॥
సిరి సతిసదనా! మేఘ వర్ణా! మంజుల రమణా!
తిరుమల తిరుపతి! వేంకట రమణా! శుభ వదనా!
సదా సర్వాలంకార, మోహిత మధు సూదనా!
నారాయణా! నమో నారాయణా! ॥ కొం॥

। 56 ॥ ప॥
నల్ల, నల్లని రూపాన నాణ్యమైన నగుమోము గల సుందరా!
ఆలి చిప్పల వంటి కనుల గల కమల మనోహరా!
కరుణాకరా! శ్రీనివాసా! మంగళం! నీకు సదా మంగళం! ॥ న॥

॥ చ॥
ఏడు కొండల పైన ఆనంద మందిరాన ఏలికవు నీవురా!
అందరి పూజలందుకోనే కోనేటి రాయా! శ్రీ ధరా!
మంగళం నీకు మంగళం! సదా మంగళం!

॥ చ॥
సాగరజహృదయా! సాకేత రూపా, కనికరించర స్వామి!

సకలము నీపై శ్రితజనులను సఫలము జేయర దేవా।
శుభకర హృదయా। మంగళం నీకు సదా మంగళం।

। 57 ॥ప॥
పూజలందుకో రావమ్మ శ్రీమహాలక్ష్మీ
శ్రీ విష్ణు రమణీ। పద్మవాసిని। మందహాసినీ। మంగళా కారిణీ।
॥పూ॥

॥చ॥
వంపు సొంపుల దేవి, వయ్యారి కలిమీ సుందరి నీవమ్మా
దయతో అరుదెంచవమ్మా, అరవిందలోచనీ పావనీ
తరుణీమణీ, తరగని సిరులివ్వ, తరలి రావమ్మా శ్రీనివాస రమణీ

॥చ॥
ఘల్లు, ఘల్లున నీ గజ్జలు మ్రోగంగా ముద్దుల గుమ్మా।
చెంగు చెంగునా, మాయిల్లు జేరమ్మా। జయలక్ష్మీ నీవే।
మమ్మేలు, మా తల్లి మంగళాకారిణీ, శుభ వరదాయినీ। శ్రీదేవీ
॥పూ॥

॥చ॥
పచ్చని తోరణాలు పలు రంగు పుష్పాల సరములు
పసుపు, కుంకుమ, పరిమళ ద్రవ్యాలు పన్నీరు చందనాలు
నట్టింట కలశము నాణ్యముగ వెలిసెను బంగారుతల్లీ।
పంచ భక్షములు మా యింట సేవించి దీవించ రావమ్మా। ॥పూ॥

। 58 ॥ప॥
పాడుతా దేవ, నీ పాట హృదయ వీణతో మైమరచి తీయగా
శ్రీనివాస, చిద్విలాస, వేంకటేశా వినుము నీవు యింపుగా ॥పా॥

॥చ॥
తలపునిండ నిన్ను దలచి, తందనాలతో తైతక్కాలాడుతా
త్రైలోకనాధ, తిరుమలేశ నన్ను బ్రోవ నిన్ను వేడుతా ॥పా॥

॥చ॥
మది నిండా నిన్ను దలచి భజన జేసెదా
భక్త వరద, సృష్టిపాల, భక్తితో ముక్తి కోరెదా
ఓ వేంకటేశ, పాపనాశ నీదు ప్రేమ సదా వేడెదా ॥పా॥

। ౫౨ ॥ప॥
మేలుకో శ్రీధరా । మేలుకో త్రిభువన పాలా ।
మేలుకో, మమ్మేలుకోవయ్యా । సత్య పరిపాలా । ॥మే॥

॥చ॥
తెలతెలవారే తొలి మబ్బు వెలవెలబోయె
ఉదయ కిరణాలు పాగ మంచు తొలిగించె
ప్రకృతి వికశించే వేంకటేశా । మేలుకోవయ్య తిరుమలేశా । ॥వే॥

॥చ॥
కమలాలు విరిసె కమలాత్ముని రస్మిసోకి
కోయిలలుకూసె, చిరు గాలులు చల్లగావీసే
పువ్వులు వికసించె శుభోదయం స్వాగతం పలికే
మేలుకో, మేలుకోవయ్యా తిరుమలేశా । ॥మే॥

॥చ॥
సుప్రభాత పూజకు వేళాయే, మునులు, తాపసులు
తపన పడు చున్నారాయే, తామసము జేయకు దేవా
భక్తులు బారులు దీరి భజన జేయు చున్నారాయే
మేలుకో శ్రీనివాసా । మేలుకోవయ్య తిరుమలేశా । ॥మే॥

। ౬౦ ॥ప॥
మనసున మలచిన మందిరం, మంచి తలపులే మాధవ రూపం
వెదజల్లు వెలుగుల జ్ఞాన దీపం, విరాజిల్లు శాంతి జీవితం
అందరికి దొరికే అరుదైన ఆనందం, భగవన్నామస్మరణం ॥మ॥

॥చ॥

మదిలోని బృందావనం, మణి మాణిక్యల భరితం
శ్రీకృష్ణ రూపం, సౌజన్య సాంగత్య సమ గీతాగాదనం
అందరికి దొరికే అరుదైన ఆనందం, భగవన్నామ స్మరణం ॥మ॥

॥చ॥

వలపుల తరంగాలలో తిరుమలేశుని వైభవం మధురానందం
తిరుసాక్షాత్కారం శ్రీనివాస ధ్యానం చిరానంద లోకం
అందరికి దొరకే అరుదైన ఆనందం భగవన్నామ స్మరణం ॥వ॥

।౬౧। ॥ప॥

శ్రీనివాసుని వాసము సుందర శేషా చలమూ
సప్త గిరుల వైకుంఠ గోపుర మది ఆనంద నిలయము ॥శ్రీ॥

॥చ॥

ఉదరాన పదునాల్గు భువనాల దివ్య మూర్తి విష్ణు రూపమూ
తిరుమల తిరుపతి వేంకటేశము పరమ పవిత్రమూ
పాప రహిత, భక్త పోషక అవతారము ॥శ్రీ॥

॥చ॥

కలి జనులకు, కలతలు మాపేటి పునీత స్థానమూ
మంత్ర మహోత్సవముల మహోన్నత ఆలయమూ
భవ బంద ముక్తికి, భక్త జనరక్తికి, పుణ్యక్షేత్రమూ ॥శ్రీ॥

।౬౨॥ప॥

వందనం వేంకటేశా, వినత పుత్ర వాహన, ప్రసన్న వదనా!
విజయ సంపూర్ణా! వందే వేంకటరమణా! ॥వం॥

॥చ॥

వందే వకుళానందనా। ఆనంద సదనా! శ్రిత వందనా।
వనరుహలోచనా! చక్ర సుదర్శనా। యదు నందనా।
వందే వేంకటరమణా! ॥వం॥

॥చ॥
వందే మురళీ మోహనా । మోహిత శరణా శ్రీ రమణా ।
బృందావన భక్త రంజనా ! భయ భంజనా ! భుజగ శయనా !
వందే వేంకటరమణా !

। 63 ॥ ప॥
ఎంత సొగసుల వాడివిరా, నిత్య కళ్యాణా శ్రీనివాసా !
విరిబోణి శ్రీలక్ష్మీ సుందరేశా ! ఆనందరూపా సురేశా ॥ఎం॥

॥అను॥
శ్రీ రమణీ హృదయేశ ! చతురా । మందస్మిత వదనారవిందా ।
మదన మోహనాకారా! మోహిత శరణార్థ సుందరా! పరమానందా!
॥ ఎం॥

॥చ॥
శ్రీ వరేణ్యా! ప్రేమ ప్రసన్నా! నీదు ప్రేమకై తపించుతున్నా!
ధరణీధరా, ధర్మ పరిపాలా, కరుణా కరా ! నిన్నే నమ్మితి
తోడు నీడవై, సతతము నన్ను కరుణించరా ॥ఎం॥

। 64 ॥ ప॥
సప్తగిరిపాలా! సరస సరాగాల గోపాల! యదుబాలా !
లోక పరిపాలా! త్రైలోక పూజిత ఆనందలోలా ।
నమో, నమో తిరుమల మందిరా సుందర భక్తపాలా ! ॥స॥

॥చ॥
మంగళ మురళి నాధాభి మౌళీ, ఆనంద సాగర ప్రేమాభిమానీ
భవ, భందముక్తి సాగరా, శ్రీనివాస శ్రిత మోహనా
నమో, నమో తిరుమల మందిర సుందరా భక్తపాలా ॥స॥

॥చ॥
జగదోద్దామ! పరందామ ! నీలమేఘ శ్యామా
సకల గుణ ధామ, సర్వలోక రక్షక పావన నామా
నమో. నమో తిరుమల మందిర సుందరా భకపాలా! ॥స॥

। ८५ ॥ప॥
ఆనంద మానందమూ నీ నామస్మరణము శ్రీనివాసా।
మధురాతి మధురమూ అమృత పానము శ్రీ వేంకటేశా।   ॥ఆ॥

॥చ॥
అందాలకు నిలయము ఆనంద మందిరము
నీ సుందర రూపము చెరగని చిరునవ్వు వర్ణణాతీతము
వజ్రాభరణా, వైకుంఠ రమణా, సద్గుణ భూషణా   ॥ఆ॥

॥చ॥
అభయములకు నీ ఆలయము, ఆలవాలము వేంకటేశ
కలియుగ నాయకా, ఆనంద ధాయక అంజనాద్రీశా।
అపురూప, నీ రూప దర్శనము పరమ పావనమూ పరమేశా! ॥ ఆ ॥

। ८८ ॥ప॥
నడుపరా చుక్కానివై నా జీవ నావను రాజీవలోచనా! రామా।
పడమటి ప్రొద్దు వాలుచున్నది, సుడిగుండా లెదురుగాక ముందే
తెడ్డు వేసి ఒడ్డుకు జేర్చరా స్వామీ!   ॥న॥

॥చ॥
కారు మబ్బులు తరుము చున్నవిరా రామా!
చిటపట చినుకులు వరదలు వాగులు రాక ముందే
తెడ్డు వేసి, ఒడ్డుకు జేర్చరా స్వామీ!   ॥న॥

॥చ॥
మకరాల నోట పడక అడ్డుగా నీ వుండరా దొడ్డ దేవరా
నిన్ను నమ్మిన వారము నీ అండ మాకుండాలిరా, కోదండ రామా।
తెడ్డు వేసి ఒడ్డుకు జేర్చరా స్వామీ!   ॥న॥

| ౬7 || ప||
వినరా వేంకట రమణా ! కనులు విప్పి జూడరా !
ఈ భూమిలో, అంతము లేని ఆరాటాలు, ఓ పరాత్పరా !
పంతముల పరి పాలనలు, సామాన్య ప్రజల సతమతలు || వి||

|| చ ||
ఎందు జూచినా ఆందోళనలతో శాంతి లేని ప్రజా జీవనం
డబ్బుతో కొన్న చదువులలో శూన్యం, జ్ఞాన సారం
దనమునకే గలదు గౌరవం, ఎదుటి వారిపై లేదనురాగం || వి||

|| చ||
డబ్బుకు అడ్డు పరుగుల జీవనం, పామరులే పాలనకు ఆలంబనం
దొంగలే దొరలై అలరారుచున్న ఈ లోకం, బహు వంచితం
లేదా కృత్రిమ జీవనాలకంతం! రాదా సష్మైఖ్య! భావం శ్రీనివాసా! || వి||

| ౬౮ || ప ||
వేగ రావమ్మా శ్రీ లక్ష్మీ! శ్రిత జన పోషణ శృంగారిణీ !
హరి మోహినీ! సిరి వర దాయినీ! కరి వరద భామినీ ! || వే||

|| చ||
సకల సుఖముల సాగరీ, చంద్ర సహోదరీ ! సుందరీ !
మంద గమనా కోమల చరణీ! మధుసూదన కామినీ !
శ్రీహరి భామినీ ! సకల చరా చర జగజ్జననీ ! || వే||

|| చ||
రత్న భూషిత ! జన రంజిత రమణీ! జయమాలినీ !
కమల వాసినీ ! కువలయ తాక్షిణీ! కారుణ్య రూపిణీ !
దేవ, దేవ పూజిత పుష్పాలంకారిణీ! మహోత్తమసాద్వీ || వే||

| ౬౯ || ప||
పూజలందుకో దేవీ శ్రీలక్ష్మీ! త్రైలోక పూజిత జననీ !
పరమ పావనీ ! పంకజ నయనీ ! పద్మ వాసినీ ! || పూ||

॥ అను॥
అంబుజ చరణీ! నీ పదాంబుజములనే నెఱ నమ్మితినీ
ఓ పద్మ నాభ భామినీ! జగత్ ప్రధాయినీ, పర బ్రహ్మ జననీ! ॥ పూ॥

॥ చ॥
సాగరీ, నెల రాజ సోదరీ! హరి మనోహరీ! సుందరీ
సిరి భామినీ, శ్రిత జన పావనీ, ఆనంద దాయినీ ॥ పూ॥

। 70 ॥ ప॥
మధుసూదనా హరి శ్రీ రమణా! వినయ భూషణా!
జగన్మోహనా! శ్రిత జన చరణా, కరుణాసాగర వందే! వందే! ॥ మ॥

॥ అను॥
కామిత వర సుగుణా! జ్ఞాన ప్రసన్నా, సుందర శుభ వదనా!
మోక్ష ప్రధాతా! శ్రీనివాసా! భక్త జనపోషా! వందే, వందే ॥ మ॥

॥ చ॥
అతులిత దయా సంపన్నా! హేమాంభర మణి మయ భూషణా!
వేంకట రమణా! సదా కరుణా భరణా! శ్రీమన్నారాయణా వందే,
వందే ॥ మ॥

। 71 ॥ ప॥
అందాల రాయుడు వాడు శ్రీనివాసుడూ లక్ష్మీ నారాయణుడు!
ఆ కొండ కోనలోన కొలువై యున్నాడు దేవ దేవుడు
కొలిచి కోలితే కోలిన వరములిచ్చు వాడూ శ్రీ వేంకటేశ్వరుడు ॥ అం॥

॥ చ॥
కస్తూరి తిలకమూ, కాంచనా భరణముల వాడూ!
కను విందు జేయు వాడు, కమలాక్షీ నాథుడూ!
నిత్య కళ్యాణ వైభోగముల వైకుంఠవాసుడూ! ॥ అం॥

॥చ॥
వరములిచ్చు వాడు, వడ్డీ కాసులవాడు శ్రీనాధుడు
లోకులు గోవిందుడంటారు, గోపాలుడంటారు
శివ కేశవులంటారు, అపురూప అంబయే అంటారు
అన్ని రూపముల దేవుడమ్మా, ఆదుకొనే వాడు వాడేనమ్మా! ॥అం॥

।72॥ప॥
తెనుగు భాష తేటనైనదీ, మనకు వెలుగు జూపు బాట వంటిది
తెల్లనయిన పాలవలే, మధురమైన పాట వంటిది ॥తె॥

॥చ॥
తెనుగులో నున్నది, తేనెవంటి తీయదనం స్వచ్ఛమైన సరళ తనం
గోదారి వంటి నిండు దనం, తల్లిలాంటి ఆదరం
తర తరాల సోయగం, తెనుగు భాష సురుచిరం సుందరం॥ తె॥

॥చ॥
తెనుగు పదముల రవళి, మల్లె పూవుల సరళి
తెనుగు గ్రంధాలు అమర కవుల హృదయాలు
అష్టావధానాలు తెనుగు ప్రతిభా సంపుటల చాటింపులు ॥తె॥

॥చ॥
శ్రీనాధ గ్రంథాలు, తెనాలి వికట కవితలూ
త్యాగయ్య రాగాలు, అన్నమయ్య పాటలూ
వేమన్న పద్యాలు, తెనుగు భాష తేనెలొలికిన మాటలు
దేశ భాషలలో చెఱగని చరితలూ ॥తె॥

।73॥ప॥
ఎంత సుందరివమ్మా శ్రీ లక్ష్మీ, శ్రితపోషణ క్షీరాబ్ది పుత్రిక
శ్రీహరి మోహినీ, శృంగార రూప శుభాంగినీ ॥ఎం॥

॥చ॥
పచ్చలు, పగడాలు, మురిపించు ముత్యాలు
వజ్ర వైఢూర్యాలు, కనక భూషణాలూ
కవ్వించు చిరునవ్వు, ముద్దులొలికే సుగుణాలు ॥ఎం॥

॥చ॥
వయ్యారములొలికే వనితా రమణీ, వర భూషణీ
చంద్రసహోదరీ మోహన శ్రీనివాస మోహినీ, విరిబోణీ
సిరులకు నిధియైన శ్రీలక్ష్మీ శుభ చరణీ నీవే ॥ఎం॥

174 ॥ప॥
వరములకు నిధియైన వరలక్ష్మీ, వనజ వాసినీ, వైకుంఠ మోహినీ
కరుణించవమ్మా, అరవింద లోచనీ, ఆనంద ధాయినీ ॥వ॥

॥అను॥
త్రిలోక సుందరీ, సర్వలోక పాలనీ, సౌభాగ్యరూపిణీ
సాగరీ, చంద్రసహోదరీ, దేవదేవ పూజిత, శుభచరణీ ॥వ॥

॥చ॥
శరణు, శరణు శోక నాశినీ, కాంతి ప్రధాయినీ
కామిత వర కనక వర్షిణీ, శాంతి శుభ ధాయినీ
సకల సురా, సుర, దేవమునీంద్ర నరవర వందిత శుభ చరణీ
వందే హరి, హర, బ్రహ్మ సదా సేవిత, పరమ పావనీ ॥వ॥

175 ॥ప॥
ఊగరా ఉయ్యాల హాయిహాయిగా ఓ వేంకటేశా !
చల్లనయిన సంధ్య వేళ, ప్రియమైన చెలి తోడ శ్రీనివాసా ॥ఊ॥

॥చ॥
ముంగిట్లో ముగ్గులూ, ముత్యాల సరములూ
మెరిసేటి దివ్వేలూ, మంగళ వాద్యాలు
ఆనంద నిలయాన ఎన్నెన్ని హంగులూ

నిన్ను జూడ కావాలిరా వేయికన్నులూ ॥ ఊ॥

॥చ॥
ఊగరా హాయిగా మురళీ మోహనా, మధుసూదనా
నాణ్యమైన నగలతో, నాగరాజ శయనా, గరుడవాహనా !
సుందర రూపా ! సుమధురభావా ! నారాయణా !
చల్లగా, మెల్లగా ఊగరా శ్రీదేవి, భూదేవి రమణా ! ॥ ఊ॥

176 ॥ప॥
ఏడు కొండల వేంకటేశా! నేనెన్ని జన్మలెత్తినా ఓ పుణ్య పురుషా!
నీ ప్రేమ మెండుగా పొందాలిరా శ్రీనివాసా! శ్రీనివాసా! ॥ఏ॥

॥చ॥
జన్మ, జన్మకు నీ దివ్య నామము అమరదీపంలా
ఆరని వెలుగై వెలగాలి ఆచంద్రతారకం గుణ శీలా!
నా వెంట నీవు నీడవై నిలవాలి కీర్తిలోలా ! ॥ ఏ ॥

॥చ॥
నా నోట నీ పదముల సవ్వడి గానమై
మల్లెమాలికలై ముత్యాల పంటగా పండాలిరా !
మీరుమమ్ము జంటగా దీవించాలిరా లక్ష్మీనారాయణా ! ॥ ఏ॥

177 ॥ప॥
నీకు నీవే సాటి నీలమేఘశ్యామా సుగుణాలవాలా వైకుంఠ వాసా!
అంద చందాలతోగుణగణాలతో సరితూగ లేరెవ్వరూ పరంధామా
॥ నీ ॥

॥ అను॥
శ్రీదేవిమదిలోన శృంగార కృప రూపమూ, శ్రిత జనులపై చిందించు
చిరునవ్వు జల్లులు
జిలుగు, వెలుగుల వేంకటేశా, మంగళరూపాతిరుమలేశా ॥ నీ ॥

॥ చ॥

అభయములొసగే ఆప్త బాంధవా, అమర నాయకా
అంబుజేశా! సర్వలోక పూజిత! సర్వేశా! వర శ్రీనివాసా
ఆర్త నాదులను ఆదరించే అనన్య రూప! అంజనాద్రీశా! ॥ నీ॥

। 78 ॥ ప॥

వేడుకొంటి, వేడుకొంటి వెంట నుండి వరమియ్య మంటి వేంకటేశా!
వేదవేద, వేగ నన్ను బ్రోవ మంటి నీ చరణములనేనమ్మి వుంటి
తిరుమలేశా! ॥ వే॥

॥ చ॥

పాహి, పాహి పరమ పురుష నీ పదములనే పాడు చుంటి
దేహి, దేహి పరమేశా, దయతోడ బ్రోవమంటి
కోటి, కోటి నామదేయ కోరి, కోరి వేడుచుంటి ॥ వే॥

॥ చ॥

శరణు, శరణు శ్రీనివాసా, కరుణ జూపి అభయ మియ్యి
కోరికలు దీర్చేటి కరుణా హృదయా, ఆర్తరక్షకా!
కావుమయ్యా పాపముక్త, భక్త ముకుందా గోవిందా! ॥ వే॥

। 79 ॥ ప ॥

ఏమి వైభవము, ఏమి వైభవము విమల స్వరూపా వేంకటేశా
ఆడంబరములకు అంతులేని, ఆది మధ్యాంతరహిత శ్రీనివాసా! ॥ ఏ॥

॥ చ॥

కొండలలోన, చేరి వెలసిన కోదండ రాయా
అనాదులకు స్ఫూర్తి నిచ్చే వరాహ రూప కలివరదా!
వైకుంఠ వాసా! వైనతేయ వాహనా! ॥ ఏ॥

॥ చ॥

సప్తగిరి శిఖరాగ్రేశాయ, క్షీర సాగర సద శయనాయ
నిత్య కళ్యాణ తిలకాయ క్షేత్ర నగేంద్రాయ, దశిపేజ హితాశాంతరా!

కమల నేత్రాయ, ఆప్త హృదయాయ పద్మనాభాయ ! ॥ఏ॥

। 80 ॥ ప॥

వేంకటేశ తిరుమలేశా ! చిద్విలాస ! చారుహాస !
శ్రీనివాస! ఆదికేశవా! ఆలకించిరా! మమ్మాదరించరా! ॥వే॥

॥ చ॥

పాపనాశ, భక్తదాస, దుఃఖనాశ, దలితదూర! వేంకటేశ్వరా!
వైకుంఠ ఆనంద వాస! ఆలకించరా! మమ్మాదరించరా! ॥ వేం॥

॥చ॥

కోటి, కోటి నామాలవాడా! అనంత రాయ! విమల స్వరూపా!
విశ్వరూప వామనదేవా! వైకుంఠ వాసా! వేద ప్రియా!
గరుడ వాహనా, ఆలకించరా, మమ్మాదరించరా ॥ వేం॥

। 81 ॥ ప॥

ఎంతటి వాడమ్మా, శ్రీ వేంకటేశుడు అంతు తెలియగ రాడూ
అవతార పురుషుడూ, ఆ భూషణాకారుడు వర శ్రీనివాసుడూ॥ ఎం॥

॥ అను॥

ఆదిశేషుని పై కొలువున్న వాడూ, పాము పడగ నీడలో
పవ్వళించుతాడూ, కాల నాగుని తలపై నాట్యమాడుతాడూ
గోపాల బాలుడు, గోవర్ధన గిరిని గొడుగుగా చేపట్టిన వాడూ॥ ఎం॥

॥చ॥

ఉరమున శ్రీదేవి భూదేవి, ఉదరాన పదునాల్గు భువనాలు
పొందుగ నిండుగ, ఉంచుకొన్న వాడూ, పద్మ నాభుడూ!
శరణన్న వారికి కరుణించే చిరునవ్వుల వాడూ! ॥ఎం॥

। 82 ॥ ప ॥

సుప్రభాతము, సుప్రభాతము, శంకు, చక్రధర శ్రీనివాసా !
శుభ దర్శనము, శేషాద్రినివాసా సప్తగిరీశా !

ప్రతి రోజు పర్వదినమై శోభిల్లు కళ్యాణ వేంకటేశా ! ॥ సు॥

॥ అను॥
నవపారిజాత, సుజాత! సురవరేణ్య! సుందరేశా!
మ్రొక్కుచున్నామయా మనసార ముదముతో దీవించు తిరుమలేశా!
ఎల్లవేళల నిత్య కళ్యాణ రూపా! దివ్య మంగళ సమరస పోషా ॥ సు॥

అను దినము నీ గానవల్లరి అందించుమా మాకు ఆదికేశవా
కామితంబులు దీర్చేటి కారుణ్య రూప! కమలేశా !
కామ రహిత! తమోగుణ వినాశ పరమేశా!
పాహిమాం, పాహిమాం, పరమ పురుషా ! ॥ సు॥

। 83 ॥ ప॥
ఇదమిత్థమని తెలియని భావాలెన్నో చెలరేగె నాలో
రూపుదాల్చక ముందె గగనానికెగెసె, గగన వర్ణా !
బంధించరా స్వామి నీ పంజరాన నన్ను వెంకటరమణా ! ॥ యి॥

॥ చ॥
రాగ సరాగాలెన్నో వెల్లువలై వెల్లువికే మురళీ మోహనా !
పరవళ్ళు త్రొక్కుచు ప్రవహించే మదిలోని కోర్కెలు
గమ్యములేని దూరానికి కట్టర వారధి బంధన, దశరథ నందనా!
॥ యి॥

॥ చ॥
భక్తి భావనకు అడ్డురాక నీ సన్నిధి జేర్చరా శ్రీనివాసా
మాయ మోహములు లేని నీ దయయున్న చాలు పరమేశా
నీ రూపమే నా తోడు, నీ పేరు నా నీడ నన్నేలు శ్రీవేంకటేశా ॥ యి॥

। 84 ॥ ప॥
కీర్తనా ! శ్రీహరి సంకీర్తనా ! పాడరే సఖియలారా !
శ్రీనివాసుని గుణ గణముల అందమైన ఆలాపనా
సకల చరా చరముల చలింప జేయు పాటలు పాడరే
హరి నారాయణ! ఓం హరి నారాయణ ఓం ! ॥ కీ॥

॥ చ॥
దేవ దేవుని భోగభాగ్యముల వైభవ ఆనందోపాసనా
తుంబుర నారదాదులు కీర్తించు స్తోత్రపారాయణా
సంగీత, సాహిత్య, సమరస కీర్తన పాడరే
హరినారాయణ ఓం! హరినారాయణ ఓం ! ॥ కీ॥

॥ చ॥
అలసిన మనస్సుకు విశ్రాంతి జేకూర్చు సంగీతమూ
విమల నేత్రుని ధ్యానము, ఆనంద రూప కీర్తనమూ
ఆందోళనమున ఆహ్లాదము చేకూర్చు అనంత నాథుని కీర్తన పాడరే
హరినారాయణ ఓం, హరినారాయణ ఓం ॥ కీ॥

। 85 ॥ ప॥
నీ పదములనే మది నమ్మితి పన్నగ శయనా! పరమేశా ।
త్రికరణముగ వేడు చుంటి, నన్ను బ్రోవ తిరుమలేశా । ॥ నీ॥

॥ అను॥
జన్మ జన్మలకు సద్గతికోరి నీ నామ స్మరణ చేసెద, జగదీశా ।
ఆదరించరా అనాదరక్షకా, శరణు వేడితి శ్రీనివాసా ॥ నీ॥

॥ చ॥
జన్మదాతవు, సత్కర్మదాతవు, జగదొద్ధాతవు నీవనీ
ఆనంద ప్రదాతా! అనంత రూపా! అవనిజ నాథా
ఆర్తజన నాయకా! వేంకట రమణా! వేంకట రమణా! ॥ నీ॥

। 86 ॥ ప॥
మధురం, మధురం శ్రీనివాస నామం, అమృత భాండం
సదానంద భరితం, వేంకటేశ స్మరణం, వేంకటేశ స్మరణం ॥ మ॥

॥ అను॥
మదురం, మధురం తిరుమల క్షేత్రం, నేత్రానందం
ఆనంద నాయుని అనంత రూపం, అవనిజ ప్రియదర్శనం ॥ మ॥

॥చ॥
మధురం మదురం మంగళ వాద్యానంద స్వర్ణాలయం
భక్త జన ప్రియం, వేద మంత్ర పారాయణం కర్ణామృతం
శ్రీహరి నిలయం, నిర్మల గాత్ర స్తోత్ర మయం ॥మ॥

। 87 ॥ప॥
వర్ణింప నా వశమా? నీ వైభవమూ శ్రీ రమణా!
వైకుంఠ వైభోగ సంపన్న విమల మోహనా! వజ్రాభరణ భూషణా!
॥మ॥

॥అను॥
ఏడు కొండల శిఖరానా, దివ్య మందిర ఆనంద నిలయా!
అత్యంత ప్రేమతో పూజ లందుకొనే నిత్య కళ్యాణరాయా ॥మ॥

॥చ॥
అడుగడుగున నీ నామ కీర్తనల రవళి మ్రోతలు
ఆర్త జనులకు స్ఫూర్తి నొసగే, అండ, దండల కోదండ పాణివై
రక్షించే దేవదేవా సుదర్శనా! అవతారపురుషా శ్రీనివాసా! ॥వ॥

। 88 ॥ప॥
శ్రీహరి పాదాబ్జ వందనం, సకల పాప ప్రక్షాళనం
పతిత పావనం, పరాత్పరం శుభ దర్శనం వేంకటేశం!
గోపాలం హరే, గోపాలం! ॥శ్రీ॥

॥చ॥
నీరజనాభ స్తోత్రం నిఖిలానంద మయం,
నిర్మల హృదయం దుఃఖాతీతం, శాంతి కారణం
శ్రీనివాస స్మరణం, సదానంద భరితం
గోపాలం హరే, గోపాలం ॥శ్రీ॥

॥చ॥
పరాత్పరా, పతితపావనా, పావన రూపా
మహోమహా, మన్మదజనకా మంగళ రూపా

సద్గుణ మూర్తీ సర్వజన సుఖ దాయకా
గోపాలం హరే, గోపాలం

। ౩౨ ॥ ప॥
భామనురా! కృష్ణా! నిను వలచి వలపించె గొల్ల భామనురా!
నంద కిశోరా! నవనీత చోరా! బృందావన సంచారా ! ॥ బా॥

॥ చ॥
పలువురు తిరిగే పుర వీథిలో అల్లరి చేయుట నీ కిది న్యాయమా
పరుల మాట పడలేనురా, నా పరువాలన్ని నీకర్పణ జేసితిరా
పరవశమై వేడుచుంటి. నీ పాదములనే నమ్మినానురా ॥ బా॥

యమునా తీరాన, ఓ మురళీ మోహనా, గోపీరమణా ।
చాలు, చాలునయ్యా నీ చిలిపి చేష్టలు, నంద నందనా ।
చల్లలమ్మే సమయమాయే, నిన్ను విడువ మనసు రాదాయే
క్రిష్ణా క్రిష్ణా ॥ బా॥

। ౩౦॥ ప॥
క్షీర సాగర తరంగాల శేష శయనా! శంక చక్రధర! పావనా!
శతకోటి నామదేయా శ్రీనివాసా, శ్రితభక్త నందనా
అందుకోవయ్యా నా వందనాలు ॥ క్షీ॥

॥ చ॥
నీల మేఘ ఘన శ్యామా శ్రీహరి సన్నుతనామా
అనంత గుణధామా! జగదోద్దామ! పరమ పరంధామా!
అందుకోవయ్యా నా వందనాలు ॥ క్షీ॥

॥ చ ॥
వనవజానాధా, విమల తేజా, శ్రీవేంకటేశా!
వెతలను బాపేటి విశ్వ శాంతి రూపా! తిరుమలేశా!
అందుకోవయ్యా నా వందనాలు ! ॥ క్షీ॥

। ౯౧ । ॥ప॥
ఎంతని వేడుదు వేంకటేశా! ఎవరితో మొఱలిడుదు తిరుమలేశా!
సుంతయిన తోచలేదా బ్రోచేభారము నీది గాదా! శ్రీనివాసా! ॥ ఎం॥

॥ చ॥
సకల చరా చర సర్వేశ , సంకీర్తరూప! తత్వ గుణేశా !
మనోసిద్ధి దాయకా మదుసూదన! మణి మకుర సుందరేశా !
మహోజ్వల ప్రకాశా! సుర, మునివర పూజిత! జగదీశా ! ॥ ఎం॥

॥ చ॥
వేగ తరలిరారా, గిరిధరా గుణమణీ! వేంకట రమణా !
నను బ్రోవ సమయమిది సంకట హరణా! రమా మోహనా !
రమణితో మంతనాలు చాలించి, ఆదరించ రారా! శ్రిత చరణా! ॥ ఎం॥

। ౯౨ ॥ప॥
సంగీత శృతిలయలూ, సాగర గంభీర అనంతములూ
జలతరంగముల రాగ వల్లికలు శ్రీనివాస ప్రియములూ, ॥ సం॥

॥ చ॥
భావ పరం పరల సున్నిత భావావేశ రసరమ్య హోయలు
లలిత, లలిత, భక్తి భరిత తన్మయానందములు
మధుర ఊహల రాగ రంజిత, మధుర వాహికలు ॥ సం॥

॥ చ ॥
శిలలకు సహితము చైతన్యము జేకూర్చు సంగీతమూ
సప్త స్వరముల రాగము నవరస భరితమూ
సృజనాత్మక, హృదయానంద, లోకాతీతమూ
ఆనంద మానందము రాగసుధా పరవశమూ ॥ సం॥

। ౯౩ ॥ ప॥
అందరి దైవమ్మై ఏడు కొండల పై, వెలిశావా, శ్రీనివాసా !

మూడు నామాల ముచ్చటయిన మోముతో ముసి, ముసి నవ్వుల
నారాయణా, శ్రీమన్నారాయణా! శరణం! శరణం ! ॥అం॥

॥చ॥
శ్రితులకు సిరులివ్వ, సిరినెద నుంచుకొన్న శ్రీరమణా!
సిరి, సిరి మువ్వల, చిరు గజ్జల శ్రితజన శరణా
కమనీయ రూపా! కమల కాంతా, వర కమల నయనా!
నారాయణా, శ్రీమన్నారాయణా శరణం! శరణం ! ॥అం॥

అలనాడు, యిలనాడు ఆశలీడేర్చు దైవమై యిలలోనే వెలిశావు
అలిమేలు మంగపతివై జగతిలోన నిలిచావు!
పసిడి వెన్నెల చిరునవ్వు చిద్విలాసా! తిరుమలేశా!
నారాయణా, శ్రీమన్నారాయణా శరణం! శరణం ! ॥అం॥

।94॥ప॥
విన్నవించవే, దేవదేవునికి శ్రీదేవీ!
వేగ నన్ను బ్రోవమని, కాలయాపన జేయవలదనీ!
సాదరముగ సన్నుతించవే! అమ్మ భూదేవీ! ॥వి॥

॥చ॥
తల్లివై కరుణించవే! కమలనాభుని చెంత జేరి
కనికరించమని విన్నవించవే శ్రీహరి దేవేరీ!
కమలాక్షీ నిన్ను చేరి వేడుతున్నా ॥వి॥

॥చ॥
ఎదనున్న నీవు, ముదముతో, మురిపాల సమయాన
ముద్దు, ముద్దుగా ముచ్చటించవే! అమ్మ నళినాక్షీ!
నిన్ను నమ్మి వేడుతున్నా, నన్ను బ్రోవు శ్రీలక్ష్మీ ! ॥వి॥

।95 ॥ప॥
నిదురకు వేళాయే! నడిజాము సమయ మాయే వేంకటేశా!
అలసినా నీ మేనుకు హాయి జేకూర్చ శ్రీనివాసా! శ్రీనివాసా! ॥ ని॥

॥ చ॥
క్షీర సంద్రాన సర్పశయ్య నీకు అమరినా తూగుటయ్యాలా!
నీలాకాశము పట్టు తెరలై, తారలు పూరేకులై వికసించే
నెలవంక చిరు దీపమై వెలిగే, ముదముతో నిదురపో రావయ్యా! ॥ ని॥

॥ చ॥
మా తల్లి అలిమేలు మంగ, శృంగారాలొలికిస్తూ
స్వామి రాకకు స్వాగతంబలుక, తను వెల్లా కనులు జేసే
అలుక రాక ముందే అర్ధాంగిని, జేరవయ్యా జనార్దానా।
జయ, జయ నారాయణా, జయ, జయ నారాయణా ॥ ని॥

। ౨౬ ॥ ప॥
ఆనంద మానందమాయే గోవిందా! నీ నామ ధ్యానము అరవిందా!
మదిలోన స్వామి, మనసార పొగడెద, గుడిలోని దేవా
గోవింద। గోవిందా। ॥ ఆ॥

॥ చ॥
నగు మోము నామాల స్వామీ, శంక, చక్రాలే నీకు అస్త్రాలూ
మణి మయాభరణాలు, నిగ, నిగ లాడేటి నిత్య నూతన వస్త్రాలు
శరణన్న వారికి ఓ శ్రీనివాసా, కరుణ జూపేటి నీ దివ్య హస్తాలు
గోవింద। గోవిందా। ॥ ఆ॥

॥ చ॥
పూల తోరణాలు, కస్తూరి లేపనాలు, కమనీయ కమలాలూ
గుబాళించే కర్పూర చందనాలూ, గుడి నిండ దీపాలు
గొంతెత్తి కీర్తించే గోవింద నామాలు, భక్తజన హృదయాలూ
ఏడు కొండల పైన స్థిర వాసమైన కోనేటి రాయా।
గోవింద। గోవిందా। ॥ ఆ॥

। ౨౭ ॥ ప ॥
సేవకు వేళాయేరా స్వీకరించ వేగ రారా! వేంకటేశా।
సిరి తోడ సరసాలు చాలించు శ్రీనివాసా!

శ్రితులను బ్రోచేటి సమయమాయే తిరుమలేశా । ॥సే॥

॥చ॥
పూలంగి సేవలో పూజించు వేళ,
పద్మాలు మురిపించె నీ వదనారవిందం
కనువిందుగా కమలేశా, కదలి రావయ్యా! కారుణ్య పురుషా !
శ్రితులను బ్రోచేటి సమయమాయే, తిరుమలేశా ॥సే॥

॥చ॥
రత్నాలంకార, రమణీయ సుందరా! ఆనంద మందిరా !
రస రమ్య గుణాకారా! రమా మోహనాకారా !
రమ్ము, రమ్మూ మమ్ము దీవించ దివి నుంచి భువికేతెంచిన
వేంకటేశ్వరా ! ॥ సే ॥

। ౨౪ ॥ ప॥
సంగీతానికి బీజాక్షరములు స, రి, గ, మ, ప, ద, ని, స లూ
సప్త స్వర జ్యోతి దీపికలూ! సాహిత్య వర మాలికలూ !
భావావేశ, బహు రమ్య వీచికలూ ! ॥సం॥

॥చ॥
తాళ, గాన, వాద్య కలయిక రాగ లహరికి సోపానములు !
శ్రీనివాస సన్నిధికి తారక మంత్రములు భక్తి రసములూ!
సకల చరాచర తన్మయానందానికి మూల సూత్రములూ! ॥సం॥

॥చ॥
భక్తికి, ముక్తికి, జీవనరక్తికి, సన్మార్గ లబ్ధికి
సంగీతమే ఆదారమూ, అదే అతీతానందమూ
అవినాభావ సంబంధమూ మనసుదోచే సంగీతము ॥సం॥

॥చ॥
జగతిలో ప్రగతికి, దేశ సౌభాగ్య స్థితికి, కళాభివృద్ధికీ
సరిగమల సంగీతము, ఎంతో ప్రధానమూ

సంగీత ప్రియులకు, నా ప్రణయ పూర్వక వందనమూ ॥సం॥

। ౧౯౯ ॥ప॥
వేణుగోపాల వేగరారా! రాధా మనోహరా ।
రమణీయ సుందరా ! బ్రోవ రారా। నంద గోపకిశోరా । ॥వే॥

॥చ॥
మురళి నాథమున మైమరచి పోయేవు, బాలగోపాల, సుందరా
చెలులతో సరసాలలో తేలిపోతూ
నా పిలుపు పెడ చెవిని పెట్టేవురా। తాళజాలను నీ తామసము కృష్ణా ।
॥వే॥

॥చ॥
కాళియుని శిరము పై నాట్యమాడుతూ, ఓ నంద కిశోరా।
జగమే మరిపించి, మురిపించి జాగు జేశేవురా!
జాలము నే నోపలేనురా, జలజాక్షీ సుందరా। ॥వే॥

౨౦౦ ॥ప॥
ఎవరివో, నీ వెవరివో వివరము దెలుపుమా వేంకటేశా
కష్టపడువారికి కరుణా రూపా శ్రీనివాసా ॥ఎ॥

॥అను॥
శివుడవనీ, యాదవుల మాదవుడవనీ, పరబ్రహ్మ నాధుడవనీ
పరాశక్తి, పరమేశ్వరి నీవేనని పలు రకములు పలుకు వారలకు ॥ఎ॥

॥చ॥
కలియుగ తిరుమల వాసా, భక్త ప్రియ పరమేశా
శ్రితజన షా, కృపాకర జగదీశా !
యుగ, యుగాంతరావతార రూపా,వైకుంఠ వాసా! ॥ఎ॥

౨౦౧ ॥ప॥
పాడుతా రామ, నీ నామాలు విరామాలు లేకుండా
వివిధ నామాలతో పలు విధముల పాటగా

కరుణాల వాలా! కరుణించ రారా! కరుణాంత రంగా ॥పా॥

॥చ॥
గుండె నిండుగా నిండుకొన్న నీకు నా
గుండెలోనే గుడి కట్టుకొన్నానురా దేవా
కంటి నిండుగా కలలు కంటూ మనస్సులోనే
నిన్ను మలచుకొంటానురా స్వామీ ॥పా॥

॥చ॥
మత్స్యావతారా, కూర్మ, వరాహ, నరసింహ, వామనా!
బళిరే పరశురామా, వందే రఘువంశ శ్రీరామా!
మురళి మోహనా! బుద్ధ రూపా! కల్కి అవతార
కామితంబులు దీర్చేటి కరుణార్ద్ర హృదయా శ్రీనివాసా ॥పా॥

౨౦౨ ॥ప॥
మా తల్లి మహాలక్ష్మి మా తండ్రి శ్రీనివాసుడు
మమ్ము బ్రోచేటి తిరుమల వాస శ్రిత ప్రియులూ
నిర్మలాకారులూ, నిత్య కళ్యాణ రూప దంపతులు ॥ మా ॥

॥చ॥
కను మూసి తెరిచినా, కను ముందు మెదిలేటి దివ్య తేజములు
అలనాటి దైవాలు, కలికాలంలోని భవ్య రూపాలు
నవనీత హృదయాలు, నీరజ నయనాలు, నిత్య వసంతాలు ॥మా॥

॥చ॥
కలువ పూవులవంటి వదనాలు, చిరునవ్వు అదరాలు
పాపాలు పోగొట్టు చరణాపద్మాలు , పావన హృదయాలు
అభయాన్ని చాటేటి దివ్య హస్తాలు, మా ప్రేమ దైవాలు ॥మా॥

౨౦౩ ॥ప॥
ఆరగించరారా! నా ఆరాధ్య దైవమా, శ్రీనివాసా!
అర్ఘ్య ప్రసాదములు, అమిత ప్రేమ ఫలాదులు

అత్యంత రుచి పాయసంబులు, తులసి తోయములు ॥ఆ॥

అరుదెంచవయ్యా! పద్మావతీ నాథ! పదారవిందా గోవిందా
పన్నగ శయనా, పావనము జేయ రారా! పరమానంద ! ముకుందా
అఖిలేంద్రనాథా! అగణిత గుణశీల ! సద్గుణ జాలా ! ॥ఆ॥

॥చ॥
కదలి రావయ్యా! పట్టాభి రామయ్యా! కారుణ్య ధామా !
కౌసల్య రామా, కలియుగ దేవాతి దేవ వైకుంఠ శ్యామా
వనరుహ కామా, భక్త పరంధామ, ముక్తి సంధామ ॥ఆ॥

204 ॥ప॥
లాలి పాట పాడెద రామ! రామా !
మెల్లగా నిదురపో నీల మేఘశ్యామా !
లాలీ, లాలీ ముద్దుల మురళీ లాలీ, ॥లా॥

॥చ॥
చందమామ వెన్నెల్లో గోవింద నామా !
కొంటె తనము మాని కునుకు తీయరా కోదండరామా !
లాలీ, లాలీ రఘువంశ లాలీ ! ॥లా॥

॥చ॥
నీ లీలలన్ని పాటగా, పాడెదా పద్మనాభా !
పరవశించి నిదురపో, పంకజాక్షా !
లాలీ! లాలీ! సర్వేశా! శ్రీనివాస! లాలీ! ॥లా॥

205 ॥ప॥
ఏతెంచు, ఏతెంచు ఏకాంత సేవకు శ్రీకాంత దేవా !
భక్త బృందాలు వేచి యున్నారాయే శ్రీనివాసా ! ॥ఏ॥

॥చ॥
పట్టు పీతాంబరముల పరుపులే బరిచారు లక్ష్మీపతీ !

పన్నీరు, గంధము, మల్లె, మొల్లలూ అమర్చి వుంచారు
అలసిన కన్నుతో అర్ధాంగి తోడ అరుదెంచవయ్యా వేంకటేశా ॥ ఏ॥

॥ చ॥
పరిమళ ద్రవ్యాలు, పరిపక్వ ఫలాలు, పదిలంగా వుంచారు
ప్రేమతో సేవించి, పవ్వళించర స్వామీ సప్తగిరీశా!
శృంగార రూపా, లక్ష్మీ సమేతా! ఓ తిరుమలేశా ॥ ఏ॥

౨౦౬ ॥ ప॥
శ్రీనివాసా! శ్రిత జనపోషా! నారాయణా! నమో! నారాయణా!
ఆనంద రూపా, అఖిలాండ నాయకా,
నారాయణా! నమో నారాయణా! ॥ శ్రీ॥

॥ చ॥
కరుణ జూపరా కమలనాభా! కమల ప్రియా లక్ష్మీరమణా !
గరుడవాహనా, భుజగ శయనా! భువన మోహనా !
నారాయణా! నమో! నారాయణా ! ॥ శ్రీ॥

॥ చ॥
రామరామ, చిద్విలాసా ! పరమపురుషా !
నీలమేఘశ్యామా, కలియుగ కల్కి రూపా !
వడ్డికాసులవాడా! తిరుమలేశా !
నారాయణా ! నమో నారాయణా ! ॥ శ్రీ॥

౨౦౭ ॥ ప॥
ప్ర॥ పండు వెన్నెల పసిడి రంగుల పూర్ణ చంద్రమా
కన్నె మనస్సు సిగ్గులా మబ్బులో దాచుకుంటావెందుకనీ?
ఎందుకనీ?
జ॥ జీవితం వెలుగు నీడల మయమనీ ,
వెలుగు విలువ తెలియ జెప్పాలనీ, తెలియ జెప్పాలనీ ॥ పం॥

॥చ॥
ప్ర॥ గల, గల పారే జలపాతమా యవ్వని జవ్వనిలా
ఉరుకు, పరుగులతో సాగరాన్ని జేరుకొంటా వెందుకనీ, ఎందుకనీ ?
జ॥ దుడుకుదనం కొంత వరకేననీ, సాగర గంభీరాన
గౌరవముందనీ,
నదికి సాగరం, స్త్రీకి పురుష సహకారం పూర్ణ జీవన సాఫల్యం
తెలుసుకొమ్మనీ, తెలుసుకొమ్మనీ ॥పం॥

॥చ॥
ప్ర॥ ముగ్ధ మోహన పరువమా! మాలతీ మందారమా!
విరబూసి అందం, సుగంధం వెదజల్లుతావెందుకనీ ?
జ॥ మంచి పనులుజేయుటలో ఆనంద ముందనీ
క్షణ బంగుర జీవితం సార్థకం కావాలనీ, కావాలనీ ! ॥పం॥

౨౦౮ ॥ప॥
తెలుసుకొని బ్రతకవే మనసా ఎక్కడో నున్న ఆనందములకు
అర్రులు చాప వలదు, ఉన్న దాన్ని పోగొట్టుకో గలవూ! ॥తె॥

॥చ॥
చెంతనున్న దానిలో, కొంతయినా శాంతి వెతుకు
గాలి మేడలు కట్టవలదు, గతము తలచి క్రుంగ వలదూ !
అందినంతలో ఆనంద ముందనీ ॥తె॥

॥చ॥
ఆనాడు తెచ్చిన వరము ఈనాడు మారదు
ఉన్న వారిని జూచి ఉద్రేక పడకు, లేని వారిని హీన దృష్టిచూడకూ
హెచ్చు తగ్గులు ఎందునూ గలదు. జీవితం వెలుగు నీడల మిళితం
॥తె॥

॥చ॥
ఐశ్వర్యములోనే కాదు ఆనందముండేదీ
ఆత్మ విశ్వాసమే అన్ని కలతలకు మందూ
కొదువలేని వారు లేరు. యిలలోన ఎందూ

శ్రీనివాసుని మదిలోన నమ్ము ముందు ॥తె॥

౭౦౭ ॥ప॥
నమామి నమామి శ్రీ వేంకటేశా।
నమామి, నమామి జయ తిరుమలేశా।
౧ వైకుంఠ వాసా లక్ష్మీ సమేతా। శ్రీ వేంకటేశా
౨ దశావతారా, జగదోద్ధారా। ,,
౩ చతుర్వేదపాణీ మత్స్యావతారా। ,,
4 కూర్మి నాయకా కూర్మరూపా। ,,
5 వసుధ రక్షకా వరాహ మూర్తీ। ,,
గోవిందా హరి గోవిందా। ,,

౬ ప్రహ్లాద రక్షక నరసింహా। ,,
7 వరురూప వామనా। ,,
౮ వీర పరశురామా। ,,
౯ సత్య పరిపాలా శ్రీరామా। ,,
౧౦ గీత నాథ శ్రీకృష్ణా। ,,
గోవిందా। హరి గోవిందా।

౧౧ భూత దయ బుద్ధదేవా। ,,
౧౨ కలియుగవాసా శ్రీనివాసా। ,,
౧౩ శ్రిత జన పోషకా। ,,
౧4 భక్తవత్సలా। ,,
౧5 భవ భయ భంజనా। ,,
గోవిందా హరి గోవిందా।

౧౬ అంజనాద్రి వాసా। ,,
౧7 ఆనంద నిలయా। ,,
౧౮ అమృత చరితా। ,,
౧౯ అండ, పిండ బ్రహ్మాండ నాయకా। ,,
౨౦ అక్షయ రూపా। ,,

నమామి, నమామి శ్రీ వేంకటేశా!
నమామి, నమామి జయ తిరుమలేశా!

21 ఆపద్బాంధవా! శ్రీ వేంకటేశా
22 అనాధ రక్షకా! ,,
23 అవనిజపాలా! ,,
24 ఆదిదేవా! ,,
25 అనంత రూపా! ,,
గోవిందా! హరి గోవిందా! ,,

26 వకుళానందనా! ,,
27 వనజా మోహనా! ,,
28 వాసుదేవా! ,,
29 విజయవరూపా! ,,
30 వసుదారమణా! ,,
గోవిందా హరి గోవిందా!

31 పద్మావతీ ప్రియా! ,,
32 పద్మనాభా! ,,
33 పన్నగ శయనా! ,,
34 పాప వినాశ! ,,
35 పావన చరణా! ,,
గోవిందా! హరి గోవిందా!

36. పావన రూపా! ,,
37 పద్మలోచనా! ,,
38 పరమానందా! ,,
39 ప్రసన్న వదనా! ,,
40 పక్షి వాహనా! ,,

నమామి! నమామి శ్రీ వేంకటేశా!
నమామి! నమామి జయ శ్రీనివాసా!
41 గోవిందా! గోవిందా! శ్రీ వేంకటేశా

42 గోవర్ధన గిరి గోపాలా ! ,,
43 గోకులానందా ! ,,
44 గీత గోవిందా ! ,,
45 గాన ప్రసన్నా ! ,,
గోవిందా! హరి గోవిందా !

46 శేషాద్రి వాసా ! ,,
47 శంక, చక్రధారీ ! ,,
48 శేష వాహనా ! ,,
49 శ్రితజన పోషణా ! ,,
50 శ్రీనివాసా ! ,,
గోవిందా! హరి గోవిందా !

51 వజ్ర కవచధారీ ! ,,
52 వృషభాద్రినాథా ! ,,
53 వకుళానందనా ! ,,
54 వరదా ! వరదా ! ,,
55 విశ్వనాథా ! ,,
గోవిందా! హరి గోవిందా !

56 బృందావన మురళీ ! ,,
57. భక్త మోహనా ! ,,
58 భక్తజనపాలా ! ,,
59 భోగ శయనా ! ,,
60 భద్రాచల రమణా ! ,,

నమామి! నమామి శ్రీ వేంకటేశా !
నమామి! నమామి జయ తిరుమలేశా !
61 **కస్తూరి తిలకా !** శ్రీ వేంకటేశా
62 **కౌస్తుభధారీ !** ,,
63 కళ్యాణమూర్తీ ! ,,
64 కమలనేత్రా! ,,

65 కోనేటి రాయా। ,,
గోవిందా। హరి గోవిందా।

66 కోటి సూర్య తేజా। ,,

67 కోదండ రామా! ,,
68 కోమల హృదయా! ,,
69 కనకాభరణా! ,,
70 శ్రీకాంత రమణా! ,,
గోవింద! హరి గోవిందా!

71 మధుసూదనా! ,,
72 మురళీ మోహనా। ,,
73 మందస్మిత వదనా। ,,
74 ముక్తి కారణా। ,,
75 ముగ్ధ సుందరా। ,,
గోవిందా। హరి గోవిందా।

76. ఆర్త నాథా! ,,
77 అభయ రూపా! ,,
78 ఆశ్రిత కరుణాకరా! ,,
79 అంబుజనాయకా। ,,
80 అంజన సుత కృపాకరా! ,,

నమామి! నమామి శ్రీ వేంకటేశా।
నమామి! నమామి జయ తిరుమలేశా।
81 నారాయణా! ,,
82 నంద, నందనా। ,,
83 నిత్య కళ్యాణా। ,,
84 నీరజ మోహనా। ,,
85 నీలమేఘశ్యామా। ,,

గోవిందా! హరి గోవిందా !

౮౬ కేశవా! ,,
౮౭ కృపానిధీ! ,,
౮౮ కాళియ మర్దనా! ,,
౮౯ కంసధ్వంసనా! ,,
౯౦ కామిత వరదా! ,,
గోవిందా! హరి గోవిందా

౯౧ భక్తవరదా! ,,
౯౨ భాగవత ప్రియా! ,,
౯౩ భజనమోహనా! ,,
౯౪ భాను తేజా ! ,,
౯౫ బహు నామ రూపా ! ,,
గోవిందా హరిగోవిందా !

౯౬ పాహిమాం, పాహిమాం! ,,
౯౭ పరమ పురుషా! ,,
౯౮ పాండవ ప్రియా! ,,
౯౯ పార్థ సారథీ! ,,
౧౦౦ పుండరీకాక్షా! ,,
గోవిందా! హరి గోవిందా !

౧౦౧ శుభములవరభూషణ! ,,
౧౦౨ శోభిత సుందర వదనా! ,,
౧౦౩ శుభ చరితా! ,,
౧౦౪ లలిత సుహృదయా! ,,
౧౦౫ సర్వలోక పరిపాలా ! ,,
గోవిందా !హరి గోవిందా !

౧౦౬ శ్రీ శేషాచలవాసా ! ,,
౧౦౭ శ్రీ హృదయేశా ! ,,
౧౦౮ శ్రీహరీ, శ్రీహరీ ! ,,
గోవిందా! హరి గోవిందా !

౨౧౦ ॥ప॥
మదిలో మెదలిన వేయి వెలుగుల వేంకటేశా !
గతిలో లయ తప్పిన వారికీ శృతి గలిపి
రాగ మంటించే అనురాగరూపా ఓ శ్రీనివాసా ! ॥మ॥

॥చ॥
సరిగమపదనిసా, సదా, సదా సప్త స్వరముల
శాశ్వత రవళిగా నీ ప్రేమనందించు
సప్తగిరివాసా! ఓ సప్త గిరివాసా ! ॥మ॥

॥చ॥
సరిగా, సరిగా నీ పదకృతినీ శృతిలయల
హోయలతో, నా మదిలో నీ ఆకృతి నిలపి
స్తుతించు రాగ వరము ప్రసాదించుమా !
గగన నీల శ్యామా, భక్త రంజన పరంధామా ॥మ॥

౨౧౧ ॥ప॥
చిరు, చిరునవ్వుల గోవిందా గోవిందా
చిదానంద రూపా ,, ,,
కళ్యాణ మోహన ,, ,,
కారుణ్య ధామా ,, ,,
కారణరూపా ,, ,,
కమల రమణా ,, ,,
నారాయణా ,, ॥చి॥
కస్తూరి తిలకా ,,
ఆనంద రూపా ,, ,,
అంతర్యామీ , ,,

అఖిల రూపేశా ,, ,,
ఆనంద నిలయా ,, ,,
ఆనంద ధాతా ,, ,,
ఆప్త బాంధవా ,, ॥చ॥
అవనిజపాలా ,,
సకల స్వరూపా ,, ,,
సమస్య హరణా ,, ,,
సాదు రక్షకా ,, ,,
గరుడ వాహనా ,,
సంగీత మోహనా ,, ,,
సంకట హరణా ,, ॥చ॥
సాకేత వాసా
పాపనాశనా ,, ,,
పతిత పావనా ,, ,,
పంకజనయనా ,, ,,
పార్ధసారథీ ,, ,,
పవిత్ర పురషా ! ,, ॥చ॥
పద్మనాభా
కలియుగ దేవా! ,, ,,
శ్రీ వేంకటేశా ,, ,,
వైకుంఠవాసా ,, ,,
శ్రీ శ్రీనివాసా ,, ,,
శ్రిత జనపోషా ,, ॥చ॥

౨ । ౨ ॥ప॥

వేంకటేశాయ వివిధ రూపాయ, నీకు విశ్వ మంగళం
వేదవేదాయ, దివ్య నాధాయ శ్రీనివాసాయ నీకు శ్రిత మంగళం
భవ్య రూపాయ, భక్త పోషకాయ నీకు భవ భక్తి మంగళం

॥చ॥

మత్స్య రూపాయ, వేద ముక్తాయ నీకు మహావేద మంగళం
కూర్మ దేవాయ, కూర్మ నేత్రాయ సర్వ కృపాయ నీకు కాంతీ మంగళం
వరాహ నామాయ, వసుధ మోహనాయ నీకు వరద మంగళం

నృసింహాయ, నారాయణాయ, ఉగ్ర రూపాయ నీకు సర్వ మంగళం
పరుశు రామాయ, పవిత్ర నామ దేవాయ నీకు పరమ మంగళం
రామ, రామాయ శుభనామ చరితాయ నీకు శుభ మంగళం

॥చ॥
వాసుదేవాయ, దేవకీ నందనాయ ఆనంద ప్రదాయ నీకు అమర మంగళం
బుద్ధ దేవాయ, భూత దయ హృదయాయ నీకు దివ్య మంగళం
కల్కి రూపాయ, కామితార్థ ఫలదాయ నీకు కరుణ మంగళం
కరుణ మంగళం

2 1 3 ॥ప॥
పద్మావతీ, పద్మ నాభుని పెండ్లి వైభోగము జూతామురారండీ
సుందర దృశ్యము కనులార జూచి తరింతుమురారండీ ॥ప॥

॥చ॥
అంబరాన్ని అందుకొనే పెండ్లి సంబరాలూ
ముత్యాల ముగ్గులు, దీపాల కోటి సరాలూ
రతనాల తలంబ్రాలు, రమ్యమైన దృశ్యాలూ ॥ప॥

॥చ॥
విశ్వమందు విచ్చేసిన దేవ, దేవతలు,
బంతులు దీరిన సంతులూ పండిత పురోహితులు
మంత్ర, మంగళ వాద్యాలు, మధుర భోజనాలూ
లోక కళ్యాణ వైభోగము, వైకుంఠ వివాహము ॥ప॥

2 1 4 ॥ప॥
కోనేటి తెప్పల్లో కొలువైన తిరుమల స్వామీ
మా లక్ష్మీచెంతలో చిరునవ్వు చిందిస్తు కులికేటి చెలికాడా
శరణం, శరణం శ్రీహరీ ॥కో॥

[illegible]

[illegible]

[illegible]
[illegible]
[illegible]

॥ చ ॥
ఇంద్రా, మునీంద్రా, దేవతలూ
పండిత, పురవాసులూ, సంతులతో సంతర్పణాలు
వేడుకైన వేద పారాయణాలూ, వైష్ణవ సాంప్రదాయాలూ ॥ క॥

॥ చ॥
శ్రీదేవి, శ్రీనివాసుల కళ్యాణ వైభోగమూ
నిత్యానంద వైకుంఠ సౌందర్యమూ
వివరము తెలిసిన వారికిది లోక కళ్యాణ సౌభాగ్యము ॥ క॥

2 1 7 ॥ ప॥
అమ్మవే నీవు బంగారు బొమ్మా! అలిమేలు మంగా!
ఏ పూజ చేశావో శ్రీనివాసుని ఎదన స్థిరమై నిలిచావు తల్లీ ॥ అ॥

॥ అను॥
కొమ్మవే నీవు కులుకులరెమ్మా! కొండంత దేవుని
కొంగునా ముడివేసుకొన్న కోమలాంగివి నీవు రమణీ!

॥ చ॥
కలికీ నీవు కలిదేవుని, కమల నేత్రాలతో కవ్వించు వేళా
కర్ణరంధ్రాలలో కమ్మని భాషతో మమ్ము కరుణించమని చెప్పవే దేవీ !
॥ అ॥

2 1 8 ॥ ప॥
నారాయణ! ముకుందా! గోవిందాయని తలువగ రాదా!
తిరుమల దేవుని నామము తరుణము దొరికిన సమయమున హరీ!
హరీ ! ॥ నా॥

॥ చ॥
వైభవ వాసుని శ్రీనివాసుని చిత్తమున స్థిరముగ నిలుపగ రాదా !
గడచిన సమయము తిరిగి రాదు, అస్థిర జీవితము గదా !
గ్రోలుము అరుదైన శ్రీపతి నామామృతమూ! హరీ! హరీ !

॥ చ॥
అఖిలమున అందరి వాడు! అందరికి అందెడు వాడూ !
అవనిజ ప్రియుడొక్కడే, అంతరంగమును ఆకలించు వాడూ !
తను, మనమును అర్పణ జేసి, జేయుము ద్యానము హరీ! హరీ! ॥ అ॥

౨ ౧ ౯ ॥ ప॥
పరమ పవిత్రా! పుణ్య చరితా! రామా! రామా !
లోకోద్ధామా! కోదండ రామా! రామా ! ॥ ప॥

॥ అను॥
అనుపమ గుణశీలా! అవనిజ పరిపాలా! రామా! రామా !
దురిత నివారక! దుష్ట శిక్షకా, సత్య పరిపాలా! రామా! రామా! ॥ ప॥

॥ చ॥
త్యాగ స్వరూపా! అనురాగ స్వభావా, అంజన సుత ప్రియ రామా!
రామా !
వానర సేవిత! వారధి బంధన! రాక్షస ఖండన! రవికుల రామా!
రామా !
లంకేశ్వర మర్దన! నిస్వార్ధ పరిపూర్ణా! నిర్మల రామా! రామా ! ॥ ప॥

౨౨౦ ॥ ప ॥
కొండలలో వెలసిన కొండంత దేవుడు వాడూ !
కోరిన వరములొసగే కలియుగ ధాముడు !
వాడే తిరుమల వేంకట రమణుడూ ! ॥ కొం॥

॥ చ॥
పుట్టలోన బుట్టిన వాడూ, చెట్టు గుట్టకు తిరిగిన వాడు !
గుట్టుగా పద్మావతిని జేపట్టిన సుందరాంగుడు !
గట్టిగా ఉరమున శ్రీదేవిని, నిలుపుకొన్న కోనేటి రాయడు !
వాడే తిరుమల వేంకట రమణుడు ! ॥ కొం॥

॥ చ॥
ఆర్తుల కొరకు అంజనాద్రిపై వెలసిన వాడూ!
కలి యుగమున కరుణతో భక్తుల బ్రోచే శ్రీనివాసుడు!
భక్త వత్సలుడు, భాగవత ప్రియుడు, ప్రేమస్వరూపుడు!
వాడే తిరుమల వేంకట రమణుడు! ॥ కొం॥

౨౨౧ ॥ ప॥
ఎవరికి ఎవరూ, ఏమీ గాని, మిథ్యా లోకమిది రామా!
నిజమిదని తెలుసుకొని, బ్రతకురా సోమా! ॥ ఎ॥

॥ చ॥
తన తప్ప నెరుగక పరతప్పలెన్నుట భావ్యము కాదురా రామా!
ఎవరి కర్మకు వారే బాధ్యులు, అంతర్యామి అందరి బంధువురా
సోమా ॥ ఎ॥

॥ అ॥
ధర్మము వదలకు బంధాలకు లొంగీ, వెంట రారు వెళ్ళే నాడు
పాప, పుణ్యములు వెంట నుండును మరువకురా సోమా! ॥ ఎ॥

॥ చ॥
ఈ రోజు నీదని, విఱ్ఱ వీగకు! రేపెవరు జూశారు రామా!
మదిలోన శ్రీనివాసుని మరచి పోకురా! సోమా!
మంచిలోనే మాధుర్యముందనీ, సత్యమే జయమని తెలుసుకోరా!
రామా! ॥ ఎ॥

౨౨౨ ॥ ప॥
నీ దయ జూపగ రాదా! ఓ శ్రీహరీ కరుణాకరుడవనీ
పేరు గడించిన దేవాది దేవా! తిరుమల వాసా! ॥ నీ॥

॥ చ॥
సత్యస్వ రూపా, సకలము దెలిసిన పురుషోత్తముడవూ
సమయమున బ్రోవగ రారా! కోరి భజించు వారలకు

కోర్కెలీడేర్చు స్వామీ! శరణు, శరణు శ్రీనివాసా ! ॥ నీ॥

॥ చ॥
ప్రేమ సాగరా! పెన్నిధి నీవే! ఆశ్రిత రక్షకా, ఆపద్బాంధవా!
జగతిలో వేరెవ్వరు లేరు, మొరలను విను వారూ !
శ్రీహరీ నీవే! శ్రితులకు దిక్కూ శ్రీమన్నారాయణా! ॥ నీ॥

223 ॥ ప॥
సంగీతము శారదాదేవి ప్రతి రూపము, కోమల గాత్రమూ
రాగ, తాళ నవరస భావయుక్తమూ కవితామయమూ ,
ఉల్లాస భరితము, తన్మయానందము సాహిత్య సాంగత్యము! ॥ సం ॥

॥ చ॥
నాట్యము మృదంగ, రాగ, తాళ మయము గౌరీ ప్రియమూ
హృదయ ప్రకటన, హావ, భావముల సంకేతమూ
తళుకు, కులుకుల భంగిమల కళానైపుణ్యము ॥ సం॥

॥ చ॥
సంగీత, నాట్యము అవినాభావ సంబంధ భక్తి మార్గమూ
సప్త స్వర తాళ రాగముల రసమయమూ
మోక్ష సిద్ధికి, భక్తి రక్తికి శారదా, శాంభవి ఉపాసము
పుణ్య జనులకు గలుగును భువిలోన ఈ తరుణము ॥ సం॥

224 ॥ ప॥
నారాయణా, హరి నారాయణాయని పాడరే
వైకుంఠనాథునీ, విమల నాభుని, శ్రీదేవి విభుని ! ॥ నా॥

॥ చ॥
పలు విధముల పలుకగ వలయు పావన గుణ శ్రీహరి నామమూ !
పంకజాక్షా! పద్మ వదనా! పద్మ చరణా! పాప విమోచనా !
పరి, పరి విధముల పలుకగ పావనమగును ఈ జన్మమూ! ॥ నా॥

॥చ॥
మదిలోని మాయ తొలగ వలెననిన మాదవుని కొలువ వలెను
కేశవా! మదుసూధనా! ముకుంద! మురళి మోహనా!
హరిని మదిని దలచిన భవముక్తి కలిగేను ! ॥నా॥

225 ॥ప॥
జీవితము నిమిత్తమని తెలుసుకోరన్నా!
జన్మ సాఫల్యము చెందవలెనంటే శ్రీనివాసుని
చరణములే శరణమని వేడవలెనన్నా!

॥చ॥
నీది నాదని ఏది లేదని సర్వము సర్వేశ్చయని
నీ మది తలచిన, సంకటములు సగము దీరునన్నా!
తాపత్రయములు విడచి తటస్థముగ నిలువుమన్నా!
కర్మ ఫలమనుభవించి తీరవలెనన్నా! ॥జీ॥

॥చ॥
జీవితమొక నాటకమని సర్వేశ్వరుడే సూత్రధారియని
తెలుసుకొని మసలిన, మనుగడ సుఖమగునన్నా!
సాగర గంభీరము సర్వ శ్రేష్టమని తెలుసుకోరన్నా
వేదాంత సారమిదేనని ఎరుగుట మంచిదన్నా! ॥జీ॥

226 ॥ప॥
హరి, హరియని కొలువగ రాదా శ్రీనివాసుని నామము
కరివరదుని గానము కమనీయ కర్ణాంమృతమూ ॥హ॥

॥చ॥
సిరి, సిరి మువ్వల శ్రీపతి రూపము నిజముగ దలచిన
శుభముల కలుగును, తొలగును దోషము దూరముగా
శ్రీహరి నామము పరమ పావన మంజుల రవమూ ॥హ॥

॥చ॥
పరి, పరి విధముల పద్మ నాభుని పరమాత్ముని
చరణములే గతియని నమ్మిన వారికి నిక్కముగ
పరమపదము తప్పక వరములై దొరుకునూ ॥హ॥

227 ॥ప॥
శ్రీపతి నామము తలచిన మదిలో వెలుగును తిరుమల వైభవం
మధురం, మధురం మురిపించే వైకుంఠ శ్రీనివాస నిలయం ॥ శ్రీ॥

॥చ॥
నయనానందం, నారాయణాద్రి సుదర వాసం
భక్త జన ప్రవాహం, భక్త వత్సల చరణం శరణం, శరణం
ఆనంద గోపురం, ఆనందమే ఆనందమే, ఆనందం ॥ శ్రీ॥

॥చ॥
అంజనాద్రి శిఖరం, అతులిత అందాల నిలయమూ
ఆది నారాయణ సన్నిధి వేద మంత్రాల మయమూ
మంగళకరమూ వేంకటేశుని రూప లావణ్యమూ ॥ శ్రీ॥

228 ॥ప॥
శ్రీనివాస ధ్యానము యిహ పరమునకు సోపానమూ
వేంకటేశుని నామము, ఆధ్యాత్మిక జీవిత పరమార్థమూ ॥శ్రీ॥

॥చ॥
శ్రీమన్నారాయణుని సన్నిధి, నిధులలో తరగనిదీ
అందరి సొంతము, శ్రీపతి సన్నిధి, ఉన్నతమైనదీ
కోరి కొలిచే వారికి అభయములొసగే కరుణానిధీ ॥శ్రీ॥

॥చ॥
భేద, విభేదములకు విభిన్నమయిన ఆనంద ఆలయమది
విశ్వ విభుని, సన్నిధి అపారమయినదీ

వివరము దెలిసిన వారికి పద్మ నాభుని మహిమ అనంతమైనది
॥శ్రీ॥

౨౨౯ ॥ప॥
అడుగడుగున మ్రొక్కులే, వేంకటేశ్వరా !
నీకు ప్రతిదినమూ పండుగలే, తిరుమలేశ్వరా !
అంతులేని సంపదల, సంబరాల శ్రితజనేశ్వరా ! ॥ అ॥

॥చ॥
ఒడలెల్లా నగలు, వజ్రాల తొడుగులూ
సింగారాల స్వామికి, బంగారు తొడుగులు
రమ్యమైన సిరితోడ, శృంగారపు నవ్వులూ ॥ అ॥

॥చ॥
శరణు కోరిన చాలు చెలిని గూడ మరచి
చెంగున ఆదుకొనే బంగారుస్వామివి నీవు
చిరు ముడుపులు చెల్లించిన చాలు, చింతలన్ని బాపేటి శ్రీనివాసా!
॥ అ॥

౨౩౦ ॥ప॥
శరణు, శరణు శ్రీనివాస! కరుణ జూడు చిద్విలాస !
తిరుమలలో వెలసినా శ్రీవైకుంఠవాసా ! ॥ శ॥

॥చ॥
శరణు, శరణు పద్మవదనా! పద్మలోచనా!
పద్మనాభ! పద్మావతీ మోహనా, పరమ పావనా !
పాహిమాం, పాహిమాం పరమ పురుషోత్తమా ! ॥ శ॥

॥చ॥
శరణు, శరణు నీ చరణములే, చతుర్భుజేశా !
సర్వ లోక పరిపాల చతుర! చతుర్ముఖ జనక
చతుర్వేద సారమా చక్రపాణి! జగదీశా! ॥ శ॥

231 ॥ప॥
శ్రీపతి కొలువు, శుభములకు నెలవు, పలు విధముల
పలుకుము హరి, హరియని శ్రీహరి నామము ॥శ్రీ॥

॥చ॥
విష్ణు నిలయము వైకుంఠము సర్వ శుభముల సుందర లోకము
భజన చేయుము, హరి నామధ్యానము పరమానందమూ
జ్ఞానము గలిగిన మనస్సుకు గలుగును ఈ భాగ్యమూ ॥శ్రీ॥

॥చ॥
భువిలోన సర్వము, భ్రమలతో నిండినదీ చంచల మైనదీ
శుభములు జేయుము, శ్రీహరి చరణములే శాశ్వతమూ
ఆత్మానందమునకు, అధ్యాత్మికమే ఆధారమూ ॥శ్రీ॥

232 ॥ప॥
మనుజుని బ్రతుకు భ్రమలతో నిండిన భ్రమరము వంటిది
భ్రమలకు లొంగక, నీకు నీవై బ్రతుకుట మంచిది ॥మ॥

॥చ॥
మనిషిలోని అంతరములు కర్మ ఫలముల ఫలితములూ
కామ క్రోధములే ప్రలోభములకు కారణములు
మద, మత్సరములు-మానవ జీవితనాశన హేతువులు ॥మ॥

॥చ॥
కలిగిన నీవు కలదు, కలదని కావరమొందక, కాని పనులు
జేయకూ
బుద్ధుద ప్రాయము ఈ బ్రతుకు, సద్వినియోగము జేయుము
గత జల సేతు బంధనము జేయకుమూ
ఎన్ని జన్మల పుణ్య ఫలము ఈ జన్మము, ఈ జన్మమూ ॥మ॥

233 ॥ప॥
నీ నామమే నా సర్వమూ సర్వేశా శ్రీనివాసా !
నీ ధ్యానమే నా ధ్యేయము జగదీశా! శ్రీ వేంకటేశా ! ॥ నీ॥

॥చ॥
జన్మజన్మల సాఫల్యము నిన్ను దలచే పుణ్యము
నిన్ను నమిననను సర్వము నీదే భారమూ
కృప తోడ కరుణించు ఈ జన్మ కాలము ॥ నీ॥

॥చ॥
దేవాది దేవా! ఓ వాసుదేవా! కోరి భజింతును నన్ను బ్రోవా!
కరుణాంతరంగా! కామిత వరద ! కారుణ్య రూపా !
గోవింద! గోవిందా! గోవింద! గోవిందా! ॥ నీ॥

234 ॥ప॥
వనమును ఘనముగ క్షేత్రము జేసిన వరదా వరదా
వందనములందుకొనేటి, కోనేటి రాయా
వనజ దళాక్షా! వైకుంఠవాసా! శ్రీనివాసా ! ॥ వ॥

॥చ॥
వసుదను బ్రోచిన వరాహ రూపా! తిరుమల నాయకా !
వల్మీకమున వెలసిన వేంకట రమణుడయిన వైకుంఠపతీ!
కలియుగ కరుణామూర్తి! కామిత వరముల శ్రీపతీ ! ॥ వ॥

॥చ॥
వకుళా నందన! ఆనంద సదనా! అవనిజ మోహనా !
ఆశ్రిత వందన! వందిత చరణా! పద్మనాభా !
జయ! జయ! భక్త పావనా! గరుడ వాహనా! భుజంగ శయనా! ॥ వ॥

235 ॥ప॥
ఎంత చూచినా కాంక తీరని నీ సుందర రూపము ఓ శ్రీనివాసా !

పొగడ నా తరమా, తీరని తపన నీ ఆరాధనా పద్మమోహనా ॥ఎం॥

॥చ॥
అందాలు వెదజల్లు ఆనంద మందిరము శిల్ప సుందర మయమూ
ఓంకార శబ్దాల మంత్ర మాధుర్యము మహానందమూ
ముగ్ధ మోహన రూపా! జగమును మరిపించే నీ సన్నిధానమూ
॥ ఎం॥

॥చ॥
ఎన్నరాని వైభవము నీది వేంకటేశా, వైకుంఠవాసా
నవరత్న మకుటము, లలాట కస్తూరి తిలకమూ
కాంతులీనేటి, కనక భూషణ సౌందర్యమూ !
పరిమళ భరిత పూమాల శృంగార లావణ్యమూ
శ్రిత పద్మ చరణా గోవిందా! గోవిందా ! ॥ ఎం॥

236 ॥ ప॥
స, రి, గ, మ, ప, ద, ని,సా సప్తగిరీశ శ్రీనివాసా !
సా, ని, గా, ప, మ, గ, రీ - సామరస గుణ స్వరూపా !
శరణు, శరణు శ్రీ వేంకటేశా ! ॥ ప॥

॥చ॥
నీ పదనిసాసా, గమ పదనిసాసా, దనిసాసా
నీ పద్మ చరణములనే నమ్మితి సదా, సదా
ప,ద,ని,సా, ద,ని,సా,స, ని,గ,మా,గ,రి,సా, రి,రి,సా,
స,మా,గ,మ, ప,ద , ని,సా,సా
కొలిచేటి గుణమివ్వరా సుగుణాల రాయా
శరణు, శరణు వేంకటేశ్వరా ॥ ప॥

॥చ॥
గగగ్గా, రిగమాగరి గమనిసా, నిసా, సా
గగన శ్యామ సుందరా, భక్త గమన వర మందిరా
సాసా, నినీ, దాదా, పదనినీ దపదనిసా, దనిసాసా
సమయానికి నను జేర దీసి సమాన రీతిగ సన్నుతించర

నిగమ రూపా శరణు శరణు వేంకటేశ్వరా ॥స॥

237 ॥ప॥
కోటి కోటి దేవతలు కొలిచేటి మేటి దేవరా !
నీ కొలువు కొండపైన స్వర్గమాయరా! స్వర్గమాయరా !
బంగరు గుడిలో మెరిసేటి శ్రీధరా! ॥కో॥

॥చ॥
ఎన్నెన్ని ఉత్సవాలు, అందమైన వాహనాలు
అంతులేని ఆడంబరాలు, అడుగడుగున వైభవాలు
ప్రతిరోజు తిరునాళ్ళు, పచ్చనపచ్చని తోరణాలు ॥కో॥

॥చ॥
భక్త జనుల కరుణించే కల్ప వృక్షమై, వెలసినావురా !
ఆప్త బంధు నీవైన ప్రేమ పెన్నిధి! శక్తి ముక్తి శ్రీనివాసా !
కలిలోన దైవమై దరి జేర్చే స్వామీ తిరుమలేశా! ॥కో॥

238 ॥ప॥
మనసున ఊహలే మధు గీతం, రాగ లహరుల సంయోగం
సరిగమల సంఘమమే తాళయుక్త మధుర సంగీతం ॥మ॥

॥చ॥
లయల హోయలూ, రాగ వల్లికలు, రాయంచ నడకలూ
గల, గల పారే సెలయేరు పరుగులూ, అలల హోరులు
చిట, పట చినుకులు, శీతల పవన లయలూ
శ్రీనివాసుని లీలలు మధుర, హావ, భావ రాగమే సంగీతము ॥మ॥

॥చ॥
భావోద్రేకమున శంకరాభరణ, భైరవి రాగాలు
ప్రేమ పూరిత భావాలు, మోహన, కళ్యాణ, గాంధర్వములూ
భక్తి రస ముక్తి మాణిక్యాలు, భూపాల సౌరాష్ట్ర
బిలహరి హిందోళ రాగ డోలికలు ఆనంద వాహికలూ ॥మ॥

239 ॥ప॥
చూడ ముచ్చటయిన వాడూ శ్రీనివాసుడు!
దేవేరి తోటివాడు నీల మేఘశ్యాముడు!
ముల్లోకాలేలేటి ముద్దు మోముగల వైకుంఠ నాథుడు! ॥చూ॥

॥చ॥
శ్రీదేవి ఒక వంక శ్రితులకు సిరులివ్వా
భూదేవి ఒక వంక, భువన పాలన జేయ
పొందుగా చెంతనుంచుకొన్న చతురుడు తిరుమలేశుడు ॥చూ॥

॥చ॥
వరములొసగే వరద రాజ వేంకటేశ్వరుడు
ముడుపు కాసుల వడ్డి గుంజేటి గడుసు వాడూ
వలచి, వలపించే భక్త సాగర ముక్తి దాత వాడే
పరమ శక్తి, యుక్తి శ్రీమన్నారాయణుడు ! ॥చూ॥

240 ॥ప॥
దివి నుండి భువికేతెంచిన శ్రీహరి రమణీ!
అమ్మ శ్రీ లక్ష్మీ క్షీరాబ్ధి తనయా శ్రిత జనపోషిణి!
సుమధుర భాషిణి, శుభ ప్రదాయినీ! ॥ది॥

॥చ॥
పద్మాసినీ, పద్మవదనీ, పద్మ వాసినీ, పద్మ నయనీ
పద్మ నాభ మోహినీ, కర పద్మ ధారిణీ! పద్మాంగినీ!
నీ పాదములనే పూజింతునమ్మా! ॥ది॥

॥చ॥
అష్టలక్ష్మివై, అరుణ కాంతుల కరుణలొలికే
పద్మావతివై! విలసిల్లు శ్రీనివాస హృదయ భామినీ!
అనిశమ్ము నిన్ను నమ్మిన మమ్ము కరుణించవమ్మా! ॥ది॥

241 ॥ప॥
ఎటుల కొలుతునో నీ దయ పొందగ నిరుపమ రూపా!
తెలియ రాక, తరసిల్లుతున్నా తిరుమలేశా! ఓ తిరుమలేశా! ॥ఎ॥

॥చ॥
అన్నమయ్య పాటల పరవశములో లీనమై పోయావా!
త్యాగయ్య కృతులలో తేలిపోతున్నావా!
క్షేత్రయ్య పదములు, జయ దేవుని గీతాలు
పురంధర దాసునికి దాసుడై మైమరిచి పోయావా! ॥ఎ॥

॥చ॥
భక్త పోషకా! దీన రక్షకుడని పేరు గడించిన శ్రీనివాసా!
శ్రిత జనహృదయనివాసా భూరమణీ మోహనా!
మణిమయ భూషణా! భుజంగ శయనా!
భానుతేజ! నను బ్రోవుమా శేషశైల శిఖరా భరణా ॥ఎ॥

242 ॥ప॥
నిన్నే నమ్మితినని నీ కెఱుక గదా అభయ మీరా! శ్రీనివాసా!
ఆదుకోరా! చిద్విలాసా! తిరుమలేశా! ॥ని॥

॥చ॥
దాసాను దాసుడవని ఖ్యాతిగాంచిన సత్ కీర్తి కిరీటీ!
సర్వ లోక సృష్టి దాత, సాదర భక్తికి దాసా
సర్వ సుఖశాంతి హిత, కాంతి లొలికే కల్కిరూప! ॥ని॥

॥చ॥
భ్రాంతిని పారద్రోలే జ్ఞాన జ్యోతివు నీవు, సచ్చిదానంద రూపా!
కామ రహిత, దయా సహిత తమోగుణ హర్తా!
వేగమే కరుణించరా! వేంకటేశ్వరా! వేంకటేశ్వరా! ॥ని॥

243 ॥ ప॥
పద్మ పాదముల వాడవు నీవు వేంకటేశా !
కొండ రాళ్ళ పై నిలచి గుడి, గోపురాలు
గిరి నిండా గుమ్మాలు జేశావు బళిరే! బళిరే! తిరుమలేశా ! ॥ ప॥

॥ చ॥
బ్రంహ్మాండమును మోసేటి పరబ్రహ్మ రూపా !
బలి రాజుని మూడడుగుల దానమడిగి ముల్లోకాలాక్రమించిన
దొడ్డ పాదముల గడుసు జగన్నాధుడవు వామనా !
రాతిని నాతిగ జేసిన పుణ్య పాదముల వాడవు రామ! రామా! ॥ ప॥

॥ చ॥
అడుగడుగున దండాలు నీ పాదములకు మొక్కించుకొంటావు !
నీ పాదములు నమ్మిన శ్రితులకు ఆశ్రితుడవైన లక్ష్మీ రమణా
శుభ పద్మ చరణా! వర శ్రీనివాస గరుడ వాహనా !
నీ పాద పంకజములే శరణం, శరణం శ్రీమన్నారాయణా ! ॥ ప॥

244 ॥ ప॥
కమలాపతే! కారుణ్య తిరువేంకటా చలపతే !
కారణా లొకోదరణ, జన రంజన శ్రీపతే ! ॥ క॥

॥ అను॥
సురముని బ్రహ్మాది దేవతలు నీ మహిమ గొనియాడ
నిన్ను వర్ణింప నా తరమా మదన మోహనా
శరణు వేడిన వారలకు కరుణ జూపే యదు నందనా ! ॥ క॥

॥ చ॥
సప్త గిరి పై స్థావరము జేసిన జగదీశా !
[illegible] నగములకు వరగ రాజు నీవే వేంకటేశా !
[illegible]యంగ నను చేరదీసి సేద దీర్చుమా శ్రీనివాసా! ॥ క॥

245 ॥ ప॥
దండాలు, దండాలు గోవిందా !
ఏడు కొండల స్వామీ గోవిందా !
గండాలు తొలగించే గోవిందా ! ॥ గో॥

॥చ॥
ఖండ, ఖండాలలో నీ అఖండ నామము గోవిందా !
తండోప తండాలు నీ భక్త బృందాలు, గోవిందా !
అండ, పిండ బ్రహ్మాండ నాయకా గోవిందా !
నీ అండ, దండలే మాకు కావాలి గోవిందా ! ॥ దం॥

॥చ॥
నీ గుడి నిండ లక్ష్మీ, బండారమే గోవిందా !
కోరినా వరములు, దండిగా మాకివ్వరా గోవిందా !
అండజ వాహనా మా జన్మ కారకుడవు నీవురా గోవిందా !
మా గుండె నిండుగ నీ వుండ భయమేల మాకు గోవిందా!॥ దం॥

॥చ॥
పండు వెన్నెల వంటిది నీ చల్లని గుడి గోవిందా !
కడు కన్నుల పండగై మము మెండుగా బ్రోచేవు గోవిందా !
రాముడు, కృష్ణుడు, శ్రీనివాసుడూ నీవు గోవిందా !
కన్న తండ్రివై కడు ప్రేమతో కాపాడు గోవిందా ! ॥ పం॥

246 ॥ ప॥
శ్రీనాథ! లోక భూషణా! శేషగిరి నిలయా! కరుణా !
పవిత్ర పాద ! పుష్పాలంకృత పద్మచరణా ! ॥శ్రీ॥

వందే త్రిలోక భూషణా! శేషగిరి నిలయా ! కరుణా !
సంకట హరణా ! పూర్ణ చంద్ర వదనా !
సుర, ముని నర వందిత సుచరిత, సుందర సుదర్శనా ! ॥ శ్రీ॥

॥చ॥
వేద, వేదాంత అపరమిత జ్ఞాన జ్యోతీ।
జలజాంకిత శ్రితజన పోషిత విఖ్యాతా
అపరిమిత ఆనంద భరితా, ఉత్తమ భక్తహితా। ॥శ్రీ॥

247 ॥ప॥
కేశవా మాధవా నిను నమ్మిన దానను దేవా!
భువనమున వెలసిన, భూరమణీ రమణా ! ॥ కే॥

॥చ॥
శ్రీనివాసా, శంక,చక్రధర! శ్రీధరా।
తిరునామాల సుందరా! కస్తూరి తిలక! కనకాంబరధరా!
పరమ పావనా! పద్మదళ నేత్రా! పద్మావతీ హృదయాకరా! ॥ కే॥

॥చ॥
కమలాపతీ, నీ పద కమలములనే నెర నమ్మితి
సాదర హృదయా, కరుణ జూపి నన్ను కావుమయ్యా శ్రీపతీ!
వెంకటాద్రి పై వెలసిన శేషాచలపతీ! ॥ కే॥

248 ॥ న॥
వేంకటరమణా! శ్రితజన పోషణా! భవ! భయ హరణా!
శ్రీనివాస! నారాయణా! నమో నారాయణా! ॥ వేం॥

॥చ॥
శ్రీపతి రమణా, కృపాకరా! పద్మనాభా! విశ్వ మోహనా!
గరుడ వాహన, గజ, తుర గాది వాహన, భుజంగ శయనా
శ్రీనివాస నారాయణా నమో నారాయణా! ॥ వేం॥

॥చ॥
రామ! రామ! అయోధ్య ధామ! నీలమేఘ శ్యామా
కలియుగదేవా తిరుమల వాసా, త్రైలోక నాథా పరంధామా।
శ్రీనివాస నారాయణా, నమో నారాయణా ॥ వేం॥

౨౪౯ ॥ ప॥
వేంకటేశా వేంకటేశా కోటి సూర్యతేజ ప్రకాశా !
వేంకటేశా వేంకటేశా సర్వ లోక పాల! సప్తగిరీశా ! ॥ వేం॥

॥ చ॥
వేంకటేశా వేంకటేశ ! వేదాంత హృదయ తిరుమలేశా !
వేంకటేశా వేంకటేశ ! విమల చరణ చిద్విలాసా ! ॥ వేం॥

॥ చ॥
వేంకటేశా వేంకటేశా దుఃఖ నాశ! దురిత దూర! భక్త దాసా !
వేంకటేశా వేంకటేశ ! పాపముక్తా పద్మతేజా! శ్రీనివాస ! ॥ వేం॥

॥ చ॥
వేంకటేశా వేంకటేశ ! అనంత రూప! ఆనంద నివాసా !
వేంకటేశా వేంకటేశ ! పాహి, పాహి పరమ పురుష చిద్విలాసా॥ వేం॥

౨౫౦ ॥ ప॥
వందే వైకుంఠవాసాయ, విష్ణువాయ
కలియుగ సంరక్షకాయ, శ్రీ వేంకటేశాయ
వందే తిరుమల నివాసాయ ! నిర్మలాయ ! ॥ వందే॥

॥ చ॥
వందే మందస్మిత వదనాయ! లక్ష్మీ కాంతాయ !
వరాహ రూపాయ! వామనావతారాయ !
వందే ముకుందాయ! వజ్ర మకుట ధారణాయా ! ॥ వందే॥

॥ చ॥
వందే తిరునామ సుందరాయ! తిరుచుల నివాసాయ !
చేతధారి శంకు, చక్రాయ! [illegible] !
వందే [illegible] !
భక్త [illegible] ! ॥ [illegible]॥

॥చ॥
వందే లక్ష్మీ హృదయేశాయ! పంకజ నాభాయ!
అభయ రక్షకాయ! అగణిత గుణశీలాయ!
వందే ఆది నారాయణాయ! అగ్రదేవాయ!
అచంచలాయ! అసుర ఖండితాయ! అమరేంద్రాయ! ॥వం॥

251 ॥ప॥
పాలింపగ రారా! పన్నగ శయనా! మాంపాహి పరమేశ్వరా!
సర్వ లోక సంరక్షక! సలలిత సుందర లక్ష్మీ హృదయేశ్వరా! ॥పా॥

॥చ॥
శ్రీపతివి నీవే,! సప్తగిరి పతివి నీవే! కరి ప్రాణ రక్షకుడవు నీవే!
వైకుంఠపతీ! తిరుమల తిరుపతి గరుడాచలపతివి నీవే!
సర్వ చరా చర గతివైన, అక్షయ అమర పతి నీవే! ॥పా॥

॥చ॥
శరణు, శరణు శ్రీనివాసా! శ్రిత మంగళ కారణా!
నా అంతరంగాన, విలసిల్లిన, అంబుజ నయనా!
నిఖిల రూపమ్మై నిలచిన, నిర్మలానందస్వరూపా! ॥పా॥

252 ॥ప॥
హోయి, హోయి హరి నామము ఆనంద మూ
మధుర ఊహల శ్రీహరి గానము పరమ పావనమూ
బహు రూపముల శ్రీపతి కృపా విలాసములభజించుము ॥హో॥

॥చ॥
హోయి, హోయి రవితేజ రామ చంద్రా
ఒకే మాట, ఒకే బాణమూ, అసుర వంశ ధ్వంసమూ
రవికుల కిశోరమూ రావణ సంహరణము ॥హో॥

॥చ॥
హాయి, హాయి కృష్ణలీల కేళీ విలాసమూ
భక్త బృందావనము, విశ్వ రూప గీత జ్ఞానము
పరమ పావనము హరి నామ పారాయణము ॥హా॥

॥చ॥
హాయి, హాయి తిరుమలేశుని సన్నిధానము పవిత్రము
కలియుగ కృపాకటాక్ష అభయ రూపము అతి సుందరము
శ్రీనివాస ధ్యానమూ యిహపర సౌఖ్యము ముక్తి దాయకమూ ॥ హా॥

253 ॥ప॥
శరణం, శరణం శ్రీపతే నీ పదకమలములే మాకుగతీ
స్మరామి, స్మరామి శ్రీ వైకుంఠ వేంకటాచలపతీ ॥శ॥

॥చ॥
శరణం, శరణం త్రైలోక్య పూజిత మధుసూదన వాసుదేవా।
శరణం, శరణం శ్రీహరి నామ జపం, సదా శుభకరమూ
స్మరామి, స్మరామి వకుళానందనం! యదు వంశాంకురం!॥శ॥

॥చ॥
శరణం, శరణం లక్ష్మీ నారాయణం! శ్రిత పోషిత శ్రీకర రూపం!
శరణం శరణం సర్వాలంకార శుభకర రూపం।
స్మరామి, స్మరామి సంగీత ప్రియ శ్రీనివాసం, పాప విమోచన
పరమేశం ॥శ॥

254 ॥ప॥
మంగళం, మంగళం అలిమేలు మంగకు యిలలోన అలరారు తల్లికి!
శ్రీహరి హృదయాన కొలువైన కులుకుల సిరి నీకు శుభ మంగళం!
॥మం॥

॥అను॥
బంగరు గుడిలో తరగని సిరులతో విలసిన చిరునగవుల తరుణికి!
శ్రీనివాస రమణికి, కలిమి వరదాయినీ భక్త రంజనికీ నీకు!
శుభమంగళం ॥మం॥

॥చ॥
విశ్వమోహినీ! విమల రూపిణీ! కృప వరదాయినీ! శుభ చరణికి
కౌస్తుభ మణిమయ భూషణీ, కుసుమాలంకృత పద్మ నయనికీ
మందస్మిత మంగళాకారిణికి, శుభములొసగె నీకు సదా మంగళం!
॥మం॥

255 ॥ప॥
అష్టైశ్వర్యాధికారిణీ, గుణదాయినీ అమర రూపిణీ
శ్రీలక్ష్మీ, శుభ లక్ష్మీ, శరణు, శరణు చల్లని తల్లీ ॥అ॥

॥చ॥
మంగళదాయినీ, మానినీ, శ్రీహరి కామినీ
యిహ పరముల, శత విధముల శుభదాయినీ
రమణీయమణీ, దేవగణ పూజిత పుణ్య చరణీ ॥అ॥

॥చ॥
దేవీ స్వయం ప్రకాశినీ! సద్గుణ భూషణీ
హరి, హర బ్రహ్మాది దేవ వందిత వైష్ణవ రూపిణీ
కుంకుమ శోభిత మణిమయ దివ్యాభరణీ ॥అ॥

256 ॥ప॥
అమ్మరోయమ్మ! అలిమేలు మంగమ్మ! మాపాలి దైవమే నీవమ్మా!
గోవిందుని గుండెలో! గుడి కట్టుకొన్న వన్నెల చిన్నారి బొమ్మా ॥అ॥

॥అను॥
కొమ్మ కొమ్మలో రెమ్మ రెమ్మలో, ఏడు కొండల్లో నిండినావమ్మా!
అందాల పూబోణి! ఐశ్వర్య రాణి! విశ్వమోహిని నీవమ్మా! ॥అ॥

॥చ॥
ఎన్నెన్ని పేర్లు నీకున్న వమ్మా! శ్రీదేవి! భూదేవి! పద్మావతీ! నీవెనమ్మా
అష్ట లక్ష్మివై అలరారు నీవు, సృష్టిదాతకు తల్లివి నీవేనంటా!
సంద్రమే పుట్టిల్లు, శ్రీనివాస హృదయమే నిలయమంట! ॥అ॥

॥చ॥
యింటింట దీపమై వెలిగేవు నీవు మా కలల బంగారు పంటా!
నీ చల్లనీ చూపు మా వెంట నిలుపు కోటి దండాలు అందుకోవమ్మా
శుభ కల్పవల్లీ, కరుణించు తల్లీ, కరుణించు తల్లీ ॥అ॥

257 ॥ప॥
శేషాద్రి నిలయా, క్షీరాబ్ధి శయనా లక్ష్మీ నారాయణా
పాహిమాం, పాహిమాం నారాయణా, నమో నారాయణా ॥ శే ॥

॥చ॥
అవనిజ పాలా, ఆనంద లోలా అగణిత గుణశీలా
కరుణ కృప వర మాలా, భక్త జన పరిపాలా
పాహిమాం, పాహిమాం నారాయణా, నమో నారాయణా ॥ శే ॥

॥చ॥
సిరిధర మురారీ, వృషభాద్రి శేఖర, శంకు, చక్రధారీ
భక్త పోషిత భువన పాలకా, త్రిభువన పూజిత హరి, హరీ
పాహిమాం, పాహిమాం నారాయణా, నమో నారాయణా ॥ శే ॥

258 ॥ప॥
కరుణించవే కమల వాసినీ, కృపవర రాగిణీ
కలిమి తరుణీ, కమలనాభ భామినీ ॥క॥

॥చ॥
కమలాక్షిణీ, కామిత వర, కడలి స్వరూపిణీ
ధన వరదాయినీ, దామోదర కామినీ, సుందర రమణీ

నీ చరణములనే నమ్మితిని సదా శ్రిత చరణీ ॥క॥

॥చ॥
కనకా భరణ శోభిత, రత్న, మణి మయ భూషణీ
శాంతి సమావృత మందస్మిత జ్ఞాన వికాసినీ!
మంగళాకారిణి, శుభ మంగళ వరధాయినీ!
నమామి, నమామి పాపనాశినీ, విజయ ప్రధాయినీ! ॥క॥

259 ॥ప॥
క్షీర సముద్భవ చంద్ర సహోదరీ, మాధవ సుందరీ!
మంగళ దాయినీ, మహీధర మానినీ, శాంతి ప్రధాయినీ!
సుందర లోచని, సురుచిర వాంఛిత వరధాయినీ! కళ్యాణీ!
జయ, జయ శ్రీ లక్ష్మీ శ్రీహరి రమణి నమోస్తుతే ॥క్షీ॥

॥చ॥
కుంకుమ శోభిత, కౌస్తుభ మణిమయ సుందరి! శాంతిమతీ!
కమలాక్షి, కామిత ఫలదా, భక్త జనాశ్రిత పాదయుతే
కమల వాసినీ! కేశవ కామినీ, కల్మశ నాశినీ! సుగుణమతే!
జయ, జయ శ్రీలక్ష్మీ శ్రీహరి రమణి నమోస్తుతే! ॥క్షీ॥

॥చ॥
పద్మ లోచనా! పద పద్మ చరణీ! పద్మ నాభ బామినీ!
పావన రూపిణీ! సుమదుర భాషిణీ! సుందర సుహాసినీ!
మధుసూదన భామినీ! మందస్మిత రాగ జననీ!
జయ, జయ శ్రీలక్ష్మీ, శ్రీహరి రమణీ నమోస్తుతే! ॥క్షీ॥

॥చ॥
శ్రీహరి సాంమ్రాజ్ఞీనీ, సుర, ముని, నర పూజిత చరణీ
జ్ఞాన వికాశినీ, వివశ నాశినీ, సన్నుత విజయ రూపిణీ!
వైభవ, వైకుంఠ విలాసినీ! వేద మంత్ర ముగ్ధ మోహినీ!
జయ, జయ శ్రీలక్ష్మీ, శ్రీహరి రమణీ నమోస్తుతే ॥క్షీ॥

౨౬౦ ॥ప॥
సుగతి నీవే దేవీ భారతీ, శుభ కళాంజలి ప్రగతి నియతీ
సృష్టి పిత ప్రియసతీ, సకల చరాచర జ్ఞాన సరస్వతీ ! ॥సు॥

॥చ॥
సర్వకళా విద్యాంస సుమతి, సుర, చిర దివ్య
వేద గ్రంథ పూజిత హస్త మహతి, సదాజ్ఞాన ముద్ర జగతి
సంగీత కళా ప్రపూర్ణ నాయకీ, శాంతి సమావృత చంద్రముఖీ! ॥సు॥

॥చ॥
దేహి, దేహి జ్ఞాన ప్రదాయినీ, కాంతి వర శాంతి రూపిణీ!
సర్వాంశ కళా భరిత, విశ్వ కళ్యాణీ, వీణాపాణీ!
విషాద వినాశినీ, విద్య ప్రదాయినీ వైదిక రూపిణీ
ప్రణమామి, ప్రణమామి బ్రహ్మ భామినీ ॥సు॥

౨౬౧ ॥ప॥
వైకుంఠ వేంకటేశా! లక్ష్మీ సమేతా! సప్తగిరి పతే!
మణిమయ, సుందర మందిర! ఆనంద నిలయే
కామిత, కలియుగ రక్షక, భువన పాలక వృషబాద్రి పతే!
జయ, జయ నీలమేఘశ్యామా, శ్రీనివాసా నమోస్తుతే ॥వై॥

॥చ॥
భయ హర! భక్త వర! కరుణాకర! సుస్థిర గణాకరా!
రథ, గజ, తురగాది వాహన వైభవ సంపన్న స్థితే
ఖగ వాహన, క్షీరాబ్ధి శయన సుందర మూర్తీ
జయ, జయ నీలమేఘశ్యామా, శ్రీనివాసా నమోస్తుతే ॥వై॥

॥చ॥
మంగళ వాద్యమనోహర వేద మంత్ర ప్రసన్నమతే
సుర ముని నర పూజిత, పద్మ చరణ సర్వలోకైక పతే
ఆశ్రిత వత్సల, అగణిత గుణ, గణ అచంచల శీలమతే
జయ, జయ నీలమేఘశ్యామా, శ్రీనివాసా నమోస్తుతే ॥వై॥

॥చ॥
పాపహర, ప్రజ్వలిత, లలిత, సుందర రూప శ్రీపతే
రత్న భూషణ, పీతాంభర దర, పుష్ప మాలాలంకృతే
నిత్య కళ్యాణ రూప, వాంఛిత వరదాయక ప్రసన్నమతే
జయ, జయ నీలమేఘుశ్యామా, శ్రీనివాసా నమోస్తుతే ॥వై॥

॥చ॥
విశ్వరూపా! విమల చరితా! శత్రు వినాశకా! చక్రపతే।
విజయ రూపం! వివేక మనఃతత్వం! తాపస గుణ శీలమతే !
కోటి సూర్య తేజా! వేదాంత మూర్తి! విశ్వపతే !
జయ, జయ, నీలమేఘుశ్యామా శ్రీనివాసా నమోస్తుతే

262 ॥ప॥
తిరు వేంకటాద్రి పై వెలసిన త్రిలోక దేవ వేంకటేశ్వరా!
శ్రీ వరదా, శ్రిత జన కృపాకరా! వైకుంఠ కలియుగేశ్వరా ! ॥తి॥

॥చ॥
హరి, హర బ్రహ్మాది, వందిత జగదైక తిరుమలేశ్వరా!
శుభకర, సుందర వదనారవిందా! పద్మావతి హృదయేశ్వరా !
పాపహర, కళ్యాణవర, కమల మనోహర తిరునామ సుందరా! ॥ తి॥

॥చ॥
భయ హర, చక్రధర, భక్త జనవర శ్రీనివాస శ్రీధరా
కమలాకర, కనక పీతాంబర, గణనీయ గుణాకరా
జయ, జయ శ్రీహర, సదానంద పరాత్పరా, సప్తగిరీశ్వరా ॥ తి॥

263 ॥ప॥
స్మరణం, స్మరణం తిరుమలేశుని, తిరునామ జపనం గోవిందం
శ్రీపతి కృపాకటాక్షం, వృషభాద్రి సంసేవిత ఫలం ॥స్మ॥

॥చ॥
ధన్యం, ధన్యం జీవన పరమార్థం, భగవన్నామ స్మరణం
శరణం, శరణం, సదాశ్రీనివాస పదకమల చరణం
మహానంద భరితం, భజరే సప్తగిరినామ పారాయణం ॥స్మ॥

॥చ॥
భయహరం, సంసార సాగర బంధ విమోచనం శ్రీపతి ధ్యానం
నిత్య నూతనం, శ్రవణానందకరం, శ్రీహరి భజనం
సస్య శ్యామలం, సర్వేశ నామం, శోక వినాశకం, శుభప్రదం ॥స్మ॥

264 ॥ప॥
మందస్మిత వదనారవింద సుగుణ మకరంద గోవిందా
తరుణీ హృదయానంద, శ్రిత మంగళ దయానందా ॥మం॥

॥చ॥
కమలాక్షి లక్ష్మీ మోహనా, చారుహాస, చంద్రవదనా
సర్వ లోక పూజిత సర్వ శ్రేష్ఠ సుస్థిర కృప భూషణా
దోష నివారక దురందరా, భువనోద్ధార, భక్త మోహనా ॥మం॥

॥చ॥
అక్షయ రూపా! ఆది మద్యాంత రహిత! ఆశ్రితానందా!
గీత గోవింద,! భక్త పరమానంద! యదుకులానందా!
పాహి ముకుందా! పాహి ముకుందా! పాహి ముకుందా! ॥మం॥

265 ॥ప॥
వందనము, వందనము గోవిందా!
సక్కనయిన దేవుడా, గోవిందా! ॥వం॥

తెల్లనయిన కన్నులోడ, నల్లనయిన ఒళ్ళోడ
ఒళ్ళంత నగలోడ, నాణ్యమయిన నవ్వోడ
పువ్వంటి మనసోడ, పూజలన్నీ నీకాడ ॥వం॥

॥చ॥
వచ్చాము నీకాడ, యివ్వరా నీ నీడ, బంగారు కొండా
దండాలు, దండాలు, పబ్బాల కొండలోడ
యివ్వరా ఆదరం, ముత్యాల నువ్వులోడా ॥వం॥

॥చ॥
చింతలన్నీ నీ కాడ, మరిచేము సిన్నోడ
అందాల మొనగాడ తెలపరా నీ జాడ
ముచ్చటయిన మొహమోడ, మచ్చలేని మాధవుడా ॥వం॥

266 ॥ప॥
వలచి కొలచితిరా! దేవ దేవా! చతుర్వేద పాద వేంకటేశా!
ఆది! అంతము నీవేనని అంతరంగమున తలచితిరా శ్రీనివాసా!
॥వ॥

॥చ॥
జ్ఞానము నీవే! ధ్యానము నీవే! వరదానము నీవే పరాత్పరా!
సురముని! నర శ్రితజన ప్రాణనాథా! నీవే పరమేశ్వరా!
కుసుమాలంకృత, మంత్ర ముగ్ధ మనోహరా! ॥వ॥

॥చ॥
నిను విడజాలను, జాలము చేయక నను బ్రోవుము శ్రీహరీ!
శరణశరణని, నినునమ్మితి, సద్గతి జూపుమా గిరిధారీ!
రాజీవలోచనా! రాగసుదర్శనా, రమ్యశుభ చరణా! ॥వ॥

267 ॥ప॥
ఆనందమే ఆనందమూ నీనామ సౌందర్యమూ, శ్రీనివాసా
ఆనందమే ఆనందమూ నీ రూప లావణ్యము ఆనందవాసా ॥ఆ॥

॥చ॥
కోటిబాను సూర్య ప్రకాశా, రత్న కిరీటధర సుందరేశా
లలాట ఫలక తిరునామ తిరుమలేశా, శ్రీవేంకటేశా,
మందార, మకరంద, మందస్మిత వదనారవింద తిరుమలేశా ॥వ॥

॥ చ ॥
శంక, చక్ర ధీరజేంద్రా, అభయ హస్త విజయచంద్రా
హృదయ కుశుమ, కోమలాంగ, దయా భరిత అంతరంగా
ఆర్త త్రాణ పరాయణా! నారాయణా! నమో నారాయణా ॥ ఆ॥

268 ॥ ప॥
జో, జో, శేష శయన! లక్ష్మీ లోలా భువన పాలా సప్తగిరి వాసా!
నీ కథలన్నీ కవితగా పాడెద, ఆనంద బాలా! జో! జో! ॥ జో॥

॥ చ॥
నీ లీలలన్నీ రాగ సుధా మాలగా, వినరా వీనులవిందుగా
కలలలో తేలిపో! నీ వలపుల జగతిలో పొందుగా!
కమల నేత్రా! నందనందా! మధురగాత్ర! పరమపురుషా! జో! జో! జో!

॥ చ॥
తీయగా! హాయిగా! లాలి పాడెదా! పవ్వళించరా! శ్రీనివాసా!
శేషశయన! సర్వరక్షకా! గరుడ వాహనా! వేంకటేశ్వరా!
సృష్టిదాత! భక్తపాలా! ముక్తి వరద తిరుమలేశ్వరా! జో! జో! జో!

269 ॥ ప॥
కమల తరుణి విభవా! కన్న తండ్రివై కరుణించవా!
పలి, పలి విదముల వేడు చుంటిగా! నా మనసెరుగవా! ॥ క॥

॥ చ॥
నీ దీటు వేల్పు వేరు లేరనీ ధాటిగా శ్రీ వేంకట రమణా!
కరుణా భరణా! కలత విమోచనా! కమలలోచనా! ॥ క॥

॥ చ॥
ఆశ్రిత రక్షకా! ఆప్త బాంధవా! అంతర్యామీ! స్మరామీ! స్మరామీ!
కర్మ విమోచనా! కామిత ఫలదాతా! నమామి! నమామి!
నీరజ ప్రియ మోహనా! నిర్మల గుణాకరా! పాహిమాం! పాహిమాం!
శ్రీనివాసా! ॥ క॥

270 ॥ప॥
సదా ధ్యానము, శ్రీనివాస నామము పరమ పావనము
బహు రమ్య రూపముల, అవతారము, శ్రీహరి దివ్య స్వరూపమూ
॥సు॥

॥అను॥
క్షీరాబ్దిశయనా! శ్రీమన్నారాయణా! శ్రిత మంగళ చరణా!
కృపాకరా! కరుణించుమా! దీనురాలనూ! ॥సు॥

॥చ॥
శ్రీహరి రూపము ఊహాతీతము, కమనీయ భావమూ!
కామిత ఫల వరదానము! ఆధ్యాత్మికానందమూ!
కొలచిన వారికి, కోరిన వరముల సంప్రాప్తమూ! ॥సు॥

271 ॥ప॥
అందాలకు ఆలవాలము తిరుమలేశుని ఆలయమూ!
శిల్పాల, సప్తశిఖరాల సుందర శ్రీనివాస నిలయమూ! ॥అం॥

॥చ॥
భోగ, భాగ్యాల వైకుంఠమూ, శ్రీపతి స్థిరవాసమూ!
వాద్యాల ఘోషలు, వాహనాల నేత్ర పర్వమూ
భక్తుల క్షేత్రము, భక్తి, ముక్తికి, మూల సూత్రమూ ॥అం॥

పాపాలు దీర్చేటి పుణ్య తీర్థాల తిరుమల పురమూ!
భూలోక స్వర్గమై వెలసి విలసిల్లుతున్న సుందర వనమూ!
పర్వాల పుణ్య స్థానమూ, పద్మనాభుని వాసమూ! ॥అం॥

272 ॥ప॥
ఎన్నటికి దయ గలుగునో కాఠిన్యము వదలి నను బ్రోవరా శ్రీహరీ
నీ పదముల నమ్మితిరా! దయతో ననుబ్రోవరా! ॥ఎ॥

॥చ॥
అడుగడుగున నిన్నే తలచితిరా పరమాత్మా।
కొంతైన కనికరము జూపరారా! దేవాది దేవరా।
సకల జీవాధారము! విశ్వచరాచరము నీవేరా నమో నారాయణా!
॥ఎ॥

॥చ॥
సాగర నిలయా! సన్నుత హృదయా! శ్రీనివాసా।
సకలాభీష్ట సిద్ధికరా! పరమ పావనా!
శరణు, శరణూ గరుడ వాహన, కనుల మోహనా! ॥ఎ॥

273 ॥ప॥
సరిరాదు సకల సుఖముల సారము శ్రీనివాస నామ స్మరణకి
నారాయణ మంత్రము, అమృత తుల్యము, అత్మానందమూ
గోవిందా! గోవిందా! అచ్యుతా ముకుందా। ॥స॥

॥చ॥
పరి, పరి విధముల శ్రీపతి ధ్యానము, పరమానంద భరితము।
పలు రూపముల సుందరము, పరమ పదమునకు ప్రధానము।
గోవిందా! గోవిందా! అచ్యుతా! ముకుందా। ॥స॥

॥చ॥
కొలిచిన చాలు శ్రీహరినీ, తొలగునయా చీకటి తెరలూ
ధ్యానము జేయుము సదాశ్రీహరి నామమూ
గోవిందా! గోవిందా! అచ్యుతా! ముకుందా! ॥స॥

274 ॥ప॥
జయము, జయము వరదా, భక్తపాల శ్రీనివాసా।
శుభ చరిత, పద్మనాభ తిరుమలేశా! ॥జ॥

॥చ॥
అంబుజాక్ష! మందహాస! అల్మేలు మంగప్రియా!
సూర్య తేజా చంద్ర వదన, సర్వ సుగుణ సార్వభౌమా

అనంత అనురాగ హృదయ, భక్తాంతరంగ స్థిరనివాసా! ॥ జ॥

॥ చ॥
పాపహరణ! వరపత్రశయన! వాలజ శ్రీ బృంగా !
రంగ, రంగ వైభోగ శృంగ, అలమేలు మంగా సుందరాంగా !
శరణు, శరణు ధీరజేంద్ర, సకల జగతి హృదంతరంగా ! ॥ జ॥

275 ॥ ప॥
లీలా మనోహర! భక్త పాల ! పరాత్పర! దశావతారా !
కలియుగ పాలా! కమలాలోలా! కామిత వరశీలా ! ॥ లీ॥

॥ చ॥
శ్రిత జన దుఃఖహరా! శ్రీకరా! భూరి భూషణా !
కాంచనాంభరదర, కౌస్థుభమణిమయ సుందరా !
శంక, చక్ర, గదాయుధ వీరా! అభయ హస్తాంభుజ వీరా! ॥ లీ॥

॥ చ॥
త్రిలోక రక్షకా,! సృష్టి దాత! మహాపితా! శుభ సంకేత !
సౌమ్య రూప! సర్వపాపహరా! సాధువల్లభా!
శరణు శరణు, క్షీరాబ్ధిశయన! శ్రితజన శ్రీనివాసా ! ॥ లీ॥

276 ॥ ప॥
గోవిందార్చిత, భక్త రక్షక పరమానందా నమో, నమో !
వేంకట రమణా, వేదాంత శుభ వదనా నమో, నమో ! ॥ గో॥

॥ చ॥
సప్తగిరి నాయకా! సమస్త సుగుణ దాయకా! అరవింద వదనా!
దీన జన పరివేష్టిత, దయాంశ సుందరేశా, సహస్రనామదేయా
సూర్యతేజ ప్రకాశా! సుందరేశా! శుభ వరదాయకా! నమో, నమో!
॥ గో॥

॥ చ॥
దయ హృదయా! పరమాత్మ! తాపస రూపా! తాపని వారకా !
వేదాంత తత్వమూర్తీ! సదా సమ్మోహనా! శాంత ప్రియ దాయకా !
కలియుగ సంరక్షకా! ఆశ్రిత రక్షకా శ్రీనివాసా నమో, నమో !
॥ గో॥

277 ॥ ప॥
ములిపెముతో వేడుతున్నా కరుణ జూప కోరుతున్నా వేంకటరమణా !
మదిలోన కోలిరలు దీర్చువాడవు నీవేనని, మనసార నమ్ముతున్నా
శ్రీరమణా ! ॥ ము॥

॥ చ॥
కలియుగదేవా! కరుణా సాగర శ్రీరమణా !
కోలిన వరములు, నిను నమ్మిన వారి పరములే శ్రీధరా !
దయాస్వరూపా, పద్మావతీ హృదయాంకితా! ఆనందనిలయా! ॥ ము॥

॥ చ॥
అవనిజన మోహనా గోవిందా! అఖిలలోక నాయక గోవిందా!
ఆర్తజన రక్షక గోవిందా! భక్త జన రక్షక గోవిందా !
ఆర్తి జన పూజిత గోవిందా! అరుణ ప్రకాశా గోవిందా ! ॥ ము॥

278 ॥ ప॥
కళ్యాణమే ! రంగ, రంగ వైభోగమే! లక్ష్మమ్మ సౌభాగ్యము
వైకుంఠ నాథుని కళ్యాణమూ! లోక కళ్యాణమూ ! ॥ క॥

॥ చ॥
కళ్యాణ తిలకమూ కస్తూరి గంధము, కమలాలహారము
కమనీయము సుందరము, కన్నులకు పండువ వివాహము
కనులార జూడండి కలిగేను పుణ్యమూ ! ॥ క॥

॥ చ॥
పోయరే ముత్యాలు, వేయరే తలంబ్రాలు, చల్లరే పన్నీరు
మ్రోగించరే భేరీలు, మంగళ వాద్యాలు, వేద మంత్రాలు

మంగళ సూత్ర మురిపాలు, మరి ఎన్నో వేడుకలూ ॥ క॥

॥చ॥
పంచరే తాంబూలగంధాలు, పరిహాస వాక్యాలు
పరమ సంబరాలు, జోరుగా జోరుగా శ్రీనివాస కళ్యాణము
ఆనందమే, ఆనందము, ఆనంద వాసుని కళ్యాణము ॥ క॥

279 ॥ ప॥
కృప జూపగరారా శ్రీహరీ, నీ ప్రాపునే నమ్మిన వారము
సర్వలోకపాలా!
వక్రాదులెల్ల తొలగించరా, సహస్రనామాంకిత, శ్రిత జనపాలా! ॥ కృ॥

॥చ॥
అభయావతార, శుభకార్యోద్ధార, శ్రీ వర సుందరా !
సురుచిర చరితా! సుమనోహరా! సువర్ణాభరణ ధరా ! ॥ కృ॥

॥చ॥
అవతార పురుషోత్తమా, గ్రహచారములను తొలగించరా !
సాకార రూపుడైన సన్నుతాకార! వరద శ్రీనివాసా !
ప్రాకారమై నిలచి! వ్యామోహ తాపముల నుండి కాపాడ రారా! ॥ కృ॥

280 ॥ ప॥
ఓరి, ఓరి వెంకన్నా ఒడలంతా నగలున్న గుడిలోని దేవుడా !
జోడుభామల బుల్లోడ! మూడు నామాల సిన్నోడ !
ఉదరాన లోకాలున్నోడ! కొండల కోనేటి రాయడా ! ॥ ఓరి॥

॥చ॥
సిరులిచ్చే లచ్చుమమ్మ, మంగమ్మ మాయమ్మలేరా !
వారు నీకు తోడు ఈడైన బంగారు బొమ్మలూరా!
మా తోడు నీడ నీవురా! ఓ తిరుమల రాయడా ॥ ఓ॥

॥చ॥
దిక్కు, దిక్కు నీవేనని అన్ని దిక్కులనిన్నే కొలిచేమురా !
మొక్కులన్ని నీకేయిస్తు, భక్తితోడ వేచేమురా ।
మదిలోని సుడులన్ని, మరిపించే దేవుడు నీవురా ।
ఏడుకొండల గోవిందా! వెంకట రమణా గోవిందా । ॥ఓ॥

28 । ॥ప॥
జయము, జయము దేవాది దేవ వేంకటేశ్వరా ।
శుభములకు నీవే నిలయము శేష శైలేశ్వరా ! ॥జ॥

॥అను॥
అఖిలలోక ఆర్త జన అంతరంగ అభయహస్త అలిమేలు సుందరా ।
విశ్వఖ్యాతి విజయ చరిత, విమల హృదయ తిరుమలేశ్వరా! ॥జ॥

॥చ॥
ఆనందసాగరా, అనంత విశ్వరంజనా! అంబుజ రమణా !
పావనా, పతితపావనా! పాహి, పాహి నారాయణా ॥జ॥

282 ॥ప॥
జ్ఞానమొసగరాదా! శ్రీనివాసా! అజ్ఞానమనెడి తెరను తొలగించరాదా!
నీది నాదని, యింకా చాలలేదని పాకులాడు మదికి ॥జ్ఞా॥

॥య॥
మాయాంకిత మయిన మదిని నీ సన్నిథి జేర్చగ రాదా ।
జాలము జేయక, నీ మాయలో బంధించగ రాదా !
నీ నామ స్మరణ మంత్రముతో పునితము జేయగరాదా ॥జ్ఞా॥

॥చ॥
ఆశల అగాధమునుండి ఒడ్డుకు జేర్చగరాదా !
తిరుమలేశా, నీ నామ మహిమతో తరలించగ రాదా ॥ జ్ఞా ॥

283 ॥ప॥
నమో శ్రీలక్ష్మీ, శ్రీహరి హృదయ వాసినీ, శ్రితజననీ
నమో శ్రీధర మోహినీ, శ్రీపతిప్రియ భామినీ ॥ నమో॥

॥ చ॥
నమో సాగర గర్భోద్భవ! చంద్రసహోదరీ!
నమో సకల లోక పూజిత! పుణ్యశాలినీ! పద్మాసినీ !
నమో సుందర శుభచరణీ! శ్రీనివాస కామినీ! ॥ నమో॥

॥ చ॥
నమో అష్టైశ్వర్యవరదాయినీ! సంపూర్ణ తేజస్వినీ !
నమో సకల మనో దుఃఖహారిణీ! సుఖప్రదాయినీ !
నమో సకల భూషణ సదా సర్వాలంకారిణీ !
నమో శ్రీనివాస ప్రియభామినీ ప్రసాదించు నీ కరుణ కమల నయనీ
॥ నమో॥

284 ॥ ప॥
పాటలోని రాగము మనసులోని మనవి వినరా! దేవ దేవరా !
గుండెలోని చిరుదివ్వె వెలుగు నీ వేరా! శ్రీనివాస శ్రీధరా ! ॥ పా॥

॥ అను॥
మాయ మర్మాల జగతిలోన అంతరాత్మ బంధువు నీవురా !
అష్టకష్టాల జీవితాలకు కాంతి నొసగే శాంతి రూపము నీదిరా! ॥ పా॥

॥ చ॥
అశాంతి నిశీథిలోన అంతర్జ్యోతి నీవురా ఓ శ్రితరక్షకా !
అనంత కోటి సృష్టికి, అపూర్వ క్షేత్ర బంధువు నీవురా !
వెలుగు నీడల రూపమ్మై వెంటాడు వేదాంత ఛాయ నీవురా! నీవురా!
॥ పా॥

285 ॥ ప॥
నను బ్రోవ సమయమిది దేవాధిదేవా! ఓ వెంకటేశ్వరా!
కనికరించరా! కరుణాకరా! భవ! భయహరా! శ్రీధరా! ॥ న॥

॥చ॥
జాగేల జేశేవు శ్రీ రమణా! నీ చరణ కమలములనే
నెఱ నమ్మినానురా! చేరదీసి, చెంతజేర్చు శ్రీనివాసా!
చింతలను బాపేటి చిద్విలాస! శ్రీకాంత హృదయేశా! ॥నను॥

॥చ॥
నిను నమ్మిన నన్ను నీ దారిలో నిలకడగా నిలువ నిమ్మా!
సకలము నీవేనని నమ్మినాను, వమ్ముజేయక నీదయ నాకిమ్ము!
నీరజాక్షా! నీ చరణములే నాకు శరణములు శ్రీనివాసా! ॥నను॥

286 ॥ప॥
సప్తగిరీశ్వర! శ్రీ వేంకటేశ్వరా తవ చరణం! శరణం!
శేష వాహనా! గరుడా ధ్రీశ్వరా తవచరణం! శరణం! ॥స॥

॥అను॥
శ్రీనివాసా! శ్రిత జన పోషా! తవ చరణం! శరణం!
ఆశ్రితవత్సల! ఆనంద రూపా! తవ చరణం! శరణం! ॥స॥

॥చ॥
శంఖ! చక్రధరా! గదాయుద పాణీ! తవ చరణం! శరణం!
శత్రు భయంకరా! భక్తా ధీశా తవచరణం! శరణం! ॥స॥

287 ॥ప॥
గోవిందం! గోపాలం! అవనిజ హృదయం శ్రీనివాసం!
అఖిలం! నిఖిలం! నీరజ నాభం! నవనందన రూపం! ॥గో॥

॥చ॥
సులభం, సుఖదం, సుఫలం శ్రీహరి నామం కడు కమనీయం
సురేశం, సుచరితం, సుందర పవిత్ర నారాయణ మంత్రం
భజరే శ్రీనాధ భజనం! భవ, బంధ విముక్తం! ॥గో॥

॥చ॥
పాప హరితం, హరిస్తోత్రం, నిత్యానందం నిజ జీవన పయనం!
కుశల ప్రాప్తం కోమలగాత్రం, ప్రసన్నదాయకం జగన్నాథం
కువలయ నేత్రం,కుసుమభర హసితం కందర్ప రూపం
శరణం! శరణం! ప్రతిక్షణం కరుణ రసభర! కమలేశ! చరణం ॥ గో॥

288 ॥ప॥
తాళాలోయి! మేళాలోయి! తిరుమల గుడిలో తిరునాళ్ళోయి!
భాజాలోయి! భజంత్రిలోయి! భక్తుల! మోదిత హస్తాలోయి! ॥ తా॥

॥చ॥
అచ్చట్లోయి! ముచ్చట్లోయి! అంబరమంతా సంబరమోయి
ప్రతి దినము పెండ్లిళ్లోయి పరువాల పబ్బాలోయి
దాస దాసుని శ్రీనివాసునీ, మల్లెల, మొల్లల మురిపాలోయి ॥ తా॥

॥చ॥
గోవిందా! గోవిందా! ఏడుకొండలా కోనేటి రాయా గోవిందా!
గోవిందా! గోవిందా! పరమ పావన పరమానందా గోవిందా!
గోవిందా! గోవిందా! విశ్వరక్షక! విమల మనోహర! గోవిందా!

289 ॥ప॥
శిల రూపమున స్థిరముగ నిలచిన తిరుమల వాసా శ్రీ శ్రీనివాసా!
సప్త శిఖరోన్నత! గగన విశాల హృదయా! మాయాతీతా!
నమో, వేంకటేశా! నమో వేంకటేశా! ॥ శి॥

॥చ॥
అసహాయ సంరక్షకా! అనర్థ విధ్వంసకా! అనురాగ పూర్ణ అగ్రగణ్యా
కమల వరేణ్యా కదంబ పుష్ప మోహనా, కామిత ఫల కారుణ్యా!
నమో వేంకటేశా! నమో వేంకటేశా! ॥ శి॥

॥చ॥
మౌనముద్ర మనోహరా! సాగర గంభీర! శూరాతిశూరా
మందస్మిత వదనారవిందా! వేద, వేదాంత రంగా, జగజ్యోతి శ్రీదరా
భువనోద్ధారా, భక్త హిత ఉదాత్త రూపా! దివ్యసుందరా
నమో వేంకటేశ్వరా! నమో వేంకటేశ్వరా ! ॥శ్రీ॥

౭౨౦ ॥ప॥
ముద్దులొలికే శ్రీధరా! మూడు నామాల దివ్యసుందరా!
మనసును మురిపించే మంగళాకారా! శ్రీ వేంకటేశ్వరా ! ॥ము॥

॥చ॥
సర్వాలంకార రసికా! శృంగార రూపా! లక్ష్మీ హృదయేశ్వరా!
తులసీ మాలాధరా! తుంబుర నారద గానలోలా !
మహనీయ గుణాకార! మంజుల రాగ! తిరుమలేశ్వరా! ॥ము॥

॥చ॥
నఖ, శిఖ రత్నాలంకారా! రాజ భోగ భాగ్య సుందరా !
అగమ్యగోచరా! సర్వంతర్యామీ! సదా నమామి!
అనిశమ్ము నిన్నే నమ్మితిని శరణం, శరణం శ్రీకరా ! ॥ము॥

౭౨౧ ॥ప॥
తీరని తృష్ణ శ్రీమన్నారాయణ నామాంమృతమూ !
గ్రోలుము మనసారా! అనంత నామని రాగ సుధా రసమూ !
నారాయణా! నారాయణా! శ్రీమన్నారాయణా ! ॥తీ॥

॥చ॥
ఆరని దీపము శ్రీహరి రూపమూ! అత్యున్నతమూ
తలచిన చాలును, మనసున వెలుగును కోటి జ్యోతులూ
నారాయణా! నారాయణా! శ్రీమన్నారాయణా ! ॥తీ॥

॥చ॥
కొలువుము పరి, పరి విధముల శ్రీహరి నామము మనసారా !

యిహ, పరమునా, స్థిరముగ గొలుగుసు శ్రీనివాసుని ప్రేమ సుదా
నారాయణా! నారాయణా! శ్రీమన్నారాయణా ! ॥ తీ ॥

౨౯౨ ॥ ప॥
గోవిందా! నీ పూజకు పులకించి పాడిన పాటలు
భక్త హృదయాంతరంగాలు, రసరమ్య గీతాలు ॥ గో॥

॥చ॥
పుట్టిన జన్మకు సార్థక మొసగే రమణీయ చిరస్మరణాలు!
మైమరచినమనసుతో పలికిన పలుకుల వీణా నాదాలు!
కోరి కొలిచిన నీ నామస్తోత్రాలు, వాడని రజిత కుసుమాలు ॥ గో॥

॥ చ॥
అనంత రూపా! నారాయణా! అవనిజ ప్రియ! అంజనాద్రీశా!
ఆనంద మానందమూ, నీ నామామృతము వర శ్రీనివాసా!
ఆనంద మానందమూ! నీ అనురాగ సుధారసము తిరుమలేశా !
ఆనంద మానందమూ! గోవిందా! గోవిందా! గోవిందా! ॥ గో॥

౨౯౩ ॥ ప॥
మదురం, మదురం తిరుమల వాసం, పవిత్ర క్షేత్రం
మధురాతి మధురం శ్రీనివాస మోహన రూపం ॥ మ॥

॥ చ॥
మదురం, మధురం కమల వదనం, కరుణ రస భరితం!
మదురాతి మధురం శ్రితజన వరదాయకం ! ॥ మ॥

॥ చ॥
మధురం, మధురం మందస్మిత ముఖారవిందం
మధురాతి మధురం సర్వాలంకార శోభితం ॥ మ॥

॥ చ॥
మదురం, మధురం చతుర్భుజ రూపం, శంఖ, చక్రగదగం

మధురాతి మధురం అభయానంద హస్తం! గోవిందం! గోవిందం!
॥మ॥

॥చ॥
మధురం, మధురం ఖగ, భుజగ వాహన విలాసం
మధురాతి మధురం దీన జనరక్షక రూపం ॥మ॥

॥చ॥
మధురం, మధురం కలియుగ దైవం శ్రీ వేంకటేశం!
మదురాతి మదురం సర్వదోష హరణం, శుభచరణం! ॥మ॥

294 ॥ప॥
స్వీకరించరా శ్రీపతీ! ఈరీతి నా హృదయ పుష్పాంజలి!
నీ పదసన్నిధీ జేరి పుష్పరాగములై ప్రకాశింప జేయరా! ॥స్వీ॥

॥అను॥
రాగ, తాళ గతులు నీవై, జీవన శృతులను కృతులుగా శ్రీనివాసా!
రాగా కృతిలో వసంత ఋతువై, విలసిల్ల జేయరా తిరుమలవాసా
॥స్వీ॥

॥చ॥
ఆనంద రాగమై, అందమొలకించె అంబుజ చరణా!
ఆర్త హృదయాలకు, అభయము నీవే, ఆనంద వరభూషణా!
అనంత నిలయా! అవనిజ హృదయా! శ్రీమన్నారాయణా! ॥స్వీ॥

295 ॥ప॥
వెంకన్న సన్నిధి ప్రేమానురాగాల పెన్నిదీ!
కలిమి, కరుణకు నెలవైన, ఆనంద ఆలయమదీ! ॥వెం॥

॥చ॥
శ్రీనివాసుని శ్రిత వరేశుని కృపా కటాక్షముల నిదీ!
శతకోటి దేవతలు, కొలిచేటి పునీత స్థావరమదీ!
తిరుమల ధరణి దన్యమైన దివ్య స్థానమైనది! ॥వెం॥

॥చ॥
భాగ్య, నిర్భాగ్యులకు సౌభాగ్య నిలయానంద ఆశ్రయమది
యిలలోన వెలసిన వెలుగుల వేంకటాద్రి వాసమదీ
భక్తాగ్రేసరులకు, భవ బంధవిముక్తులకు మోక్షస్థానమదీ
మూల విరాటుడైన వైకుంఠ నాథుని స్వర్ణాలయ మది ॥వెం॥

296 ॥ప॥
నాతోడు నీడ నీవే శ్రీకరా, కడు దయ జూపుమా శ్రీహరీ।
నిన్ను నమ్మిన నా మదిలోన సదా నిలువుమాముద్దుల మురారీ!॥నా॥

॥అను॥
శరణాగత రక్షకా! సప్త గిరి సర్వేశా! శంఖ, చక్రధారీ।
శ్రీ శ్రీనివాసా! త్రైలోక్యపాలా! సిరి హృదయలోలా! హరీ! హరీ! ॥నా॥

॥చ॥
గిరిధారీ! దుష్ట సంహారీ! సద్గుణ సంపన్న శ్రీహరీ!
కోరి, కోరి శరణు వేడుతున్నా, కరి రక్షకార్థ మకర సంహారీ।
సర్వాంతర్యామి నీవేనని నిన్ను నమ్మి కొలిచెద మరీ, మరీ ॥నా॥

297 ॥ప॥
అభయ మొసగరా, వెలుగుల వర వేంకటేశా, సూర్య తేజ ప్రతాపా।
అజ్ఞాన తిమిరాల అంత మొందించరా అవని పాల శ్రీనివాసా! ॥అ॥

॥అను॥
మద, మత్సరముల మడుగులో మునిగిన మనస్సును నీదరి జేర్చరా!
అహంకారాంధకారమును తొలగించి జ్ఞానదివ్వె వెలిగించరా! ॥అ॥

॥చ॥
నీ పదములే శరణం, శ్రీ వైకుంఠ! వేంకటాచలపతీ!
నిత్యకళ్యాణ! పాహి, పాహి పరమ పావనా!
శరణు, శరణు శ్రీపతీ! ప్రేమతో దయజూపుమా సద్గతీ! ॥అ॥

౨౯౮ ॥ ప॥
నిను విడజాలను నా నీడవు నీవై బ్రోవుము నిజముగ శ్రీనివాసా ।
నీ పద కమలములనే నమ్మితి పరమ పురుషా! తిరుమలేశా !

॥ చ॥
అడు, గడుగున, ఒడుదొడుకులను కడదేర్చువాడు నీవూ !
దడదడ లాడు గుండెకు యెల్లెడల తోడు నీడవు నీవూ ।
నీ పదములపై పడిపడి మ్రొక్కుదు కరుణ జూపరా, పరాత్పరా! ॥ ని॥

॥ చ॥
కడు ముదముతో నెఱ నమ్మితి నా చెంత వాడవు నీవనీ
కరుణకు నెలవై, కామితార్ధంబులు తీర్చువాడవు నీ
పేరు గడించిన, గరుడాద్రి వాసా! శ్రీ వేంకటేశా! ॥ ని॥

౨౯౯ ॥ ప॥
సర్వచరాచరము నీవని, నీయందే నా మనసు నిలుప కోరుదు
శ్రీనివాసా ।
నీ పాద పద్మముల ముందు ప్రణమిల్లు చుందు పరమేశా! ॥ స॥

॥ అను॥
సుఖ సౌఖ్యములు నీవేనందు, కరుణ జూప వేడుకొందు కమలేశా ।
నీ ప్రేమ కోరుకొందు దయ జూపు నా యందు జగదీశా ! ॥ సు॥

॥ చ॥
నీ పేరు పేరులో కలదు విందు సర్వస్వమున నీవే సర్వేశా ।
జన్మ, జన్మలకు నిన్నుకొలిచే భాగ్యము వేడుకొందు నిర్మలేశా ।
నందనందనా, అందుకొనుమా నా వందనములు ఓ దీనబంధూ!
॥ స॥

౩౦౦ ॥ ప॥
నారాయణ మంత్రం, చతుర్వేదముల సారం, పరమ పవిత్రం,
నారాయణ ధ్యానం, దయా ప్రపూర్ణం, ప్రణయ మిళితం,
స్మరణం! స్మరణం సదా సర్వేశ నామ మంత్రం, హరి ఓం, హరి ఓం!
॥ నా॥

॥ చ॥

నారాయణ భజనం వికశిత కమలం సకల జ్ఞాన ప్రాప్తం
నిత్యానందం అమరేశ రూపం, అఖిల భాగ్యకరం
స్మరణం, స్మరణం సదా సర్వేశ నామ మంత్రం, హరి ఓం! హరి ఓం!
॥ నా॥

॥ చ॥

నారాయణ పద కమలం, పాపహరణం, దుఃఖ రహితం
పరాత్పరం, పరమేశ చరణ ప్రాప్తం, అమరం అచలం
స్మరణం, స్మరణం సర్వేశ నామ మంత్రం, హరి ఓం! హరి ఓం! ॥ నా॥

301 ॥ ప॥

పాటలెన్నో పాడాలని పల్లవిలెన్నో వ్రాశాను, పరమేశా!
ప్రేమతో స్వీకరించు, స్వీకరించు తిరుమలేశా! ॥ పా॥

॥ చ॥

నీ అనురాగము పొందాలని ఓ వైకుంఠ వాసా!
ఈ రాగ మాలికలు కడు ఆర్తితో అల్లాను కళ్యాణ రూపా!
స్ఫూర్తితో స్వీకరించవయ్యా సుందర శ్రీనివాసా! ॥ పా॥

మదినిండ నిన్నే తలచాను, మది విప్పి నీ పదములే రాశాను!
నీ చరణములనే నమ్మాను, నీ నామాలు చరణాలుగా పాడాను
లయ వున్న లేకున్న దయతోడ మన్నించు లక్ష్మీనివాసా! ॥ పా॥

302 ॥ ప ॥

ఆనందమే పరమానందం బహువిధ హరి నామ మంత్రం
స్మరణం, స్మరణం శ్రీమన్నారాయణ నామం! శ్రీమన్నారాయణ నామం
॥ ఆ॥

॥ అను॥

అలజడి ఉరవడిలో అలసిన మనుజుని ఆత్మను
ఒడుపుగ ఊరడించు మంత్రం, సాటిలేని మేటి హరినామం
స్మరణం, స్మరణం శ్రీమన్నారాయణ నామం శ్రీమన్నారాయణ నామం
॥ ఆ॥

॥ చ॥
దుఃఖ దురితములను దూరము జేయునది హరి నామమంత్రం
జీవన రక్తికి పావన ముక్తికి జీవాధారం హరి ధ్యానం
స్మరణం, స్మరణం శ్రీమన్నారాయణ నామం! శ్రీమన్నారాయణ
నామం! ॥ ఆ॥

303 ॥ ప॥
కమల నేత్ర కనకాభరణ దరా! కమల శ్రీవరా।
మోహిత కనులాప్రియా। కరుణ జూపరా కృపాకరా। ॥ క॥

॥ అను॥
మాదవా! మధుసూదనా! మహోమహా! శ్రీనివాసా।
శ్రిత భక్త సురేశా! అభయ సుగుణ జగధీశా! ॥ క॥

॥ చ॥
లలిత హృదయా! లక్ష్మీ వరదా! లావణ్య స్వరూపా।
చతుర్వేద సార, చతురా శంకు, చక్ర, గధాయుధ పాణీ।
చాతుర్య గుణశ్రేష్టా చమత్కార స్వరూపా చంద్ర శ్రీధరా। ॥ క॥

304 ॥ ప॥
పద్మావతీ ప్రియా! నీ పద పద్మములకు ప్రణవ మంగళం
శ్రీహృదయా! జనప్రియాతి ప్రియ! నీకు ప్రయ మంగళం ॥ ప॥

॥ అను॥
ధరణీ ధరా! భక్త దయాకరా నీకు భక్తి మంగళం
ధర్మపాలకా! ధర్మస్వరూపా నీకు దశ విధ మంగళం ॥ ప॥

॥ చ॥
పరమ పురుషోత్తమా! నీకు పరి, పరి విధముల పరమ మంగళం।
సప్తగిరి నాయకా! శ్రీనివాసా నీకు స్తోత్ర మంగళం।
శుభ మంగళ వరదా! నిత్య కళ్యాణ తిలక। నీకు నిత్యమంగళం।

305 ॥ ప॥
ఆదరణ జూపరా! ఆదినారాయణా! అంబుజ మోహనా!
అవనిజ లోలా! భక్త జన పరిపాలా! శ్రీ రమణా! ॥ ఆ॥

॥ అను॥
ఆదరణ జూపరా! ఆప్త బాంధవ నామాంకిత నారాయణా!
ఆశ్రిత జనపాలా! ఆనందలీలా! ॥ ఆ॥

॥ చ॥
ఆదరణ జూపరా! సువర్ణాభరణ ధరా! రమ్య వదనా!
స్వరము నీవై ఆశ్రయ మివ్వరా అరవింద వదనా! ॥ ఆ॥

306 ॥ ప॥
నమ్ముకొంటినయ్యా సాగర శయనా నారాయణా!
నీ నామమే నాకు సర్వమును ను కొంటి నారాయణా! ॥ న॥

॥ అను॥
కడగంటి చూపులతో నీ కరుణనే వేడుకొంటి నారాయణా!
భక్తులపాలి కొండవు! వేదాల నిఘంటువు నీవు నారాయణా! ॥ న॥

॥ చ॥
వెన్నంటి యున్న నీ రూపమే నా సకల మనుకొంటి శ్రీహరీ!
నారాయణా!
వారధి నీవే జీవన సారథీ నీవే ననుకొంటి శ్రీనివాస నారాయణా!
॥ వ॥

307 ॥ ప॥
పరమ-సుఖములలో పావనమైనది శ్రీమన్నారాయణ నామ స్మరణం
కార్యసిద్ధికి, పాప ముక్తికి మూలాధారం భగవన్నామ స్మరణం
॥ ప॥

॥ అను॥
భజరే మనసా, వాచా మాదవ నామం, మానవ సేవాంకిత జీవాధారం
ఆత్మశుద్ధికి, భోగ భాగ్యలబ్ధికి, సురుచిర మార్గం హరి ధ్యానం ॥ ప॥

॥చ॥
నమ్మిన వారికి శుభకరం, అనురాగ సంభవం శ్రీనివాస చరణం
శరణం, శరణం నారాయణ నామస్మరణం, నామస్మరణం ॥ప॥

౩౦౮ ॥ప॥
బ్రోవగ రావే వరలక్ష్మీ! కరుణా రూపిణీ! వరముల నిధి నీవే!
శుభముల వరదాయినీ! శుభాంగినీ! శ్రీదేవీ! అమ్మా! ॥బ్రో॥

॥అను॥
పద్మ వాసినీ! పద్మ వదనే! కరపద్మభూషణీ! పద్మనాభ భామినీ!
త్రిపుర సుందరీ! త్రైలోక్య పూజిత శుభ తరుణీ! శ్రితకరుణీ!
వనితాభిష్ట, పరిపూర్ణాంశనీ, దివ్య మంగళ స్వరూపిణీ! ॥బ్రో॥

॥చ॥
కావగరావే దేవీ! వివిధాలంకార వైభవ సుందరీ! హరి రమణీ!
నీ పదాంబుజములనే నెఱనమ్మిన వారము, ఘన నీలవేణీ!
మెండుగ నీ దయ మాపై కరుణించవే మహాలక్ష్మీదేవీ! ॥బ్రో॥

౩౦౯ ॥ప॥
ఊగూగు శ్రీ వేంకటేశ్వరా ఊగర నాస్వామీ! తూగుటుయ్యలా!
ఉఱ్ఱూతలూగించే జగమేలే స్వామీ! ఊగూగు ఉయ్యాలా! ॥ఊ॥

॥అను॥
ఏ పేరు పెట్టేనురా! శ్రీరాముడు నీవే, నీలమేఘశ్యాముడు నీవే
శ్రీనివాసుడవు నీవే, పదునాల్గు భువనాలు పాలించే పరందామా!
॥ఊ॥

॥చ॥
భక్తుల సేవలో మురిసేటి దేవా! ఊగర ఉయ్యాలా! తూగుటుయ్యాలా!
భక్తపాలకా! శ్రిత వరదాయకా! శృంగార తిలకా! ఊగర ఊయ్యాల!
॥ఊ॥

310॥ప॥
అందాల రాయుడే సఖీ, ఆదినారాయణుడు వాడు!
అందాల హంగుల వాడే వరగోవిందుడు వాడు! ॥అం॥

॥అను॥
అవతార పురుషుడే, అవనిజ హృదయుడూ వాడు
ఆర్తజన నారాయణుడు, అఖిలాండ నాయకుడూ వాడు! ॥అం॥

॥చ॥
ఆ కొండ శిఖరాన స్థిరమైన శ్రీనివాసుడు వాడు
అగణిత గుణశీలుడూ , వరభక్త గోవిందుడూ వాడూ! ॥అం॥

311 ॥ప॥
సరిగమపదనిసా - సరసిజ, వరద సుందర, శ్రీనివాసా!
రిరిగా, మగరిసా - రమామోహన, రంజిత గుణ, తిరుమలేశా! ॥సా॥

॥అను॥
గగా, రిరీ గరిగా - గరుడవాహన, భుజగ శయన తిరుమలేశా!
మాపమగరి, రిసా - మాదవా, గోపీ రమణ గోవిందా! ముకుందా!
పదని, దపని నిసా - పద్మరాగ, సద్గుణ ప్రియ భక్త మోహనా! ॥సా॥

॥చ॥
దదా, పద నిదపా - దయాసాగర! దశావతార,యదు నందనా!
నిదనిసా, రిసాసా - నీ పదములనే నెఱనమ్మితి, స్మితవదనా!
సాపా పదనిదపా - సాగర, సుగుణాకర భక్త రంజనా!
శరణు, శరణు శ్యామలాంగ, శుభ వరద నంద నందనా ॥సా॥

312 ప॥
వైకుంఠ నిలయుడయిన నిర్మలమూర్తీ ! శ్రీ విష్ణు రూపము!
దశ రూపముల అవతారము, పరమ పవిత్రము సుందరము! ॥ వై ॥

॥ అను॥
సకల చరాచర సృష్టికర్తను నాభి నుంచుకొన్న రూపము!
అలరారు శ్రీలక్ష్మికి, హృదయాన స్థల మొసగిన రూపము ॥ వై॥

॥ చ॥
కలిమిని శ్రితులకు, కలివిడిగా పంచెడి వరదైవము!
కలియుగమున, కలిబాధలు తొలగించెడి దైవము ॥ వై॥

॥ చ॥
తిరు వేంకటగిరిలో శ్రీ వేంకటేశుడై వెలిగెడి రూపమూ!
శ్రీమన్నారాయణ, శ్రీనివాస శుభ చరణమూ ॥ వై॥

3 । 3 ॥ ప॥
అగణితగుణ సుందరా! శ్రీహరీ! సకల సుగుణాకరా
అఖిలదేవ పూజిత మురారీ! అనంత స్వరూపా! ॥ అగ॥

॥ అను॥
కరుణాకర! కమలాప్రియా! ప్రశాంత రూప మనోహరా!
శ్రీకరా! శ్రీధరా! ఆశ్రిత రక్షకా శ్రీవరా! ॥ అగ॥

॥ చ॥
జయ, జయ జగన్నాథ జగన్మోహన శ్రిత పాపహరా!
జయ, జయ కనక భూషణ సమ్మోహనాకారా!
జయ, జయ ప్రియ భజనానంద శ్రీనివాస! భాగ్య సాగరా!

3 । 4 ॥ ప॥
నీవేనా సద్గతియని నమ్మితిరా! చక్రధారీ! శ్రీహరీ! హరీ!
సహస్ర నామ సుగుణాకరా! ప్రణవలహరి! మురళి! మురారీ! ॥ నీ॥

॥ అను॥
శ్రిత పరివేష్టిత వరదా! సద్గుణ సాధు సంపన్న భూషణా!
పరి, పరి వేడెద నాపై నీ దయ [illegible] సిరి [illegible]! ॥ నీ॥

॥ చ॥

రవితేజా! భక్త పరిపాలా! కోరి కోరి మరి మరి వేడెద
దురితదూరా! వేంకటగిరి నిలయా! శ్రీనివాస! కూర్మరూపా! ॥ నీ॥

3 । 5 ॥ ప॥

అవనిలోన జననిపై వెలసి విలసిల్లే విరిబోణి! శ్రీలక్ష్మి!
అంబుజ వాసినీ! కరుణామృత వాహినీ! మాధవీ! నమామి! ॥ అ॥

॥ అను॥

ధన కనక వస్తు వరధాయినీ! సమస్త లోక పరమ పావనీ!
శంఖ, చక్ర శ్రీహరీ హృదయ కామినీ! పాహి, పాహి పరబ్రహ్మ జననీ!
॥ అ॥

॥ చ॥

ఆదిలక్ష్మీదేవి! గజవాహినీ! అమర సామ్రాజ్ఞి! అనంత నివాసినీ!
ధన, ధాన్య, ధైర్య, లక్ష్మి! వీరవిజయ, విద్యా సంతాన ప్రదాయినీ!
మంత్రముగ్ధ మోహినీ! మంగళకర, మందస్మిత, మణిమయ
భూషణీ! ॥ అ॥

3 । 6 ॥ ప॥

కర్మదాట ఎవరి తరమన్నా విధాతకు కూడా వశముగానిదన్నా!
నీది, నాదని ప్రాకులాడుటలో సుఖము లేదు, లేదురోయన్నా! ॥ క॥

॥ అను॥

యత్నము నీదిగాని ఫలితము పై వానిపై భారమేయ రన్నా!
నీ హృదయ భారము తగ్గునన్నా! ఓర్పులోనే నేర్పు ఉన్నదన్నా! ॥ క॥

॥ చ॥

నవీన పద్ధతిలో విలీనమై విపరీతములకు పోకురోయన్నా!
హద్దు పద్ధతులు దాటి పెద్దల సుద్దులు, పెడచెవిని పెట్టకు రన్నా! ॥ క॥

॥చ॥
అక్షర జ్ఞానం అత్యవసరం, నేర్పు, అనుభవం అత్యవసరమురన్నా!
అవక తవకాలోచనలతో ఆత్మ వంచన బ్రతుకు వద్దురోయన్నా!
చెలిమి బలిమితో చైతన్యము చేకూర్చి బ్రతుకుమన్నా! ॥ క॥

3 1 7 ॥ ప॥
వేంకటాచలపతే! అచంచల సాదర! గుణమతే! నమోస్తుతే!
పద్మపాద పూజిత శ్రిత ప్రియ రక్షక! కమాలాపతే! నమోస్తుతే! ॥ వే॥

॥ అను॥
వేద, వేదాంగసార, శృంగార సుందరా! శ్రీనివాస నమోస్తుతే!
సిరివరా! కృపాకరా! సాదురక్షక! సుందరా! నమోస్తుతే! ॥ వే॥

॥ చ॥
సర్వ చరాచర సర్వాంతర్యామీ తేజోమయ! శ్రీపతే! నమోస్తుతే!
సాగర గంభీర! సంగీత మనోహరా! వృషభశైల పతే! నమోస్తుతే

॥ చ॥
భక్త మోహిత, భక్తాభీష్ట కైంకర్య స్వీకార ఉదార మతే! నమోస్తుతే!
శుభ వరదాయక! శ్రిత శుభ చింతిత లక్ష్మీపతే నమోస్తుతే ॥ వే ॥

3 1 8 ॥ ప॥
నిదుర పోరా వేంకటేశ్వరా లాలి పాడెదా! తిరుమలేశ్వరా! జో! జో!
కమ్మని కలలు కంటూ కలత లేని కునుకు తీయరా! కమలలోచనా!
జో! జో! ॥ ని॥

॥ అను॥
కమల నాభ నాకన్నతంద్రి, కలియుగ దేవా! కోనేటి రాయడా!
బంగారు మందిరాన శృంగార రూప! శ్రీనివాసా! జోజో! ॥ ని॥

॥ చ॥
గీ గశ గూపముల గత వైభవం కోరి, కోరి కొనియాడుతూ జోజో!

ఏడుకొండల గోవిందా! లక్ష్మీ రమణా! నంద ముకుందా! జోజో!
పరమానంద! అరవింద మోహనా! ఆశ్రిత వందనా! జయ! జయ!
నారాయణా! ॥ జో॥

3 1 9 ॥ ప॥
వందే వరలక్ష్మీ వర ప్రధాయినీ! వైకుంఠ వాసినీ! దేవీ!
వందేశుభాంగినీ! సులోచనీ! సద్గుణ జగజ్జననీ! ॥ వం॥

॥ అను॥
వందే కమల వాసినీ, కమల నాభమోహినీ! కమలాక్షీం!
వందే కలిమి రూపిణీ కమల మాలాధారిణీ కమల చరణీ ॥ వం॥

॥ చ॥
వందే దుఃఖ నాశినీ! దయార్ద్ర హృదయినీ! దామోదర భామినీ!
వందే సంపూర్ణ భాగ్యదాయినీ కరుణా రూప తేజస్వినీ!
వందే ముకుంద మోహినీ! భక్త మోహిత ప్రియ వరదాయినీ!
వందే కామిత ఫల ప్రదాయినీ జయ, జయ నర హరి రమణీ! ॥ వం॥

320 ॥ ప॥
దశవిధ రూపా! దశావతారా! శ్రీ వేంకటేశా! పాహిమాం! పాహిమాం!

॥ చ॥
వేదసారా! చతుర్వేద రక్షకా! మత్స్యావతారా! పాహిమాం! పాహిమాం!
అమృత విజయా! దేవదేవా! కూర్మావతారా! పాహిమాం! పాహిమాం!
॥ ద॥

॥ చ॥
వసుద విముక్త పావనా వరాహావతారా పాహిమాం! పాహిమాం!
భక్త ప్రహ్లాద రక్షకా! నృసింహావతారా! పాహిమాం! పాహిమాం! ॥ ద॥

॥ చ॥
త్రైలోక్య విజయా! బలిరాజ వందనా! వరు వామనావతారా!
పాహిమాం! పాహిమాం!

నృపాల గర్వ ఖండన పరుశు రామావతార! పాహిమాం! పాహిమాం!
॥ద॥

సత్యపాల! సీతామనోహర! రామావతార! పాహిమాం! పాహిమాం!
గీత నాయకా! పార్థసారథీ! కృష్ణావతార! పాహిమాం! పాహిమాం!
॥ద॥

॥చ॥
దయాసాగరా! అహింసోద్ధారకా! ప్రభో బుద్ధావతార! పాహిమాం!
పాహిమాం!
కలియుగ రక్షక కామిత ఫల పూర్ణా! శ్రీనివాసా! పాహిమాం!
పాహిమాం!

321 ॥ప॥
దీవించరావమ్మా! శ్రీలక్ష్మీ! దివ్యాంగ సుందరీ! శ్రీహరి రమణీ!
సంధ్య వెలుగుల దివ్వె నీవు, చంద్ర సహోదరీ! సాగరీ! ॥దీ॥

॥చ॥
మందస్మిత! మందగమన! శుభ చరణీ! మహాలక్ష్మీ!
సరసిజ నయనీ! సమరసగుణ సుందరీ! భగవతీ!
భక్తజన పోషణీ! పరమ పావనీ! ॥దీ॥

॥చ॥
సకల జన హృదయవాసినీ! సర్వ మంగళం!
సహస్ర నామదేయినీ! దేవ, దేవ పూజిత త్రిలోక జననీ!
పావనీ శుభ వరదాయినీ పరబ్రహ్మ జననీ! ॥దీ॥

322 ॥ప॥
సంబరమే సంబరమే సఖీ! అవనిలో పరమేశుని సన్నిధి
సప్తగిరీశుని శ్రీనివాసుని శరము సుస్థిర పెన్నిధీ ॥అం॥

॥చ॥
కస్తూరి తిలకము కనక భూషణ మణిమయము!

సుందర రూపము, తత్త్వ గుణ సంపన్నము లక్ష్మీ నిలయము
సకల శుభముల కారణము, శ్రీమద్ వేంకటేశ నిలయము ॥ అం॥

॥ చ॥
వలపుల రాయుడు, వనజాక్షి మోహనుడు, తిరుమల వాసుడు
వసుదేవ తనయుడు, ముకుందుడు, పరమేశ్వరుడు
పాపహర పరమానంద వరధాముడు, వైభవ శ్యామలాంగుడు ॥ అం॥

323 ॥ ప॥
ఏలుకో ఏడుకొండల నల్లనయ్యా! చల్లని నీ నీడలోన!
శ్రీనివాసా, వైకుంఠ పురాధీశా ఏలుకో మమ్మేలుకో!
గోవిందా! గోవిందా! గోవిందా! గోవిందా! ॥ ఏ॥

॥ చ॥
కామితాలకు కల్పవృక్షమై కలికాల అవతారమై
వెంకటాద్రి వెలసిన వేంకటేశ్వరా! శ్రితజనేశ్వరా!
గోవిందా! గోవిందా! గోవిందా! గోవిందా! ॥ ఏ॥

॥ చ॥
కోరి కొలిచిన వారికి కైవల్యమే కేశవా నీ సాన్నిధ్యము
కొలచిన కొలది తరగని నిధి నీ హృదయము
గోవిందా! గోవిందా! గోవిందా! గోవిందా! ॥ ఏ॥

324 ॥ ప॥
జోజో ముకుందా! మురిపాల పరమానందా! నందనందనా!
పాహి గోవిందా! బజ్జోరా! నాన్నా! హృదయానందనందనా! ॥ జో॥

॥ చ॥
పసిడి కలల వలపుల బాలా! బోసి నవ్వుల అనురాగ లోలా!
కల్లకపట మెరుగని కాంతి కిరణము నీవురా యశోద బాలా!
లీలలన్ని జూపినా నంద కృష్ణ బాల యదువంశ కిశోరా! ॥ జో॥

॥చ॥
ఆట పాటలూ నీ ముద్దు ముద్దు మాటలు మాకవే పూలతో టలూ
జీవితాన బంగారు మూటల కమ్మనీ కలల పంటలూ
శ్రీనివాస శ్రితజన పోషా! జోజో వేంకటేశా జోజో వేంకటేశా!

325 ॥ ప॥
తకిట తకిట త్రిపుటతాళ గోవిందా దేవ, దేవా
దివ్య రూప సృష్టికర్త బ్రహ్మపిత చతుర్వేద నాథ
చక్రపాణి నమో కామ రహిత తమోగుణ తత్వశౌరీ ॥ త॥

॥చ॥
దిమిత, దిమిత మిళిత మేళ రాగ రవళి తిరుమలేశా!
సుందర రూప సంకట హరణ వృషభాద్రి వేంకటా!
ఆనంద నిలయ! అనంత లోక క్షిప్త ఉదర నమో శ్రీధరా! ॥ త॥

॥చ॥
తనంతోం, తనంతోం తిల్లాన తిరునామ వైకుంఠ ధామా!
వైభవ పరమ పురుష పాహి, పాహి పాపనాశ
పంకజ నయన! పరమ పావన! నమో దేవోత్తమ! శ్రీహరీ! ॥ త॥

॥చ॥
తనన, తనన దయా హృదయ! అభయ హస్త !చక్రధరా!
కరుణా భరణ! విశాల నయన, విమల హృదయ!
క్రోధహరణ, కోటి కిరణ! నమో! భానుతేజ! భక్త మోహనా! ॥ త॥

॥చ॥
ధిరన, ధిరన దివ్య తేజ భవ్యరూప భక్త ముక్తి పవిత్ర మూర్తీ!
హరి, హరీ దయా సాగర! శరణార్ద్ర హృదయ! అవతార పురుష!
శేషాద్రి వాస! శ్రీనివాస! నమో నమో! దోష నాశ పరమేశా! ॥ త॥

॥చ॥
ఝనన, ఝనన జనార్ధనా! మంజుల భాషణ!
మణిమయ భూషణా! రవికుల నందన క్షీరాబ్ధి శయనా!
పక్షివాహనా! నమో కరుణాకరా! శ్రిత భూషణా! ॥ త॥

॥చ॥
తత్ థిన్ తత్ థిన్ దీన నాథ! లక్ష్మీ రమణా!
పుణ్య క్షేత్ర క్షేమకరా! దుష్ట ధ్వంశీ పావనా!
పరమ పవిత్ర, సుందరేశ! నమో విష్ణు రూపమా!

॥చ॥
తకిట, తకిట తనంతోం సర్వశ్రేష్ఠ! సుగుణ శీల! శ్యామలాంగ!
భక్త బృంద, హృదయ పాల! మురళీలోల! గోప బాల!
గోవింద! గోవిందా! నమో! నారాయణ! నమో! నారాయణ!

326 ॥ప॥
నిను జూసి మురిసేను మాధవా! నను కన్నతండ్రి నీవే కేశవా!
ముద్దులొలికే గోపాలా! యదువంశ చిన్నారి బాలా! ॥ ని॥

॥ అను॥
నీ నామ రవళి నవ కుసుమాల మాలలే యదు నందనా!
నీ బోసి నవ్వులు కోటి దీపాల వెలుగులే మురళీ మోహనా!
ముత్యాల రాసి నీవు బాలముకుందా! గోవింద! గోవిందా! ॥ ని॥

॥చ॥
అందాల బాల అరవింద లోలా! శ్రీనివాస సుగుణ శీలా!
సుందర రూపా! సూర్య తేజా, శంఖ, చక్రధరా!
త్రైలోక్యపాలా! జగదేకవీరా! భక్త హృదయ విహారా! ॥ ని॥

327 ॥ప॥
పుట్టలో పుట్టావురా గోవిందా, పుడమి కన్యను ఘనముగా
చేపట్టావురా!

కొండలో వాసమున్నావురా, శ్రీనివాసునిగా వాసికెక్కావురా! ॥ పు॥

॥ చ॥

పట్టు పట్టు మని పట్టుకొంటే పట్టు వదలని దిట్ట నీవురా
ముక్తిగట్టుకు జేర్చే ముకుంద మూర్తివి నీవు రట్టుని గుట్టుగా నిలిపి
లాలించే పట్టు కొమ్మవు నీవు తిరుమలేశ్వరా! ॥ పు॥

॥ చ॥

కలతలు, నలతలు కానరానీయక కరుణించు నా కన్నతండ్రీ!
కమ్మని నీ పేరు కంటినయ్యా నీ జోరు చిరునవ్వుల నోరూ!
తరతరాల వారు పెట్టారు నీకు ఎన్నెన్నో పేర్లు శ్రీహరి గోవిందా!
నీ కిదే నా దండాలు స్వామి నీ కిదే నాదండాలు స్వామీ! ॥ పు॥

౩౨౮ ॥ ప॥

పారాణి పెట్టేము అందాలరాసి ఐశ్వర్యరాణి శ్రీదేవికీ!
కొమ్మలార, ముద్దు గుమ్మలార గంతులేయుచు తరలి రండీ! ॥ పా॥

॥ అను॥

శ్రీనివాసుని తలపు వలపులదేవి శృంగార రాగిణి సుందరీమణి!
మందార మొగ్గ ముగ్ధ మల్లి చెండు మా తల్లి శ్రీలక్ష్మీదేవి! ॥ పా॥

॥ చ॥

వాయినాలందుకో రండి వగలమగువలారా, వయ్యారి భామలారా!
ముసి, ముసి నవ్వుల మువ్వల గజ్జల గల, గలగాజుల
పసిడి వన్నెల పడతు లారా పసుపు కుంకుమలు పెట్టి పన్నీరు చల్లరారే!
కుందనపు బొమ్మ మాయమ్మ లక్ష్మి నికవ్వించి దీవించి కనువిందు
చేయరే! ॥ పా॥

౩౨౯ ॥ ప॥

పల్లవి నాలో ప్రభవించెను నేడు పదములు ప్రవాహమ్మై
శ్రీ విభుని మంగా నాధుని స్తుతి చేయగ కృతి రూపమ్మై

శ్రీనివాసా! గోవిందా! శ్రీ వేంకటేశా! గోవిందా! తిరుమల వాసా!
గోవిందా! ॥ప॥

॥ అను॥
అనుపల్లవి జేరె మది సప్త స్వరములై సురాగ ధ్వనుల వీచికలై సప్త గిరి దరికి
శృతి వరమాలికలు పావన తరంగ తాళములై
శ్రీనివాసా! గోవిందా! శ్రీ వేంకటేశా! గోవిందా! తిరుమల వాసా!
గోవిందా! ॥ ప॥

॥చ॥
చరణము జేర శ్రీహరి చరణములే గతి శరణము, శరణము
సదా నీ నామ స్మరణచరణము సమ్మతి జేయుము శ్రీపతి!
శ్రీనివాసా! గోవిందా! శ్రీ వేంకటేశా! గోవిందా! తిరుమల వాసా!
గోవిందా! గోవిందా! ॥ ప॥

230 ॥ ప॥
ఏలేలో! స్వామీ ఏలేలో! ఏడు కొండాలపై నుండి మమ్మేలో!
ఏలేలో! ఏలేలో! అలిమేలు మా తల్లి మమ్మేలో! ॥ ఏ॥

॥చ॥
ఏలేలో! ఏలేలో! ఎదలోని సిరిరాజ, నీసరిలేని దివ్య తేజా
ఏలేలో! ఏలేలో! ఎల్లలు లేని త్రైలోక్యపాల మమ్మేలో!
ఏలేలో! ఏలేలో! హృదిలోని వెతలన్ని ఎడబాపే మా తండ్రి! ॥ ఏ॥

॥చ॥
ఏలేలో! ఏలేలో! మా తల్లి మహలక్ష్మీ! మాపక్షమై
మాకివ్వు చల్లని నీ నీడ పంచవన్నెల వెన్నలతల్లీ!
శ్రీనివాసుని శృంగార శ్రీకల్పవల్లీ! శ్రీ కల్పవల్లీ! ॥ ఏ॥

331 ॥ ప॥
లాలి శ్యామలాంగా! లాలి భువన పాల బాలకృష్ణ! మురళిలోలా! లాలీ!
॥ లాలీ॥

॥చ॥
లాలి లాలంచు లలితాంగులు ప్రేమ మీరగ జోలపాడ
లావణ్యము మీర నలుగడల గోపాల జోల లాలించేరు లాలి లాలీ!
॥ లాలీ॥

॥చ॥
భక్త పరితప్త హృదయాలు దోచిన శ్రీలక్ష్మీ హృదయేశా!
కలిలోక రక్షకా! కామక్రోధ ధ్వంశకా! శ్రీనివాసా! లాలీ! ॥ లా॥

332 ॥ ప॥
ముద్దులగుమ్మా! చిగురాకులరెమ్మా! నిండు పువ్వుల కొమ్మా!
నీవమ్మా!
చూడ చక్కని బొమ్మా! అందచందాల బాల! అలిమేలు మంగమ్మా!
॥ ము॥

॥చ॥
భక్తుల పాలిటి దృఢశక్తివి నీవమ్మా! మూడు లోకాలు పాలించే అమ్మవు
నీవమ్మా!
వెంకన్న హృదయాన రాజ్యమేలేటి ఆదిలక్ష్మివి నీవమ్మా!
ధనరాసులకు మేటి రాసివి నీవు అందరి దేవత నీవమ్మా! ॥ ము॥

॥చ॥
చీకటి దారిలో చిరుదీపము నీవు చిరు, చిరు నవ్వుల సిరికాంతవు
నీవమ్మా!
చిక్కులు దేర్చేటి చక్కని తల్లీ అరుదయిన నీ ప్రేమ మా
కందివ్వవమ్మా!
భాగ్యదేవతవూ, శుభముల కడలి నీవె తల్లీ!
శూరాతి శూరులు సకల దేవతలు నీ దాసులేనమ్మా! ॥ ముద్దు॥

333 ॥ ప॥
చీకటితెరలు తొలగించు శ్రీనివాసా! చిమ్మ చీకటి తెరలు తొలగించు
గుప్పించు మాపై గుప్పెడు ప్రేమ, కప్పిన మాయలు మరిపించు
మాలో అజ్ఞాన మనెడి అంధకారమును అడుగంటతొలగించు దేవా ॥ చీ॥

॥ అను॥
తందనాలు, తాన తందనాలాడె మదిని పంథాలోన వుంచు
కమ్మని నీ పేరు కడవరకు మా మనసున సొమ్ముగ నిలుప
వేడు చుంటినయ్యా శ్రీ వేంకటేశా! శ్రీ వేంకటేశా! ॥చీ॥

॥చ॥
జన్మ నిచ్చిన వాడవు నీవూ, ఆ జన్మతలంప జేయు వాడవు నీవే ,
కోరిన వరముల కూడలి నీవు సాకేత వాసా సాదు సార్వభౌమా
సంసార సాగరం దాటించవయ్యా సద్గుణ సాగర నిలయా! ॥ చీ॥

334 ॥ ప॥
రారా నారాయణా! రారా నారాయణా! శ్రీదేవి రమ్య రమణా!
రాగ తాళ ఆనంద మోహనా! పూజలందుకోరా! రారా నారాయణా!
॥ రా॥

॥చ॥
పదునాల్గు భువనాలు పాలించే దేవ దేవా పరమ దివ్య తేజా
రాగ సహిత సమ్మోహన రసికా అనురాగ రూప రారా నారాయణా
భక్త వరద పరితప్త హృదయ ముక్తి దాత రారా నారాయణా ॥ రా

॥చ॥
కామక్రోద, మోహ లోభ దుఃఖరహిత మందస్మిత కోమలాంగా
సహృదయ శృంగార, భక్త తురంగా శ్రీనివాస భృంగా వేగరారా
కల్యాణ రూప విశ్వనారాయణా నమో నారాయణా ॥రారా॥

335 ॥ ప॥
వందే మహాలక్ష్మీ, వందే సుజన ప్రియే సర్వ మంగళా!
శ్వేతవస్త్రాలంకృత శాంతి స్వరూపిణీ తేజస్విని!
నానా భరణ శోభిత రత్నాలంకారిణి, దివ్య సుందరీ!
సింధూర శోభిత మృధు మధుర సుహాసినీ! వందే శుభాంగినీ! ॥ వం॥

॥చ॥
వందే దేవీ గరుడా గరిత విగల నేత్ర విశాల రూప సౌందర్యం

పద్మ వికసిత ప్రశాంత ముఖారవిందం ప్రియ నెలసోదరీ!
సుమంగళీ సుధీర కుంతల శోభిత సౌభాగ్య సుందరీ!
త్రైలోక్య పూజిత జగజ్జననీ సర్వంతర్యామినీ దేవీ! ॥వం॥

॥చ॥
వందే పరమేశ్వర, విష్ణు పావనీ సర్వ దుఃఖ నాశిని వాంఛిత
వరదాయినీ
భక్తాభీష్ట ధన కనక సుఖ ప్రసాదిత సహృదయ లలితాంగినీ
పరబ్రహ్మ రూపిణీ శరణాగత రక్షకీ కరుణామయీ
దేవి మహాలక్ష్మీ నమోస్తుతే, నమోస్తుతే పద్మ నివాసినీ ॥వం॥

336 ॥ప॥
సౌందర్య రాసివే జననీ వైకుంఠ విష్ణు రమణీ శుభములకు నెలవైన
శ్రీలక్ష్మీ నళినీ
నెలసహోదరీ, త్రిభువనేశ్వరీ పాహి పాలయమాం పావనీ
పద్మాసినీ, పంకజనాభుని హృదయ ప్రియకామినీ భక్త వరదాయినీ
॥సౌ॥

॥చ॥
ముదము లొలికించు అదరముల నీ నగవూ మందార మధువేనమ్మా
కలువ నయనాల కాంతి వెదజల్లే వలయాల వెలుగే దేవీ
అభయమొసగే నీ హస్తాంభుజములు మా హృదయానంద
గమనములే
పద్మకోమలి పరువాల వాసివై మము పరిపాలించవే తల్లీ ॥సౌ॥

॥చ॥
కడలి తరంగముల నుండి తరలివచ్చిన తరుణీమణీ
కామితములకు కల్పతరువు నీవేనమ్మా శ్రీ కల్పవల్లీ
అమృత వాణివై ధన, మణి పాణివై కరుణాల రాణివై
సదా సుధారసముల శుభములొసగవే శుభాంగినీ ॥సౌ॥

337 ॥ప॥
పద్మనాభా నీ నామ పదములనే నా ఎదలో పదిలముగ నెఱనమ్మితి

మందస్మిత అదరారవిందము మనోహరా పద్మావతీశ్వరా
తిరుమల నయనానంద వేంకటేశ్వరా, వేంకటేశ్వరా ॥ప॥

॥చ॥
అంగాంగ వైభవా ఆభరణాలంకార, కమలాకరా గోవిందా
అభయనాథ దివ్యానుభవ దినకర తేజా లక్ష్మీ రమణా
సులక్షణా వక్షస్థల శ్రీధరా, గదాయుధ చక్ర శౌరిముకుందా ॥ప॥

॥చ॥
తాళ మేళ తన్మయ సన్నాయి గానలోలాంకిత తిరుమలేశా
ధుంధుభి నాధ మనోహర నారదాది మునీంద్రగాన ప్రసన్న గాత్రా
భక్త సంకీర్తన ప్రియ మోహనా యిష్టవరసిద్ధి భూషణా శ్రీనివాసా॥ ప॥

338 ॥ప॥
వనమోహనా శ్రీనివాసా బహురూప సుందరా శ్రీ వేంకటేశా
విజయ స్వరూపా వర్ణనాతీతమయా నీ విలాసం, తిరుమలేశా
శరణు, శరణు ప్రసన్న వరదాయకా లక్ష్మీప్రియ మనోహరా ॥వ॥

॥చ॥
మల్లెలు మొల్లలువిరబూసిన జాజుల సరముల సోయగములు
మరువము మందారము, బంతి, చేమంతి సదా తులసి మాలల
శృంగార రమణా,
మణి మయ భూషణ భక్తజన పూజిత పరమ పావనా నారాయణా
॥వ॥

॥చ॥
పిలచిన పలికే స్వామీవి నీవు శరణాగతవత్సల శ్రీపతీ
శిఖరాగ్రమున నిలచి శ్రితులకు సురక్షకుడవై వెలయు
వైకుంఠ పురాధీశా వినత వందన గరుడాద్రివాసా శ్రీశైలేశా శ్రీ శైలేశా
॥వ॥

౩౩౯ ॥ప॥
అపారమైనది నీదు ప్రేమ సాకార రూప క్షీర సాగరా శ్రీహరీ
జగదోద్ధార త్రిజగత్‌రక్షక పుణ్య పురుషా భాగవతోత్తమా
నీ కీర్తి నే పొగడ నా వశమా విశ్వ నారాయణా ॥ అ॥

॥ చ॥
అన్నిటికీ అతీతుడవూ అనంతనాభా! చరితార్థా!
శరణార్తులకు పరమాత్ముడవు ఆత్మబంధో గోవిందా!
సర్వజగత్రక్షకా! యుగయుగావతార శ్రీనివాసా! ॥ అ॥

॥ చ॥
సతతము నిన్నే నమ్మిన వారము సదానందా! పావనా!
శుభములు చేకూర్చవయా ఓ లక్ష్మీ హృదయ సంపన్నా
నీ అనుగ్రహము సదా ప్రసాదించు నారాయణా! ॥ అ॥

౩౪౦ ॥ ప॥
సప్త స్వరములు సదా పలికేటి సప్తగిరి శ్రీనివాస నిలయము
నిత్య శుభముల నిరంతర వేద ఘోష పూరిత కనకాలయము
సమస్త దేవతలుకొలిచేటి కమలాక్షుని ఆలయము
వరాహుడయిన విష్ణు రూప వైకుంఠేశ్వరుని వేంకటాచలమూ॥ సప్త॥

॥ చ॥
తాపసులకు తావై ఋషి పుంగవులను తరింప జేసిన పుణ్య వనమూ
భక్తాదులకు సదా సప్తాద్రీశ్వరుడు కనికరించే అభయ హస్తము
సమస్త యోగులకు, ఆర్తజనులకు ప్రశాంత నిలయము
స్వర్గతుల్యమయిన శ్రీనివాసుని నివాసము ॥ స॥

॥ చ॥
వేదాలు నాధాలుగా స్వామి పాదాల చెంత
పల్లవించేపుణ్యతీర్థ రాజమూ!
తరతరముల తపనలు తీర్చేటి కల్పతరువు గోవింద నామమూ!
శరణు వేడిన కరుణ జూపి వరము లొసగే కలియుగ వైకుంఠమూ

ఓం నమో లక్ష్మీ నారాయణా। ఓం లక్ష్మీ నారాయణా! ॥స॥

341 ॥ప॥
అందరిలోని అంతరాత్మ సుందర మానస సృజనాత్మ
వందిత పావన పరమాత్మ ఆనంద మానందమూ!
గోవింద నీనామమూ! గోవింద నీ నామమూ! ॥అం॥

॥చ॥
అంతరాలు అడ్డులేని అంతరంగ భావ భూషణా!
స్థిర ప్రశాంతస్మిత శ్రితహిత జ్ఞాన కోవిద!
విశ్వ నారాయణా। ఆనంద మానందమూ! శ్రీహరీ! నీ నామము!
॥అ॥

॥చ॥
భయాందోళనలలో ఎల్లవేళలా
చిక్కిన మదిని సేద దీర్చే చల్లనయిన కల్పతరువు ఛ్చాయ నీవు
చింతలు రూపుమాపే దయానిధి నీవే ఆనంద మానందమూ
శ్రీనివాస నీ నామము ॥అం॥

342 ॥ప॥
చిత్ర మాయనే, చెలి నా చిత్తాన చిద్విలాసుని శ్రీహరి చిత్రము
స్థిర మాయనే, ఒడలు పులకించె మనసున మధురిమ లొలికె
వింత వింత చైతన్య భావము చెలరేగే నాలో ఓ నెచ్చెలీ! ॥చి॥

॥చ॥
చెంత చేరి చెలులు వంత పాడె గోవిందుని లీలలు విన సొంపాయనే
చిలిపి నయనాలు చెఱగని చిరునవ్వు చెంగల్వ రాయుడే చెలియా!
ధీరోత్తముడు, దీన దయాళుడు, దయార్ధ్రహృదయుడు, ఆ
తిరుమల వాసుడూ! ॥చి॥

॥చ॥
నా చిత్త చోరుడాయనే సఖీ! శ్రీనివాసుడూ మది నునుసిగ్గు తెరలతో
హృది దడదడ లాడె తడబడెనే, నా అడుగులు స్వామి చెంత జేరా

అరమోడ్పు కన్నులాయే, అర్థములేని తెలియని ఆనందమూ
నన్ను నేడు శ్రీహరి దాసురాలిని జేసే ॥చ॥

343 ॥ప॥
దశావతారముల సారాంశ రూప లావణ్యమే శ్రీమద్ వేంకటేశ్వరం
శక్తి రూపం! సుధీర భక్తి రూపం! శ్రితముక్తి రూపం! నారాయణం!
సర్వేశ్వరం! సర్వోత్తమం! సప్తగిరిసామీ సార్థకం! కలి వైకుంఠం!
శ్రీనివాసా! దాసోహం! దేవ దాసోహం! ॥ద॥

॥చ॥
అభయ దాయకం కుసుమ కోమలం శ్రీపతి హృదయం
సర్వజనోద్ధారకం! శ్రీహరి సన్నిధానం! ముకుందం మోహనం
భక్తజన పోషకం సదా గోవింద నామ స్మరణం
శ్రీనివాసా! దాసోహం! దేవ దాసోహం! ॥ద॥

॥చ॥
జ్ఞానప్రభోదిత యోగ దాయకం! వైరాగ్యం వైదికం విష్ణు విలాసం
ఆనంద నిలయ పావనం! వేదమంత్రాల మలయ మారుతం!
కలిలోక రక్షకం! కామిత వరదాయకం! శ్రీమన్నారాయణ
నామపారాయణం!
శ్రీనివాసా! దాసోహం! దేవదాసోహం! ॥ద॥

344 ॥ప॥
పెండ్లికూతురాయనే! చకోరాక్షి! పృధ్విచెలి! విశ్వమోహినీ!
సుందరాంగి కోమలి! పద్మముఖి! శ్రీలక్ష్మీ చంద్ర సోదరీ!
సుందరీ! జాబిలీ! అనురాగ సిరి! సాగరీ! ॥పెండ్లి॥

॥చ॥
రాజహంస నడకతో నునుసిగ్గు మోముతో సౌందర్యరాశి సాధ్వీమణీ!
సర్వ భూషణ ధారిణీ! అందాల రాగిణీ! వలచి కొలిచే చెలీ!
శ్రీనివాసుని హృదయాలయము జేర వసంత రాగమై ॥పెండ్లి॥

॥ చ ॥
కెంపుల చెక్కిలి కుందనపు బొమ్మ, పరువాల రెమ్మ, పద్మావతమ్మ,
పాదగజ్జులు ఘుల్లు, ఘుల్లు మన, గుండె చప్పడు జల్లు, జల్లు మనె
వయ్యారి నడకతో ముత్యాలరాశి తరలి వెడెలెనమ్మా! ॥పెండ్లి॥

345 ॥ ప॥
ప్రకృతి ఓం వికృతి బ్రహ్మ జనక విష్ణు సృష్టి మహాసుకృతి
వేదాల సారము, అవతార భారము భక్త జనోద్ధారమూ
భజనచేయరే విష్ణు నామము శ్రీ విష్ణు నామము మనసారా
హరి నారాయణ ఓం హరి నారాయణ ఓం ॥ ప్ర॥

రామాయణ, భారతం శాంతి జీవన మానవోద్ధారకం
మనుగడకు ఆదేశం మాధవ గురు సందేశం శ్రీనివాసం
ఆవేశం అనర్ధకం కామక్రోధం దుఃఖ దాయకం ఉపదేశం శ్రీహరి
హరి నారాయణ ఓం హరి నారాయణ ఓం ॥ ప్ర॥

అధర్మ కార్యాలు అనుచిత భందాలు అవి క్లేశ కారణాలు
ఆచరించరే మానవా భగవత్ గీత ధర్మాలు సుప్రభోదితాలు
జీవిత గమనం కర్మ ఫలితాలు అనుకరించు జీవా సన్మార్గాలు
హరి నారాయణ! ఓం హరినారాయణ! ఓం! ॥ ప్ర॥

346 ॥ ప॥
వినవయ్యా వినవయ్యా మా విన్నపాలు ఓ వేంకటేశ్వరా!
మహోన్నతమందిరాన ఉదాత్త రూప తిరుమలేశ్వరా!
శ్రీనివాసా! శ్రిత భక్త భూషణా! ఆనంద మోహనా! ॥ వి॥

॥ చ॥
అమర రూప అఖండ నామ నారాయణా! నారాయణా!
కృపానిధీ త్రైలోక్య నృపాలా! నమో! నమో! శ్రీ కిష్ణ గోపాలా!
కందర్ప జనక కడలి అల్లుడా! కారుణ్య మోహనా! ॥ వి॥

॥చ॥
శరణు, శరణు శ్రీపతీ! జనరక్షకా చతురాంగ వేంకటాచలపతీ!
సూక్ష్మాతి సూక్ష్మ రూప వేదాంత భరిత అనంత కోటిభానుతేజా!
పాలింప రావయ్యా! శరణాగత వత్సలా! శిఖరాగ్రవాస! లక్ష్మీ సమేతా!
॥వి॥

347 ॥ప ॥
మనసులోని మర్మమెరుగవా అంతర్యామి శ్రీనివాసా!
అడుగడుగున నేనుడువగ వలెనా కడు చతురుడ వని
పేరు గడించిన గరుడ వాహనా శ్రిత రక్షకా! ప్రతి
ఘుడి ఘుడియ నిన్నే తలచెద గోవిందా! గోవిందా! ॥మ॥

॥చ॥
దేవాధిదేవుడని పేరుగాంచిన అగ్ర దేవ నాయకా! శ్రీహరీ!
ఉగ్రరూపము దాల్చి నరసింహుడవై భక్తుని రక్షించిన
నమో! నమో! ప్రహ్లాద భక్త పోషకా! వైకుంఠ వాసా!
గోవిందా! గోవిందా! ॥చ॥

॥చ ॥
దుష్టగుణ భంజకా ప్రచండ కామ ధ్వంసకా ధర్మపరిపోషకా!
నారాయణా!
కణ, కణమున నీవనీ, ప్రతిక్షణము నిశ్చయముగ నిన్నే నమ్మితి,
దవళ నేత్రా! కరుణపాత్ర, దివ్య చరితా! పుణ్య క్షేత్రా! పాహిమాం,
పాహిమాం!
గోవిందా! గోవిందా ! ॥మ॥

348 ॥ప॥
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ

ఆదిలక్ష్మీ!	పూజయామి
ధాన్యలక్ష్మీ!	,,
భూదేవీ!	,,
కుంజరవాహనీ!	,,
సంతాన లక్ష్మీ!	,,

జయ, జయ లక్ష్మీ ! ,,
సంపద లక్ష్మీ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
వరలక్ష్మీ ! పూజయామి
వైకుంఠ వాసినీ ! ,,
శుభవరచరణీ ! ,,
వేదస్వ రూపిణీ ! ,,
వేద నివాసినీ ! ,,
విజయ స్వరూపిణీ ! ,,
శ్రీ విష్ణు మోహినీ ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
విభవ విలాసిని ! పూజయామి
సర్వాంగ సుందరీ ! ,,
శ్రీఘ్రఫల వరదాయినీ ! ,,
సుశీల సౌదామినీ ! ,,
సుస్మిత వదనే ! ,,
శుభాలంకారిణీ ! ,,
శుభప్రధాయినీ ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
సుకుమారీ ! పూజయామి
చంద్రముఖీ ! ,,
చంద్రసహోదరి ! ,,
చంద్రకళాధరీ ! ,,
చతుర్భుజ సుందరీ ! ,,
చమత్కార రూపిణీ ! ,,
చంచల నయనీ ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
గజగమనీ ! పూజయామి
కౌస్తుభ మణిమయే ! ,,
కళావాణీ పూబోణి ! ,,
కమలేశ్వర కామినీ ! ,,
కల్మష నాశిని ! ,,

కామిత వరదాయినీ ! ,,
కమల వాసినీ ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
కేశవ రమణీ ! పూజయామి
రాగరాగిణీ ! ,,
రమాదేవి ! ,,
రత్నాలంకారిణీ ! ,,
రాజ రాజేశ్వరీ ! ,,
రవికుల భూషణీ ! ,,
రత్నాలంకారిణీ ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
శ్రీరంగభామినీ ! పూజయామి
శ్రీధర మోహినీ ! ,,
సదా నందమయే ! ,,
విష్ణు ప్రియే ! ,,
సరసిజనయనే ! ,,
సర్వజన పూజిత ! ,,
సర్వేశ్వరీ దేవీ ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
సకల సుఖ వరదాయినీ ! పూజయామి
సుజనపరిపాలనీ ! ,,
పద్మవాసినీ ! ,,
పద్మనాభ భామినీ ! ,,
పవిత్ర రూపిణీ ! ,,
పాప వినాశినీ ! ,,
సువర్ణ ప్రకాశిని ! ,,
శ్రీదేవీ!హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
పంకజాక్షీ ! పూజయామి
పరమేశ్వరీ ! ,,
మంగళాకారిణీ ! ,,
మధుసూదన రమణీ ! ,,

మోక్షప్రదాయినీ! ,,
మంజుల భాషిణీ! ,,
సరళ హృదయే! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
ముకుంద మోహినీ! పూజయామి
మణిమయ భూషణీ! ,,
విష్ణుపుర వాసినీ! ,,
సుందర రూపిణీ! ,,
పాప నాశినీ! ,,
విష్ణు హృదయేశ్వరీ! ,,
విశ్వ జననీ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
విశ్వేశ్వర భామినీ! పూజయామి
వివిధాలంకారిణీ! ,,
పద్మావతీ దేవీ! ,,
పద్మ నిలయే! ,,
పద్మ భూషణీ! ,,
పద్మ ముఖీ! ,,
పూజిత చరణీ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
పరబ్రహ్మ జననీ! పూజయామి
తిరుమల వాసినీ! ,,
అద్భుత రూపిణీ! ,,
అమరేశ్వరీ! అమ్మా! ,,
అనుగ్రహ ప్రదాయినీ! ,,
అచ్యుత ప్రియమోహినీ! ,,
అశుభ ధ్వంసని! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
అనంత వాసినీ! పూజయామి
నిఖిల నివాసినీ! ,,
నీరజ నయనీ! ,,

నిర్మల హృదయే ! ,,
హరి హృదయే నిలయే ! ,,
నిత్య ప్రకాశినీ ! ,,
నారాయణీ! దేవి ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
నమో దయాసాగరీ ! పూజయామి
మహాకాళీదేవీ ! ,,
మహేశ్వరీ ! ,,
చండికా ! ,,
చాముండీశ్వరీ ! ,,
పంచ భూతాత్మికా ! ,,
శ్రీదేవీ! హరి రమణీ! నీ పదాంబుజములకు సుమాంజలి సుమాంజలీ
పుణ్యరూపిణీ ! పూజయామి
పరాశక్తి రూపిణీ ! ,,
జ్ఞాన జ్యోతి ప్రధాయినీ ! ,,
త్రికాల జ్ఞానాంబికా ! ,,
త్రిమూర్తి స్వరూపిణీ ! ,,
ప్రచండ రూప ధారిణీ ! ,,
బ్రహ్మాండ నాయకీ ! ,,
సమస్త జీవ రక్షక ! ,,
భుక్తి, ముక్తి ప్రదాయినీ ! ,,
సుమంగళీ దేవి ! ,,
శుభ వరదాయినీ ! ,,

349 ॥ ప॥
మరి మరి కొలిచెద మహనీయ రూపా తిరుమల గిరి దేవోత్తమా
ప్రతిఘడియనిన్నే తలచెద సంకట హరణ చిర ఘన చరితోత్తమా
॥ మరి॥

॥ చ॥
కోమల హృదయా నీ నామదేయం కడు కమనీయం లావణ్యం
దీన బంధో! దయాసింధో శరణము శరణము శ్రీనివాసా!
కదలి రావయ్యా! కడలి వదలి మము బ్రోవ శ్రీలక్ష్మీ హృదయేశా!
॥ మ॥

॥చ॥
కోసుల దూరాన నీవున్నావు ఈ దాసుల ఊసులు కాసంత
వినవయ్యా!
వడ్డీ కాసుల వాడవని వాసికెక్కిన వసంతుల భక్త దాసా వేంకటేశా!
దోష నాశము జేసి నీ పాద వాసమునకు దారి జూపవయ్యా శ్రీహరీ!
॥మ॥

౩౮౦ ॥ప॥
శ్రీహృదయేశా సకల శుభ సుందరేశా! నీ కిదే నా సుమాంజలి!
కస్తూరీ తిలకా! మణిమయా భరణాలంకారా నీ కిదే నా
సుమాంజలి! ॥శ్రీ॥

॥చ॥
గరుడవాహనా, శేషశయనా లక్ష్మీ రమణా నీకిదే నా సుమాంజలీ
అజ్ఞాన ఖండిత! అపరమిత భక్త రంజిత! వకుళానందనా! నీకిదే నా
సుమాంజలి! ॥శ్రీ॥

॥చ॥
కౌశల్యాసుత, భక్త జనసుత! కేశవా! నీకిదే నా సుమాంజలీ!
శ్రీనివాసా తిరుమలేశా! నా కదంబ గానమాల సమర్పిత
సుమాంజలీ! ॥శ్రీ॥

॥చ॥
స్వీకరించవయ్యా! దయార్థ్ర హృదయా! సహస్ర నామధేయా!
నా హృదయ కుసుమ సుగంధ సుమాంజలీ! సుమాంజలీ!
సుమాంజలీ! ॥శ్రీ॥

శుభం



రచయిత్రి

ఆర్. సరోజిని రఘుపతి

రచయిత గురించి.....

శ్రీమతి సరోజిని రఘుపతి స్వస్థలం - తిరుపతి పట్టణం, చిత్తూరు జిల్లా. ఈమె వివాహానంతరం ఉత్తర భారత దేశంలో నివశించారు. ఇటీవలే తన భర్త పదవీ విరమణ చేశాక బెంగళూరు నగరంలో స్థిరపడ్డారు. ఈమె చిత్ర కళాకారిణి, ఆయిల్ పెయింటింగ్ ఎన్నెన్నో పద్ధతుల్లో అనేకనేక చిత్రాలను రచించారు. ఈమె కళలపై **నవంబరు 17, 1997**వ సంవత్సరములో ఈనాడు వార్తపత్రికలో ఒక వ్యాసం ప్రచురించారు. చిత్ర కళాకారిణిగా రచయితగా పలువురి ప్రశంశలందుకొన్నారు.